REGISTERED No.1118 Post Box No. 212. Telephone No. 2544.

ఆంధ్రపత్రిక

ANDHRA PATRIKA DAILY.

ప్రతిదినము ప్రకటింపబడును

సంపుటము ౨౪ Vol. 24

చెన్నపట్టణము 1937-వ సం॥ డిసెంబరు నెల 30-వ తేది గురువారము
(ఈశ్వరనామ సంవత్సరము మార్గశిర మాసము బహుళ త్రయోదశి.
MADRAS THURSDAY 30th DECEMBER 1937

సంచిక ౨౨౭ No. 227

TO LET

TO LET

ప్రశ్న
మీ భవిష్యత్తును గురించిన 5 ప్రశ్నలకు బదులు వ్రాయుటకు రు 1/- వి పి. ఖర్చు 0-4-0. జాబు వ్రాయు కాలము, పేరు, సుమారు వయస్సు, వృత్తి పూర్తివిలాసం తెలుపవలెను.
హనుమాన్ జ్యోతిష్యాశ్రమము, తిరుత్తణి S.India

రోజావుప్ప లేహ్యం
మలబద్ధం, అజీర్ణం, బాల్య వగైరాల వారి కా॥ వృత్తి నివారణకు రియ్యబడ్డ లేహ్యం డబ్బా 0-10-0. పోస్టేజి 0-7-0.
(4) పి. శి. ఏ. అండ్ కో,
ఆయుర్వేదసమాజం, పెరిశేపి, నెల్లూరుజిల్లా.

బాలవ్యాకరణ గుప్తార్థ ప్రకాశిక
శ్రీ శ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిగారి 1907 నుండి జగత్ప్రసిద్ధి నొందినది. పండితులకు విద్యార్థులకు, లైబ్రరీలకు అవసరము. తిగ్గింపుపై ప్రతి 1-కి రు. 2-8-0 (పోస్టేజీగాక).
కల్లూరి రామచంద్రమూర్తి,
బి. ఎ. బి. ఇడి. టీచరు, బోర్డు హైస్కూలు, కొవ్వూరు పో॥ గోదావరి.

ఖరీదు రు. 2-12-0
(3 సంవత్సరాల గ్యారంటీ)

ఆధునికమైన ఆకారము. స్విస్ మేడ్. లివర్ మెకానిజం. కాలము సరిగా చూపు రిస్టువాచీలు.
రోండు నికిల్ కేసు రు 2/12/-
సుపీరియర్ నికిల్ కేసు ,, 3/8/-
డియం ,, 4/-
18 క్యా॥ గోల్డ్ప్లేటెడ్ ,, 4/8/-
రెక్టాంగులర్ షేపు - 7 రాయల్స్ నికిల్ (బొమ్మలో చూపినదిరి) రు 7/-లు. గోల్డ్ రు 7/8/-; స్టేజి అ 10/-లు. ఏ 8 వాచీల కొనుగోలుపై ఉచితము.
YOUNG INDIA WATCH Co.,

సిప్రా
వనస్పతి సంబంధమైన సబ్బు

జంతువుల కొవ్వు
యేమాత్రము చేరియుండలేదు
సువాసన కలిగి యుండి శరీరమును మృదులపరచును
BENGAL CHEMICAL
CALCUTTA : : BOMBAY
మద్రాసు యేజెంట్లు:—
ఎస్. దేశాయి గౌండర్ & కో.,
41, బంపర్ స్ట్రీటు

అమృతాంజనము
అమృతాంజనంవారి తైలము.

"వేణుగానంబు చేసె శ్రీ విభుడు మున్ను
శరభశాస్త్రియు నద్దాన జగమునిండె
రాణఁగనె నేడు సంజీవరావు దాన
బాడుచున్నారు వసులకాపరులుగూడ!"
అమృతాంజనము వ్యాప్తి నొందినది.

ఫౌంటెన్ కలములకు సిరా ఉండ్లకు
ప్రపంచములో కెల్ల శ్రేష్ఠమైన సిరా -


స్వాన్ యిరువాడినదాడి ఫౌంటెన్ కలములు కొనగా ... ఇబ్బంది లేకుండును. స్టీల్ కలములు చాలా కాలము పని చేయును. వాస్తవములో దీనికి మించిన సిరాలే — కలములో నుండి యిది మెఱుకవ త్వరగా కారదు — బుడ్డెలు పడు — బ్లూబ్లాక్ — వల్లగా ఆరిపోవును. వెలవెలపోవు. ఖరీదు హెచ్చు కాదు. బుబ్బాక్ కా స్వాన్ యింక్ అన్నిచోటలలో దొరకును
Made in England by Mabie, Todd & Co Ltd., Sunderland House, Curzon St., Mayfair, London, W 1
Swan Ink
... — ఆఫీసులు, స్కూళ్లు, హోటళ్లు, క్లబ్బు ... వాడుకొనుటకు అనుకూలముగా నుండునట్లు స్వాన్ యింకు బ్లూబ్లాక్ గాని - యితరరంగులలో గాని పెద్దసీసాలలో గూడ దొరకును.
1/3/37

LEPROSY & LEUCODERMA
Whatever extensive and however long standing cured absolutely in four weeks. Success guaranteed.
Particulars on request.
KAMALA WORKS,
(A. P.) Panchpota, Bengal, INDIA.

మహా సూర్యావతి
ఉత్తరాంధ్రాలకుమంచిది.
ఆంధ్రసాయనశాలముత్పత్తి

ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్.
స్థాపితం:—1923.
హెడ్ ఆఫీసు — మచిలీపట్టణము.
బ్రాంచీలు.
కాకినాడ, పామర్రు, తాడేపల్లిగూడెం, ఏలూరు, బెజవాడ, గవర్నరుపేట, (బెజవాడ). గుంటూరు, వర్షరావుపేట, ఒంగోలు, ఖమ్మం, మెట్టు, హైదరాబాదు.
సేవింగ్ డిపాజిట్లు నూటికి సం॥కు రు 3/- ల వడ్డీ చొ॥ చెల్లించబడుచున్నవి.
అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారము చేయబడును. వివరములకు వ్రాసిన వెంట ... పంపబడును.
కా. సుబ్బారావు,
కార్యదర్శి

నమ్మకముగా ప్రయాణ మొనర్చుటకు
బాగుగా పని చేయుటకు..

బీస్టన్ హంబర్ సైకిల్ 70 ఏండ్ల అనుభవము గల నిపుణులైన సైకిల్ ఇంజనీర్లు చే తయారుచేయబడినది. ప్రయాణసౌఖ్యము, నమ్మకము పెంపొందించుటకు బీస్టన్ హంబర్ సైకిళ్ళు ప్రపంచపోటీకు అమర్చబడినది. చాలకాలము పని చేయును. నిర్దుష్టమైనది. సుఖముగా త్రొక్కవచ్చును.
BY ROYAL APPOINTMENT
భర తగ్గించినప్పటికి హంబర్ సైకిళ్ల నాణ్యతనము స్థిరముగా నుంచబడినది.
Agents —The English Cycle & Motor Importing Co., 9, Broadway Madras. No 2.

అద్భుతమైన 2 నవ్వారము.
శ్రీదుర్గా కళామందిరము
బెజవాడ.
25-12-37 శనివారము
మొదలు
మహా-శ్రీ స్టుడియోస్ లిమిటెడ్ వారి తెలుగుటాకీ ఫిల్మ్
బాలయోగిని
BALAYOGINI
ముఖ్యపాత్రధారులు:
ప్రభాకర్ బి.ఏ. ఆరణి సత్యనారాయణ, డా. వి. వి. రావు, కమలకుమారి, బేబి సరోజ, నాగరాజకుమారి, వగైరా.

కావలెను.
ప్రమోషను, ప్రావిడెంటు ఫండు సౌకర్యముతో నెలకు రు 40-5-100 లు జీతము పద్ధతి మీద పనిచేయుటకు స్పెషల్ ఏజెంట్లు కావలెను.
డి. వాసిస్వామి; డిస్ట్రిక్ట్ మేనేజరు
ఇ. యన్. బ్యాంకు లిమిటెడ్,
పోస్టు. చికాలోల్, విశాఖపట్నం జిల్లా.

చం. ద్ర సీసా 1-కి రు. 2-0-0
స్త్రీల ఎఱ్ఱ, తెల్లకుసుమలు, ముట్టుసొప్పి, ఋతుబద్ధము, రజోదోషములు మొదలగు గర్భాశయవ్యాధులన్నిటిని తుదుర్చును. కేట్లాగు చిత్రం.
శ్రీరవిచంద్రం ఫార్మసీ, రాజమండ్రి.

బి. రెడ్డి & కంపెనీ (రిజిస్టరు)
ప్రొప్రయిటరు జి. వి. రెడ్డి, గోపాలపురం, వయా, కొత్తపేట, తూర్పుగోదావరిజిల్లా.
సర్వకుష్ఠులకు గ్యారంటీ చికిత్స
మా అతిచిత్ర కుష్ఠనివారిణి, అష్టాదశకుష్ఠు, బొల్లి, సర్వవిధ చర్మవ్యాధులకు దివ్యామృతమై వెలయుచున్నది.
సర్వ సుఖరోగ నివారిణి
వ్యాధులు ఎంతకాలమునుంచి పీడించి ఎట్టి దుస్థితిలో నున్నను 8 పూటలలో అద్భుతముగా గుణమిచ్చును వెలస్వల్పము 40 దినములకు రు 4/-మాత్రమే. క్యాటలాగు ఉచితము.

సింకోనాన్
(గనేరియాకు)
ఇంజక్షనులు, పిచ్చికారులు లేవు
మూడేదినములలో చురుకు, మంటపోవును.
సీసా కిరు 2-0-0
పరదాని
(రిజిష్టర్డు)
స్త్రీలకు తరచు కుసుమవ్యాధులకు, ఋతుశూలలకు ఔషధము
4 పౌన్సుల సీసా రు. 2-0-0, 8 పౌన్సుల సీసా 3-0-0
దుర్గా మెడికల్ హాలు
రాజమండ్రి, బెజవాడ.
మద్రాసు హోల్సేలు:—
ఆల్బర్ట్ అండ్ కో,
కెమిస్టు అండ్ డ్రగిస్టు
182 కాంటూరోడ్, మద్రాసు.

ఆంధ్రపత్రిక

బహుధాన్య సంవత్సర పంచాంగము

100-కి రూ. 3-8-0. 1000-కి రూ. 30-0-0.

(ఖర్చులు ప్రత్యేకము)

వెయ్యిప్రతులు ఒకేదఫా కొనువారికి నామధేయము ముఖపత్రమునందు ఉచితముగా ప్రకటింపబడును.

అంధ్రపత్రికా కార్యాలయము, మద్రాసు.

కడప జిల్లాలో క్షామము

గౌ॥ ప్రకాశంగారు క్షామప్రదేశముల జూచుట

గ్రామాధికారుల పైరుల అంచనాలపై నవాళ్లు

(స్వకీయవిలేఖరి)

జమ్మలమడుగు, డిశంబరు 27:—

రెవిన్యూ మంత్రిగారగు గౌ॥ టి ప్రకాశం పంతులుగారు, చెన్నరాష్ట్ర శాసనసభ్యులగు శ్రీయుతులు కె. కోటిరెడ్డి, రంగారెడ్డి, సర్దార్ నాగయ్యగార్లు శనివారం మధ్యాహ్నము 12 గంటలకు ఈ యూరికి వచ్చిరి. కడపజిల్లా పరిషద్దులలో జమ్మలమడుగు డెప్యుటీ కలెక్టరు, ప్రొద్దుటూరుతాలూకా కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీయుత జి కృష్ణమూర్తి, బి. ఏ. బి. ఎల్., గార్లును కలిసికొని సన్మానించిరి. ప్రొద్దుటూరు మునిసిపల్ చెస్టు వసారాలో కొంతసేపు విశ్రాంతిగైకొని ఆరల జమ్మలమడుగుకు బయలుదేరి. మార్గమధ్యమున పెద్దశెట్టిపల్లెదగ్గర అనేకమంది రైతులు కనిపెట్టుకొనియుండి మంత్రిగారిని పైరులయొక్క పైనైన్యమును స్వయముగా చూడమని కోరగా మంత్రిగారు శ్రమయనక, పెద్దశెట్టిపల్లె పొలములోనున్న పైరులను తనిఖీచేయుచూ, చిన్నశెట్టిపల్లెకుపెళ్లి అచ్చటనుండి శానిరేణపల్లెకు వచ్చి అచ్చటి జనులను కష్టసుఖములను విచారించి, నీటివసతులను చూచి, అచ్చటనుండి జమ్మలమడుగుతాలూకా సుసుంబిపల్లె భూముల పైనుండి వేరుశనగ, ప్రత్తి, కొఱ్ఱ, జొన్న పైరులను పరీక్షించుచూ దేవసముద్రానికు వచ్చునప్పటికి అచ్చట ఊరు ఒక వెయ్యిమంది పరిసరగ్రామములనుండి రైతులు మంత్రిగారి శాకాకై కాచుకొనియుండిరి. రైతుల పక్షమున శ్రీయుత సి. జయరామలింగారెడ్డిగారు, విజ్ఞాపత్రి మొసగిరి. గ్రామకాంగ్రెసు పక్షమున శ్రీయుత కె. వి. సుబ్బారావుగారు సమ్మాన పత్రము సమర్పించిరి దేవసముద్రి, సనుమంచిపల్లె, దానవుపాడు గ్రామరైతులు వర్షాభావమువలన పైరులు బొత్తిగా చెడిపోయినవనియు, గ్రామాధికారులు పైరులవివరం వేసినవి అంచనా పరిమితమైనదని మంత్రిగారి యెదుట వివరాలు చేయగా మంత్రిగారు గ్రామప్రజలయొక్క ప్రార్థనాపత్రికలు పైరులను స్వయముగా పరీక్షించుటకు దానవుపాడు భూములలో వారు ప్రయాణము చేయుచుండిన మోటారు పోజాలకుండినను, ప్రత్యేకబస్సులో కూర్చొని, రైతులను, డిప్యుటీ కలెక్టరును, తహసిల్దారు వారిని వెంటబెట్టుకొని, ప్రతిపొలమును తనిఖీ చేసిరి. వేరుశనగకాయపైరు ఎటు ఫలించినదో స్వయముగా చూచుటకై, కొన్ని వేరుశనగ మొక్కలను పీకించి, అందు ఉండినకాయను లెఖించిరి. ఇటు పొలములో అనేక భూములను పరీక్షించి, గొరిగెనూరు గ్రామముద్దగా వచ్చునప్పటికి అచ్చటకూడ ఒక వెయ్యిమంది రైతులు మంత్రిగారికాకకు ఎదురుచూచుచూ కాచుకొనియుండిరి. మంత్రిగారు రాగనే అనేక అర్జీలను రైతులు సమర్పించిరి. గ్రామ కాంగ్రెసు పక్షమున జి చిన్నపరిశిరెడ్డి మంత్రిగారికి స్వాగతపత్రమును సమర్పించిరి మంత్రిగారు రైతులనుండి అర్జీలనుపుచ్చుకొని పైరులవివరమునకై జిల్లా అధికారులతో సంప్రతింప, సాధ్యమైనంత సహాయము చేసెదనని రైతులకుమంత్రిగారు సలహాచెప్పిరి

జమ్మల మడుగు

జమ్మలమడుగు పరిసరములకు మంత్రిగారు వచ్చునప్పటికి 12 గంటల కాలమయ్యెను అచ్చట తహసిల్దారు గారు పోలీసు డిప్యుటీ సూపర్ ఇన్టెండెంటు ఎక్సైజ్ ఇన్ స్పెక్టరు, పబ్లిక్ మేజస్ట్రేటు డి. విశ్వేశ్వరరావుగారు, కీ. శ్రీనివాస మొదలియార్ గార్లు మంత్రిగారికి పుష్పమాలలు వేసి, గ్రామ ముఖ్యులుకుండా శ్రీ విష్ణు ఆలయము వద్దకు పిలుచుకొనిపోయిరి. అచ్చట సుమారు నాలుగు వేలప్రజలు మంత్రిగారికాకకై వేచియుండిరి. అనేకమంది స్త్రీలుకూడా హాజరైయుండిరి. శ్రీయుత మాయవరం చెంచునాగిరెడ్డిగారు పుష్పమాల సమర్పించి, జమ్మలమడుగు పట్టణ కాంగ్రెసు సంఘపక్షమున కడ్డగర్రపై అధ్యక్షత్తబడిన స్వాగతపత్రములు సమర్పించిరి. అందు దత్తమండలములు పలువురు వర్షాభావముచే ప్రజలకు జీవనోపాధి లేదనియు, పశువులకు మేత లేదనియు, ఈ సంవత్సరముకూడ పశుగ్రాసము లేదనియు, ఈ సంవత్సరము క

ఆంధ్రదేశవార్తలు

ధర్మవరము

నాగసముద్రము చెరువు : గట్టు కాలువ

ధర్మవరం, డిసెంబరు 27:—

ఇక్కడికి 10 మైళ్ల దూరమునన్నున్న ధర్మవరము చెఱువులో నైశాఖము పంటకు చాలినంత నీరుండగా నీయూరు చెఱువులో నీరు 15 దినములు మాత్రమే యున్నది. ఈ చెఱువునకు వచ్చు గట్టు కాలువ పూర్తిగ చక్కదీయబడనందున సమృద్ధిగ నీరు రాకున్నది. గ్రామస్థులధికారుల కీవిషయమై పలుమారు మొఱపెట్టుకొన్నారు.

తిరుత్తని

రైతులసభలు

(స్వకీయవిలేఖరి)

తిరుత్తని, డిసెంబరు 28:—

ఈయూరి కనతిదూరమున గల కొత్తపేట గ్రామములో మొన్నటిదినము రైతులసభ యొకటి జరిగినది. పరిసరగ్రామాదులనుండి రైతు లనేకులు వచ్చియుండిరి. కె. జగన్నాథరావుగారు సభాధ్యక్షతి వహించిరి. తిరుత్తని టౌన్ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు శ్రీమాన్ వి. కె. కృష్ణమాచార్యులుగారు కాంగ్రెసు యుద్యమ తత్త్వమునుగూర్చియు, కాంగ్రెసు మంత్రుల కార్యక్రమములనుగూర్చియు, ఋణ నివారణచట్టమును గూర్చియు, ఆచట్టమును వ్యవసాయ కూలీలకు, చిన్నచిన్న వ్యాపారస్తులకు సామాన్యముగ వృత్తి పన్ను చెల్లించువారికిగూడ వర్తింపజేయవలసిన ఆవశ్యకతనుగూర్చియు, నుపన్యసించిరి.

కాంగ్రెసు మంత్రులనభినందించుచును, వస్త్రములై నెన్నుచట్టమును ఆమోదించుమను ఋణ నివారణచట్టమును పత్వరమె శాసనము గావింపవలెననియును, చిత్తూరు మండలమున మద్యపాననిషేధచట్టమును వెంటనే ప్రవేశపెట్టవలయుననియును తీర్మానములను గావించిరి.

శ్రీసుబ్రహ్మణ్యస్వామి దేవాలయము

సుప్రసిద్ధమగు నీయూరియందలి శ్రీ సుబ్రహ్మణ్యస్వామివారి దేవాలయపరిపాలనా నిర్వహణమును సంతృప్తికరముగ కొనసాగింపవలయును కారణముతో చెన్నపురి హిందూదేవాదాయముల బోర్డువారు నోటిఫికేషన్ మూలమున ఎగ్జిక్యూటివు ఆఫీసరువారి నొకరిని నియామకముగా నిచుటయేగాక స్థానికముగ పలహాసంఘము నొకదానినిగూడ ఏర్పాటు గావించియున్నారు

ఈ దేవాలయమునకు వంశపారంపర్యపు ట్రస్టియగు శ్రీ కార్వేటినగరం రాజాగారు యీ యేర్పాటులపట్ల అసమ్మతిని ప్రకటించుచు దేవాలయమునకు సంబంధించిన గ్రామాదులు మున్నగువానికి సివిల్ వ్యవహారములతోగూడిన సూచనలతో ప్రకటనపత్రికలను నుద్రించి పంచిపెట్టుటయేగాక మొన్నటిదినము సాయంత్రి మీయూరిలోని తిరుకొలనువద్దగల రాజాగారి సత్రములో తిరుత్తని పురప్రజల సభయొకటి శ్రీకార్వేటినగరం యువరాజాగారు సమావేశముగావించి దేవాలయ పరిపాలనావిషయముల పలహాసంఘటనకుగాను పలహాసంఘము నొకదానిని ఏర్పాటుగావించిరి.

కార్వేటినగరం రాజాగారికిని, ఎగ్జిక్యుటీవు ఆఫీసరుగారికిని గల తగాదాలతో చాలకాలముగ హుండి, ఆభరణాదికములు గల భోషాణములు తెరచుటకు లేకుండా సీళ్లువేయబడియున్నవి.

హిందూ దేవాదాయములబోర్డువారొక పలహారసంఘమును నియామకముగావింపగా రాజాగారొక పలహారసంఘమును నియమించిరి. ఈవిషయమై నీయూరిలో దెక్కువ ఆతురత గన్పట్టుచున్నది.

చిత్తూరు

హరిజనులకు కాంగ్రెసుప్రచారము

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, డిశంబరు 28.—

నిన్నటి దినమున శ్రీయుతులు యమ్. అనంతశయనంగారు, కె. వరదాచార్యులుగారు, కర్నూలు జిల్లాలో హరిజన శాసన సభ్యులగు నాగప్పగారన్ను కలిసి చిత్తూరు హరిజనవాడలోని హరిజనులకు కాంగ్రెసు తత్త్వమును బోధించి వార్లసందరన్ను కాంగ్రెసులో చేరవలయుననిన్ని చెప్పి, త్రాగుడు మొదలగు దురాచారములను వదలి పరిశుభ్రముగ నుండునట్లువార్లకుపదేశించిరి.

వాయిల్‌పాడుతాలూకాకు ఓవర్సీర్ రేంజిని ఉత్తరువు చేయుట

బహు దినములుగ వాయిల్‌పాడు తాలూకాలో. బోర్డు తరఫున ఓవర్సీరు రేంజి లేకయుండినది. ఇప్పు డిచ్చట గల గ్రామాభివృద్ధికై రహదారులు మొదలగు వానిని చక్కచెట్టుటకు జిల్లాబోర్డు తరఫున నొక ఓవర్సీరు నియమించుటకు ప్రభుత్వమువారు ఉత్తరువు పంపినట్లు తెలియుచున్నది.

ముత్తురేవుల వంతెననిర్మాణము

చిత్తూరు - కడప ట్రంకురోడ్డులో నుండు ముత్తురేవుల బ్రిడ్జి కట్టుటకు రెండు సంవత్సరముల క్రిందట ప్రారంభించబడి యిప్పటికి పూర్తి కాబడినది.

అచిరకాలముననే, మదరాసు గవర్నరు గారో లేక ప్రధాన మంత్రిగారో దీ ప్రారంభోత్సవమును జరుపబోవునట్లు తెలియుచున్నది.

అనంతపురము

చెరుకువాడ నరసింహంగారి ఉపన్యాసము

(స్వకీయవిలేఖరి)

అనంతపురము, డిశంబరు 28:—

27-12-37 వ తేదీ సాయంకాలము ఆరుకు జిల్లాబ్యాంకు మైదానమున బహిరంగసభలో శ్రీయుత చెరుకువాడ నరసింహంపంతులుగారు ప్రస్తుత రాజకీయములనురించి ఉపన్యసించిరి. అనేకమంది రైతులు వర్తకులు సభకు వచ్చియుండిరి. శ్రీమాన్ రామాచార్యులవారు గవర్నమెంటువారొసగిన 75 లక్షల శిస్తురెమిషన్ ఏవిధముగ పంచబడినదియు విపులముగ తెలిపి పంతులుగారి నుపన్యసింపగోరిరి. సుమారు రెండు గంటలకాలము వారు ఆవర్గళ వాగ్ధోరణితో నుపన్యసించిరి. వారి యుపన్యాససారాంశమిది.

ఏబది సంవత్సరములుగా దేశమున నెన్నియో మార్పులు జరిగినవి. రాకపోకల సౌకర్యములవలన, నిరంతర పరదేశసంపర్కకారణమునను, ఆంగ్లవిద్యావ్యాపంగమునను, విశేషవస్తువ్యాపారముతో కూడా ఎన్నియో క్రొత్తపద్ధతులు, ఆచారములు అలవరచుకొని అనుకరించుచున్నాము. స్థానికక రాజకీయ నైతికవిషయము లన్నిటియందును ఈమార్పులు కలిగినవి. కావున కాలదేశపరిస్థితుల గమనించి దారితప్పక విమర్శింపబూనుట మంచిది.

ఏదేశమునగాని గవర్నమెంటులేక పాలనజరుగదు ప్రతి వృత్తికిని ఆ గవర్నమెంటువారు హామీలనిచ్చి రక్షించెదరు. అదేవిధమున ఖాళీగానున్న భూమిని గవర్నమెంటువారు కొన్ని మరతులతో పట్టానొసగినారు. అట్టి మరతుల భగ్నపరచినపుడు హామీలు రద్దుపరచుకొను హక్కువారికి గలదు. అదేవిధమున ఏ వృత్తిలైనను మరతులను భగ్నపరచినపుడు రక్షణ ఉపసంహరించుకొనుటలో పవిత్రమైన 'కంట్రాక్టు'లను పోగొట్టునట్లు కాదు. ఈహక్కులు స్థిరములు కావు దేశకాలావస్థలకులోబడి మార్పుచెందవలసినవే. ఋణదాతలకును, ఋణగ్రహీతలకును గల ఒడంబడిక గవర్నమెంటువారి రక్షణక్రిందపాగినట్లే, ఆ యొడంబడికయందలి మరతులు న్యాయముగా పాటింపబడక భగ్నపరుపబడినపుడు దానిని రద్దుచేయు అధికారము గవర్నమెంటుకు కలదు. గవర్నమెంటు ఆధారముక్రింద సాహుకార్లు ఆస్తులపెంచుకొని రైతుపక్షమునకు అతుకూలించు మరతులచేర్చి బ్రతుకుచున్నారు. గవర్నమెంటో వైనుపై ఆధారపడినది నూటికి తొంబదిమంది జనాభాగల ఈ నిరాభ్యర్థరైతువర్గమును ఋణభారవిముక్తులచేయుటలో తన బలమును తానే నాశముచేసుకోవలసివచ్చును. ఇంకనూ దినములుజరిగి ఉపేక్షచేసిన రైతు దుర్బలుడై అసలుకూడ ఈలేనిస్థితికి రాగలదు. కావున ఆయువుపట్టయిన రైతును అక్రమవరతులనుండి తప్పించుటకు కాంగ్రెసు మంత్రులు ఋణవిమోచనబిల్లు ప్రవేశపెట్టినారు గాని సంఘటనమును తారుమారుచేయుటకు కాదు. ఇంతవరకు కాంగ్రెసుమంత్రులు సనాతన ధర్మమునే అనుసరించినారు.

బీదతనమునకు మూడు ముఖ్యకారణములు (1) బుద్ధిమంతులు బుద్ధిహీనులకు చేసిన ద్రోహము వంచనవల్ల ఒకడు బీద మరియొకడు ధనికుడగుచున్నాడు. వ్యవహారాయదారు కష్టార్జిత ధాన్యము తేరగా కూర్చొన్న పట్టాదారుడు ఆ ధాన్యపు పంటకమున వానిని మోసగించి ధనికుడైనాడు. న్యాయముగా రెండు కుటుంబములలోని జనాభాప్రకారము పంచుకోవలసి యుండెను. ఈ అక్రమమువల్ల కాయ కష్టము చేసినవాడు పంటక్షేత్రగ్రామమునకే లోటుగలిగి, కూటికి గుడ్డకు లేని ఆ సమయమున ఏ మరతులకైన ఒప్పుకొని మరల ఆ సాహుకారి యొద్దనే అప్పుకొని క్రుంగుచున్నాడు. ఈ అన్యాయము మరతులతో వడ్డివ్యాపారి అధిక లాభముపొంది ఆస్తిపెంచుకొనుచున్నాడు. (2) తెలివి లేమి కలిగిన పెద్ద యుద్యోగి వందలకొలది జీతకొలది వేతనము తీయుచున్నాడు వీని కింత ధర నిర్ణయించినందువల్ల సామాన్య రైతునకు కూలీకిని, ఈ ఉద్యోగి యొక్క ఆదాయమునకును గల తారతమ్యమువల్ల కొందరు బీదలు, కొందరు ధనికులుఅగుచున్నారు. (3) విదేశవస్తువులను కొట్లకొలది దిగుమతిచేసి చౌకధరల కమ్మి, దేశీయవస్తువులు పరూల

మదరాసురాష్ట్రి మైనర్ ఇరిగేషన్ ఉద్యోగస్థులసభ

చిత్తూరు, డిసెంబరు 28:—

నిన్నటిదినమున చిత్తూరుబోర్డు హైస్కూలు భవనమునందు ఎస్. రామలింగంగారి యధ్యక్షతక్రింద వైసభ జరిగెను.

అప్పుడు రాష్ట్రమున గల కొందరు మైనర్ ఇరిగేషన్ సబార్డినేట్సు వచ్చియుండిరి.

జిల్లాకలెక్టర్, ఎ డి క్రాంబి, ఐ సి.ఎస్. గారు సభాప్రారంభోత్సవమును జరిపిరి.

శ్రీ. సి ఎస్. రామలింగం మొదలియారుగారు ప్రతినిధుల నాహ్వానించిరి

సంఘాభివృద్ధికై వలసిన కొన్నితీర్మానములు గావింపబడినవి.

సాయంత్రము అల్పాహారవిందుతో సమావేశము ముగిసెను. (స్వ. వి)

తిరుపతి

శ్రీ మధ్వసభలు

(స్వకీయవిలేఖరి)

తిరుపతి, డిశంబరు 28:—

మధ్వ సిద్ధాంత ఓన్నాహిని సభ యొక్క అరువదియవసంవత్సర మహాజనసభ మొన్నటి రోజున తిరుచానూరుగ్రామమున పై సభయొక్క సభామందిరమున సమావేశమైనది. ఈమహాసభను ప్రారంభించుటకు పూర్వము వాలగయిదువేల పండితులు, విద్యార్థులు, హామరులు, స్త్రీలతోటి సభామందిరమునుండి తిరుచానూరులో వేంచేసియుండి శ్రీ పద్మావతితాయార్ల పన్నిధికి చేవ ఘోషములతోను మంగళవాద్యములతోను మెరవణగా వెళ్లి పదరు దేవాలయమున సభ నిర్విఘ్నముగ జరుపబడుటకొరకు శ్రీ తాయార్లవారికి అర్చన, హారతి, జరిపింపబడినది. సభామందిరమున శ్రీ బండార్కరి మఠముయొక్క మఠాధిపతులగు స్వామీజీవారు అరువదియవ మహాసభకు ప్రారంభోత్సవమును జరిపిరి. కన్నడ భాషలో శ్రీస్వామివారు శ్రీమధ్వసిద్ధాంతమును గురించిన్నీ యీమహాసభప్రారంభము నాటికుండి నేటివరకు జరిపింపబడిన చరిత్రను వివరించి తెలిపిరి. ఈసంఘముయొక్క ప్రధానకార్యదర్శిగారగు బి వి. పోత్ దారుగారు (పూనానివాసి) ను, మదరాసునివాసియగు పి. నాగరాజరావుగారును, బొంబాయి, పూనా, హైదరాబాదు, సికందరాబాదు, బెంగళూరు, మైసూరు, బెల్గాము మొదలగు పట్టణములనుండి వచ్చిన ప్రముఖులు శ్రీమధ్వాచారినిగురించిన్ని, మధ్వ మతసిద్ధాంతమును గురించిన్నీ పలువురు కన్నడభాషలో ఉపన్యసించిరి. పిమ్మట పరీక్షలు, విద్యార్థులకును, పండితులకును సంస్కృతభాషనుగురించిన్ని, తర్కమీమాంస మొదలగు శాస్త్రములగురించిన్ని పరీక్షలు ప్రారంభింపబడినవి.

పరీక్షలలో కృతార్థులైన విద్యార్థులు పండితులు మొదలగువారలకు సభాద్రవ్యమునుండి ఒకమానరూపకముగ శాలువలు, రొక్కము మొదలగునవి కడపటిరోజున పంచిపెట్టబడును. సుమారు 7 వందలు పరీక్షలకు హాజరైరి.

శ్రీ మధ్వ సిద్ధాంత అభివృద్ధి కారిణీ మహాసభ

ఈ సందర్భమునే శ్రీ ఉత్తరాది మఠాధిపతులవారు మఠమునున శ్రీబండార్కర్ స్వామిగారు శ్రీ మధ్వ సిద్ధాంత అభివృద్ధి కారిణి సభయొక్క 33వ వార్షికోత్సవమును జరుపబడెను. అచట పండితోత్తములచే ఉపన్యాసము లిత్తబడెను. శ్రీ ఉత్తరాది మఠాధిపతులువారు పండితులకు, విద్యార్థులకు పండితే తయారుకాబడిన వస్తువులు, రొక్కము మొదలగువాటిచే వారివారి నైపుణ్యమును ననుసరించి సన్మానముగ నొసగిరి ఇచ్చటను పరీక్షలు ప్రారంభింపబడినవి. అభివృద్ధికారిణి సభ యాజమాన్యమున సుధామంగళమును శ్రీ బండార్కర్ మఠాధిపతులు నిన్నటిరోజున జరిపిరి.

మగ నాశనముచేసి ఆదాయమును వ్యాపారులు అపహరించుటవల్ల కలిగినది.

ఇట్లు తరతరములుగా చేయుచున్న అన్యాయములవల్ల కష్టపడి పండించిన వాని ఫలమును ఊరక కూర్చున్న సోమరి అనుభవించుచు ఐశ్వర్యము పెంచుకొన్నాడు. కాని పేదరికం బీదవాని రక్తములోని భాగముకాదు. వాని పూర్వకర్మఫలన వచ్చినదియు కాదు.

బీదతనము వలని ఇక్కట్టులను తొలగిగిన విద్యాధికులు కొందరు ఋణభార నివారణ మార్గములనాలో చించి ఈ బిల్లును తయారుచేసినారు. ఇన్నాళ్లనుంచి అక్రమముగా అనుభవించిన సౌఖ్యములను విడనాడి సంఘశ్రేయమును, జన క్షేమమును మనసున నిడికొని జరిగ్గిన చిల్లర్పుటకు పతితోద్ధారణకు కాంగ్రెసు మంత్రులకు సహకారమొసర్చి ఈ బిల్లును అందరూ అంగీకారమొసగవలెనని కోరుచున్నాను. సమష్టిగా చేయబూనిన కార్యములలో వ్యష్టిగా కొన్ని చిక్కులు కలుగవచ్చును. అల్పసంఖ్యాకులగువారు వాటిని ఓర్చుకోవలెను.

ఈ ఋణ విమోచన చట్టముతోకూడ జమీందారుల మనోవృత్తులు, ఖండీకా ఎండీకా చెల్లించవలెననెడి అమరకపుమరతులు, కల్లుపారాయి మొదలగు మత్తుపదార్థవిక్రయము, విదేశవస్తువిక్రయము మొదలగువాటిని కంపెనీల వశముచేయకగవర్నమెంటువారేవశముచేసికొనియు. బ్యాంకులుభీమా కంపెనీలు మోటారు వర్క్సులు సినిమాలు మొదలగు లాభదాయక వ్యాపారమంతయు స్టేటు కంట్రోలుక్రింద జరిపి లాభములు ఏయొక వ్యాపారికో చెందకుండ ప్రజాబాహుళ్యమునకు వినియోగించి తద్వారా దేశకల్యాణమునకు తోడ్పడవలెనని కోరిరి.

సందర్భవశమున ఆంధ్రరాష్ట్రి ప్రస్తావన చేయుచూ ఇంగ్లీషుచదువుచున్నవారిప్రాముఖ్యత తొలగించి ఆంధ్రమహాజనుల క్షేమ సౌఖ్యలాభములకు ఆంధ్రభాషలో వ్యవహారమూ, పరిపాలనా జరుపగల ఆంధ్రరాష్ట్రము కావలెననియు, ప్రతిశాఖయందును ఆంధ్రమున బోధింపగల విశ్వవిద్యాలయము కావలెనని ఏ వాల్తేరులోనో అంతపురమునో పాతపద్ధతులతో దుబారాఖర్చుతో ఆంగ్లమున విద్యగరపు సేతిలీరకాయ వంటి విశ్వవిద్యాలయము మనచేతనున్నను ఆంధ్రశ్వాసులుంగులేదని చెప్పిరి.

శ్రీకాకుళం

అగ్నిప్రమాదము

(స్వకీయవిలేఖరి)

శ్రీకాకుళము, డిశంబరు 29:—

మొన్నటిరాత్రి బోయిన సాంబమూర్తి యను వైశ్యయింటనుండు ఆకస్మాత్తుగా అగ్నిప్రమాదము బిల్ల మరణించెను. ఇతని వయస్సు 25 వత్సరములు. ఇతనికి పెట్రోమాక్సు లైటును బాగుచేయుచు పంపుచేయుచుండగా మూతత్రుళ్లి కిరసనాయిలు నిల్కు పంచపైనపడి అంటుకొనగా లోపలధరించిన డ్రాయరుకు తగిలి అంగము కాలిపోయెను. అందోళనలో ప్రక్కనున్న మాతలేని స్పిరిటు సీసాకు కాలుతగిలి పడుటచే అదియొకవైపు మంటతో నిల్కుచొక్కాకు తగిలి మండగా పరువులిడెను. మంట చల్లారుటకై నీరుపోయగా తోలు పట్టలూడిపడెను. ఆ పట్టున అప్పత్రికి గొంపోబడెను గాని యాతడు మరణించెను. ఏకైక పుత్రుని దుర్మరణమునకై తండ్రియేగాక యందరును మిగుల చింతించిరి.

బందిపోటు దొంగలు

ఆదివారం సాయంకాలము చిల్లర మార్పు కొనే సాండీ సాహుకారి ఉప్పలాడ పంతనుండి పర్లాకిమిడి పోవుచుండగా పర్లాకిమిడికి 9 మైళ్ల దూరములో కొందఱు బందిపోటు దొంగలు బండివానిని కొట్టి దూరముగా తరిమివేసి సాహుకారుని కొట్టి వాని వద్దనున్న పైకము షుమారు 800/- లను తీసుకొని పారిపోయిరి. పైకము తీసుకొనుటతో విడువక పాపము సాహుకారునకు బహుగాయములు గావించిరి.

దయాల్‌బాగ్ రాధాస్వామి భండారా

తే 28-10-37 దీని దయాల్‌బాగ్ నాల్గవ గురువుగారగు హుజూర్ మహారాజుగారి భండారా శ్రీకాకుళ సత్సంగీ సోదర సోదరీమణులు జంధ్యాల వెంకటసుబ్రహ్మణ్య శర్మగారి యింటి వద్ద జరిపిరి. ఉదయము మధ్యాహ్నం సత్సంగ ప్రార్థనలను మధ్యాహ్నం భండారాయును జరిగినవి.

ఉ॥ విశా॥ జిల్లాలో రైతుసేవకుల సంచారము

తే 6-1-38 దీ నుండి 13 1-38 వఱకు విశాఖపట్నంలో జమీందారీ విచారణసంఘమువారి యెదుట నీయవలసిన సాక్ష్యముల నిమిత్తము ఉత్తరవిశాఖపట్నంజిల్లా రైతుసంఘనాయకులు, శ్రీయుతులు పుల్లెల శ్యామసుందరరావుగారి నాయకత్వమున 31 తేదీనుండి 4 తేదీవఱకు ప్రత్యేకబస్సులో సంచారము గావించెదరు.

కాకినాడ

శ్రీబయ్యా సూర్యనారాయణమూర్తి గారి రాక

(స్వకీయవిలేఖరి)

కాకినాడ, డిసెంబరు 29:—

మద్రాసు పార్లమెంటరీ సెక్రటరీ శ్రీబయ్యా సూర్యనారాయణమూర్తిగారు ఆదివారమున కాకినాడకు దయచేసిరి. మిక్కిలి ఉత్సాహకరపు టారేగింపు టుత్సవముతో ఆయనను పట్టణప్రముఖులలో సుర్రపు బండిపై దీసికొని వెళ్లిరి. సాయంత్రము రేచుపేట వెళి అచ్చట హరిజనులకు గొప్ప ప్రబోధమును గావించిరి.

సోమవారము సాయంకాలమున టౌనుహాలునందు జరిగిన బహిరంగసభలో నగర కాంగ్రెసు సంఘాధ్యక్షులైన శ్రీ చావలి రామ సోమయాజులుగారు శ్రీ మూర్తిగారికి స్వాగతమిచ్చిరి. పూర్వపు ప్రభుత్వమునకును యిప్పటిప్రభుత్వమునకున్నుండుటట్టి భేదమును, పూర్వపు మంత్రులకును ప్రజలకుండే సంబంధమును యిప్పటి కాంగ్రెసు మంత్రులకును ప్రజలకును ఉండే ఆరోగ్యమును మంత్రులు తిమంతట తామేచేయు ప్రజాసేవయును వివరించి చెప్పిరి. ప్రతిదానికిని మంత్రులను విమర్శించి వారి నిబంధనకు లాగే ప్రయత్నములుచేయరాదనిరి. సెంట్రల్ శాసన సభ్యుడైన శ్రీ మొసలకంటి తిరుమలరావుగారిని సభాధ్యక్షుడుగ నుండగోరిరి.

శ్రీ మూర్తిగారు చక్కగా ఉపన్యసించుచు స్వయంపరిపాలనమును, ఆంధ్ర గౌరవమును భారతీయ గౌరవమును కాంగ్రెసు ఆత్మగౌరవమును కాపాడుకొన వలసిన బాధ్యతను నుద్ధరించుకొనునట్లు చెప్పిరి. కాంగ్రెసు మంత్రులచేతలను విమర్శించరాదని ఎప్పుడును చెప్పనియు. విమర్శనము ఎక్కువగా జరుగవలెనని కోరుదుననియు కాని అట్టివిమర్శన కాంగ్రెసునకు హానికలుగకుండ చేయుబడవలెననియు, కాంగ్రెసు సమక్షంతో బహిరంగసభలు వ్రాతలు ఉపన్యాసములు చేయవచ్చునని యు, విమర్శనము చేయుటకు ఎవరును భయపడకూడదనియు తమ అభిప్రాయముగా చెప్పిరి.

కాంగ్రెసువా రెవరును శాసనసభలలో వుట్టి కట్టుకుని అక్కడే కూర్చుండ బోరనియు, కాంగ్రెసు ప్రజాళికలో నొకభాగముగా తామచ్చట ప్రభుత్వములోనుండి పనిచేయుచున్నామనియు కాంగ్రెసు ఆజ్ఞలను నిర్వహించు మంత్రులు తిక్కినవిధ్యులు ఉంటూండగా, ప్రజలు అందులో ముఖ్యముగా ఆంధ్రులు తమకు చేయబడవలసిన సేవాసహాయములకు పోర్టుసెంటు జార్జికి వచ్చి చెప్పకొన నగత్యములేదనియు, కాంగ్రెసు ద్వారా తమయొక్క పనులను చక్కగా నిర్వహించుకొనుటకు వీలుగానున్నప్పుడు, తమ తమ కోరికలను కాంగ్రెసు ద్వారానే కాంగ్రెసు మంత్రులకు అందజేయుచున్నయెడల ఎక్కువగౌరవ ప్రదముగాను, బలకరముగాను, శక్తివంతము గాను, ఉండగలవనియు చెప్పిరి. మద్రాసు రాజధానికి భాషాప్రయుక్త రాష్ట్రము లేర్పడక పోయిన ఆనర్థమును చూపుచు, ఆంధ్రరాష్ట్రమును త్వరలో సంపాదించుకొను నర్హతనుశక్తిని సంపాదించుకొనుటకు చూడవలసినదనియు, లేనిపోని తగవులు పడకుండ ఆన్యోన్య వికసుత్యములతో నుండవలెననియు హెచ్చరించిరి.

హరిజనులున్న రేచుపేటలో ప్రవేశించుటకు ఎంత అసహ్యకరముగా నున్నదో ఉదాహరించి హరిజనులను పాటవపు జనులను కాంగ్రెసులోనికి వచ్చునట్లు చేసి వారిని ఉద్ధరించు ప్రయత్నములు చేయవలెననియు, యిట్టి ప్రసిద్ధికెక్కిన కాకినాడ పట్టణములో యింకను రేచుపేట అనారోగ్యస్థితిలోనుంచుట యిచ్చటి కాంగ్రెసు వారికిని మ్యూనిసిపాలిటీ వారికిని క్షేమకరము కాదనియు, నగరకాంగ్రెసు సంఘాధ్యక్షులు తగు కృషి చేయవలసినదనియు కోరిరి. ఒక్కకాకినాడలోనే కాకుండ, తాము తిరిగిన ఆ రేడు పట్టణములలోను బీదజనులున్న పేటలు వారిజనపేటలు మంచిస్థితితో పెట్టబోవుటను మాచితిమని శ్రీ మూర్తిగారనిరి.

పిమ్మట సభాధ్యక్షుడ మాట్లాడుచు మూర్తిగారి యుపన్యాసపు వాక్యములవల్ల కాపనసభలో ఆంధ్రులయినికి అనుకూలముగ నుండనట్టు బాహటముగ కనబడనియు, ఆయన స్పష్టముగా చెప్పినప్పటికిని ఆంధ్రరాష్ట్రము వెంటనే ఏర్పడవలసిన ఆవశ్యకమైన పరిస్థితులున్నట్లు మద్రాసులో చూచువారికిని, కొండటి యుపన్యాసములబట్టి యదం స్పష్టపడగలదనియు, ఎంతమాత్రము, పరిస్థితులు చూస్తే ఆంధ్రులకును, దక్షిణాదివారికిని విరోధముగా పాత్రుకలస్తున్నట్లు కనిపింపదనియు ప్రధానమంత్రియొక్క ఆంధ్ర విశ్వవిద్యాలయపు ఉపన్యాసమును బెంగుళూరులోని ఉపన్యాసమును చదువు పట్టివారికి ఆంధ్రులయెడ రాజగోపాలాచారిగారికి గల వ్యాదయము తేలపడగలదనియు ఆంధ్ర విశ్వవిద్యాలయము తిరుపతిలో కూర్చుగు మహారాజావారికిచ్చిన బిరుదమును బెంగుళూరులో అట్టెండరునకు యిచ్చుటట్టి సామ్యమును చూపించుట చాల శోచనీయమైనదనియు, ఆంధ్రరాష్ట్రి ఏర్పడ్డికి తగినంత త్యాగము చేయవలసియుండునని యు, అభిప్రాయమును తెల్పిరి.

న్యూ ఇండియా అస్యూరెన్సు కంపెనీ, లిమిటెడ్.

ప్రపంచ వ్యాకీర్ణమగు వ్యాపారము కలిగి అంతర్జాతీయ ఖ్యాతిగాంచి హిందూసామ్రాజ్యమంతటిలోను ఎన్నదగిన శుద్ధస్వదేశి భీమాసంస్థ.

హెడ్ ఆఫీసు: బొంబాయి. మద్రాసు బ్రాంచి: 4, 5 ఫస్టులైన్ బీచ్.

బోర్డుకు చైర్మన్:—సర్ యన్. బి. సక్లత్‌వాలా కే. సి. ఐ. యి.

జీవితము, అగ్ని, నీరు, మోటారుకారులు, బస్సులు, టాక్సీలు, లారీలు, కూలీలపరిహారము, చౌర్యము, సమ్మకము గ్యారంటీ, ఆకస్మిక శరీరప్రమాదములు, మూటల భీమా, నగలు నాణెముల రిస్కు పాలిసీ, విమాన టపాలో పంపు విలువగల వస్తువులకు విమాన ప్రమాదములు మొదలైన అన్నిరకముల భీమావ్యాపారము నిర్వహింపబడును.

ప్రజా విశ్వాసమును చూరగొను అంకెలు

చందావేసిన మూలధనము	రు	3,56,05,275
చెల్లించిన మూలధనము		71,21,055
31-3-1937 వరకు మొత్తము ఫండ్సు		2,18,94,387
1935-36 లో మొత్తము ప్రీమియము రాబడి		86,00,000
మొదటినుండి చెల్లింపబడిన క్లెయిముల మొత్తము		7,00,00,000

వ్యాపారాభివృద్ధిని సూచించు క్రమపట్టిక

1929-30	...	...	రు 38,24,500
1930-31	...	...	71,00,000
1931-32	...	...	88,87,250
1932-33	...	...	1,05,26,200
1933-34	...	...	1,11,66,800
1934-35	..	...	1,14,02,450
1935-36	...	...	1,76,41,750

ప్రత్యేక అవసరములకు సరిపడునట్లు యేర్పాటు చేయబడిన ప్రత్యేక స్కీములు.

కుటుంబ రాబడి ప్లాను:—మరణము త్వరగా సంభవించినప్పుడు, నిర్ణీతకాలమున భీమా మొత్తము నిచ్చుటయేకాక, యీలోపుగా ప్రతి మాసము కొంతసొమ్ము కుటుంబీకులకు చెల్లింపబడుచుండును.

ఆదర్శమైన యెండోమెంటు పాలిసీ:—భీమాదారుని వృద్ధాప్యములో పాలిసీ మొత్తమునకుతోడు, పాలిసీ పరిపక్వమైన తేదీవరకు నిలవయున్న లాభముగూడ యివ్వబడును. ఇంతేకాకుండ, భీమాదారుని మరణానంతరము నామినీలకు పాలిసీ మొత్తములో నాల్గవభాగం సొమ్ము యివ్వబడును.

గ్యారంటీ బోనసు పాలిసీ:—అప్పుడప్పుడు డిక్లరు చేయబడు మామూలు బోనసు కాక, రు 1000 లకు సాలుకు రు 10 ల వంతున గ్యారంటీగా అధిక బోనసు చెల్లింపబడును.

ఐడియల్ అష్షర్ బెనిఫిట్ పాలిసీ:—దీనిలో యెండోమెంటు, యావజ్జీవిత భీమాపాలిసీల సౌకర్యము చేరియున్నది. దీనివలన పాలిసీ పరిపక్వమగు లోపుగా భీమాదారుడు తన అనుకూలమునుబట్టి, యెండోమెంటు పాలిసీగాగాని యావజ్జీవిత భీమాపాలిసీగా గాని మార్చుకొనవచ్చును.

స్పెషల్ పాలిసీ విశేషములు

స్వయంపోషణాపద్ధతి భీమా కాలపరిమితి పొడిగించుట శాశ్వత అంగవైకల్య సంపూర్ణసౌకర్యము, ప్రమాదముల భీమా (ప్రమాదమువలన మరణించినచో భీమా మొత్తమునకు రెండురెట్లు యివ్వబడును) రద్దయిన పాలిసీలు పునరుద్ధరించు

స్పెషల్ స్కీములు

క్రొత్తగాగాని లేక లోగడ పాలిసీ హెచ్చించుకొనుటకుగాని

న్యూ ఇండియా లోనే భీమాచేయుడు.

ఏజన్సీలకొరకు గౌరవముగలవారినుండి దరఖాస్తులు కావలెను.

ఇవివరకు యే యితర భీమాకంపెనీలోగూడ లేని ధారాళమైన షరతులననుసరించి యేజంట్లు కంపెనీతో పరామర్శ లావాదేవీలు జరుపుటకు వీలుకలదు.

వివరములకు:—కే. కే. శ్రీనివాసన్, బ్రాంచి మేనేజరు.

భీమా ఏజంట్ల సమస్యలు

ఇన్సూరెన్సుబిల్లులో కావలసిన మార్పులు

కాంగ్రెసుపార్టీవారి విధి

శనివారపు సుబ్బారావుగారి స్వాగతోపన్యాసము

4 వ ఆంధ్రదేశీయ భీమాఏజంట్లసభ

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిసెంబరు 31:—

నేడు బెజవాడయందు ప్రారంభమైన నాల్గవ ఆంధ్రదేశీయభీమా ఏజెంట్ల మహాసభలో ప్రతినిధులకు స్వాగతమొసగుచు ఆహ్వానసంఘాధ్యక్షులైన శనివారపుపేటసుబ్బారావుగారిట్లు ప్రసంగించిరి.

ఈసంఘం సజీవంగా నుండుటానికి కారణం ఈసంఘమును స్థాపించినది శ్రీ నూరంపూడి కనకరాజుపంతులుగారు. వీరు యీ సంఘమును అభివృద్ధిలోనికి తేవలెనని, చాలా కృషిచేస్తున్నారు అందుకు నోడుగా భీమాపత్రికను చాలాక్రమము పడి నడుపుతున్నారు. కారణాంతరములవలన యీ మధ్య ఆగిపోయినను 1988-సం॥ మొదలు నెలనుండి మరల అమలులోనికి రాగలదు.

ఏసంఘములైనను ఆర్థిక, విజ్ఞానములు రెండును కలసి దానికితోడు పట్టుదలతో నడిపినాగాని తగిన ఉచ్చస్థితిలోనికి రాజేరదు. ఈ మూడింటిలో ఆర్థికపు లోటుతప్ప మిగతా రెండు పనులను శ్రీ కనకరాజుపంతులుగారు ఈ సంఘమును స్థాపించినది లగాయతు చేటివరకును నిర్వహింపుతూ సంఘమును సజీవముగా యుంచుచున్నందుల కెంతయును వారికి యీ సంఘ సభ్యులు కృతజ్ఞత చూపవలసివుండి. ఆర్థికపు లోటు విషయములో తగిన పథములో చేపట్టగావించి యీ సంఘమును సజీవంగా ఎప్పటికప్పుడు పనిజేస్తూవుండుటకు తగిన కార్యక్రమానికి ఇప్పుడైనా యీ సంఘసభ్యులు యత్నింపవలసిన అవశ్యకత యెంతేని కలదు.

ఇన్సూరెన్సు చట్టపవరణకు జాతీయవాదులు కొన్నివత్సరాలనుంచి యత్నంచేయగా తుదకు యీ సంవత్సరంలో దానికి సంబంధించిన బిల్లు ఢిల్లీ సామ్రాజ్యశాసనసభలో ఆమోదింపబడుటం, ఆజేస్టేటుకౌన్సిలులో చర్చింపబడి కొద్దిపాటి పవరణలతో మళ్లి ఢిల్లీ సామ్రాజ్యశాసనసభకు పునర్విమర్శనకు పంపడం జరిగింది. 1988-లో యీ బిల్లు అమలులోనికి రావచ్చితీరును.

యీబిల్లులో ఏజంట్లకు సంబంధించిన అంశములు మూడే గలవు

(1) ఏజంట్లు లైసెన్సులను పొందుట, (2) ఏజంట్ల కమీషను నియామకము, (3) రెన్యుయలు కమీషను పొందుటకుగాను కొన్నివత్సరాలు ఒకేకంపెనీలో పనిచేయుట, తరువాత మరొకకంపెనీలో పనిచేయ వీలులేకపోవును.

యీ పైమూడు అంశములగూర్చి యీ మహాసభలో మనము చర్చించి మనఅభిప్రాయములను తెలుపుట ఆవశ్యకమైనదిగాన వీటినిగూర్చిన అభిప్రాయములను యీ దిగువ పొందుపరచుచున్నాను.

ఏజంట్లు లైసెన్సుపొందుట అనునది వుండవలెనా అక్కరలేదా అనుదానిపై కొన్ని భీమాపత్రికలు చర్చలను సాగించెను. గాని ఆచర్చలలో వుండాలని కొందరు, అక్కరలేదని కొందరు అన్నారు. యెవరైనను ఏదైనను వృత్తిని అవలంబించి పనిచేయునపుడు ఫలానావృత్తిలో ఫలానావారున్నారని ప్రజలు తెలుసుకోవడం అవసరముగాన లైసెన్సు అనేది వుండడం తప్పుకాదు. లైసెన్సుఅనుపదం బాగాలేదుగాన రిజిస్టరీ అనుపదమును వుపయోగించడం అవసరం. యీ రిజిష్టరీ ఏయేటికాయేడుగాక ఒకేసారి చేయించుకొనుటలు వీలుండవలయును. రిజిష్టరీ చేయించుకొనినవారిలో తప్పులు చేసినవారున్న అట్టివారిపై విచారణజరిపి పిమ్మట అట్టివారిని రిజిష్ట్రీమునుండి తిప్పించుచున్నను అంతేగాని ఏఏటికాఏడు చేయించుకొనేపద్ధతి ఎంతమాత్రము బాగాలేదు. బిల్లులో లైసెన్సుఫీజు పాలుకు ఒకరూపాయి వుండి. యిదిపోయి పదిరూపాయలు ఒకేసారి తీసుకొని రిజిష్టర్డు ఏజంటుగా పరిగణింపబడేటట్లు ఏర్పాటుండాలి.

ఏజంట్లకు కమీషను నియామకమును నిర్ణయించినపుడు కంపెనీలో పనిచేసేవారల జీతాల నియామకమున్ను వాటాదార్లు పంచుకొనేలాభాల నియామకమున్ను కూడా నిర్ణయించడం న్యాయం. అలా అపేక్షచేయకుండా ఏజంట్లకు ఒక్కరికే కమీషనులేటు నిర్ధారణచేయడంలో వాటాదార్లకు ఏజంట్లకుగాని, కంపెనీ నడిపే ఉద్యోగీయులకు ఏజంటుకుగాని సామరస్యం అంతగావుండుటకు ఇది తోడ్పడదు. సామ్రాజ్యశాసనసభలో ప్రధాన పత్రరచు వాయిదాపై నూటికి రు 45 లను యియ్యవచ్చునని ఆమోదిస్తే స్టేటుకౌన్సిలువారు 40, కన్న హెచ్చుండరాదన్నారు. యీ నిర్ణయమువల్ల క్రొత్తగా కలుగబోయే లాభాలు ఏమిటో బోధపడడంలేదు ఏజంటు కమీషను ఈరీతిగా నిర్ణయించబడివున్న కంపెనీలవారు యీనియమమునుదాటుటకు అనేక మీగ్గన్నాయి. వెలవరి అలవన్స అనిగాని ట్రావెలింగు అలవన్సు అనిగాని లేక ఏదో రీతిగాగాని హెచ్చుగా యియ్యవలసియొస్తే అరీతిగా హెచ్చుగా యియ్యవచ్చు ఏలాగా వుంటుంది. కంపెనీలకు పాడుపరిశీలన చేర్పుటకే ఈనియామకము యేర్పాటు చేసామనే సాకుచెప్పితే ఒక్క యేజంట్లకేగాక కంపెనీకి పాలుబడివారందరి యొక్క విశ్వాసములోను కట్టనియామకము లుండితీరాలి.

పైరెన్యుయలు కమీషను పొందుటకు కొన్ని కట్టుబాట్లు యిదివరలో లేనివి యిప్పుడు ఈబిల్లువల్ల కలిగెను. అనేదన, ఒక కంపెనీకి పరుపడు వినయవిధేయతతో పదిసంవత్సరాలు పనిచేసినదే ఒంటుకు పదకొండవ వత్సరమునుండి రెన్యుయలు కమీషను పొందుటకు ఏలేటు యింతా నూతన వ్యాపారాన్ని యిచ్చితీరాలనే నిర్బంధమును తొలగించివేసి ఆపదకొండవ సంవత్సరము నుంచి ఆయేజంటు తాలూకు వ్యాపారంలో ఏపాలసీలపై యెంతసొమ్ము సాలీవా కంపెనీకి చెల్లుచుందో అంతసొమ్ముమీద రెన్యుయల్సు యిస్తూవుండాలనే పరుపాయమును ఏజంట్లకు క్రొత్తగా కలిగించిరి. పదిసంవత్సరాల నియామకము సులువైనదికాదు. ఈ పదివత్సరాలలో కంపెనీకి ఏటేటా రెన్యుయల్సుకొరకు నూతన వ్యాపారాన్ని యిచ్చితీరాలి. రెన్యుయలు కమీషనుకొరకు యేజంట్లు సాధారణంగా కొన్ని కంపెనీలకు ఏటేటా ఏదు ఎనిమిదివేల విలువగల వ్యాపారాన్నిగాని అయిదువేల విలువగల వ్యాపారాన్నిగాని యిస్తూవుండాలి పది సం॥ లోపున రెన్యుయలుల్లో కమీషను పొందుటకు యేటేటా యిచ్చే నూతనవ్యాపారమను గూర్చిన నియామకముగాని రెన్యుయలు కమీషను యొక్క నియామకముగాని బిల్లునందు ఉదహరించలేదు. అందువల్ల కంపెనీవారికి యేజంట్లకు యీ విషయములో లావాదేవీలు తప్పేగు. ఇంతేగాక పదిసంవత్సరాల అనంతరము ఆయేజంట్లు చేయించిన పాలసీలు ఎంతకాలము అమలువుంటే అంతకాలము వాటిమీద రెన్యుయల్సు యిస్తూవుండవలెనని ఆయేజంటు చనిపోతే ఆయేజంటుకేర నిలచిన పాలసీలపై వచ్చే రెన్యుయల్సు చనిపోయిన యేజంటు యొక్క కుటుంబమునకు చెందుగుందో చెందదో ఆవివరాలు బిల్లులో విశదీకరింపబడలేదు. ఇందువల్లకూడా యేజంట్లకు కంపెనీలకు లావాదేవీలు తప్పవంటేగు.

ఈ విషయంలో ఏజంట్లకు కావలసిన పరుపాయములేమంటే, ఒకేకంపెనీకి అయిదువత్సరాలు పనిచేసినప్పుడు ఆయేజంట్లపేర నిలచివుండేపాలసీలపై యేటేటావచ్చే సొమ్ములపై రెన్యుయల్సు నూటికి అనుమతు ఎనిమిదిరూపాయలచొ॥ యిస్తూవుండుటకున్ను ఈ రెన్యుయల్సు యియ్యడంలో ఆయేజంటు చనిపోతే ఆయేజంటుయొక్క వారసులకుగాని లేక ఆయేజంటు యొక్క నియామకమునుబట్టి ఎవరికియ్యమన్న అట్టివారికే యిచ్చునట్లుగాని ఏర్పాటుండితీరాలి. ఈరెన్యుయలు కమీషను నిర్ణయములో పదిసంవత్సరాల అనంతరము ప్రతికంపెనీకి పనిచేయగూడదనేనియమము బిల్లులోవుంది. ఇది యేజంట్లకు చాలాఅనర్థదాయకమైన మరతు. గవర్నమెంటు సర్వీసులో 50 లేక 55 సంవత్సరాలు పనిచేసి రిటైర్డు అయినవారే మరల వారిస్థానం వచ్చినవారివద్దనారుపనిచేసికొనుటకు హక్కుంది అట్టిస్థితిలో యేజంట్లకు ఆస్వేచ్ఛ ఏలవుండరాదో తెలియదు. రెన్యుయలు కమీషనుకొరకు ఒకే కంపెనీలో యింతకాలం పనిచేయవలెననేగడువు పూర్తియైనపిమ్మట అట్టియేజంటు ఆగడువు ఆనంతరము తనయిష్టమున్న కంపెనీకి ఏజంటుగా ప్రవేశించితే ఎవరూ యేవిధంగాను అడ్డుపెట్టడంగాని రెన్యుయలు కమీషనుయిచ్చే కంపెనీలవారు ఎగబెట్టడానికిగాని వీలుండేమరతులుండవీలులేదు. ఏజంట్ల రెన్యుయలు కమీషనుకొరకు ఒకకంపెనీలో పదిసంవత్సరాలుఆయలుగా పనిచేయవలెననియూ తర్వాతకూడా ఆకంపెనీ యెడల "లాయలు" గానుండవలెననియు బిల్లులో వుంది "లాయలు" అనుపదము చాలఅనర్థదాయకమైనది. గాన ఆపదమును తీసివేయించుట అత్యావశ్యకమైయున్నది.

ప్రస్తుతము చర్చలోనున్న ఇన్సూరెన్సుబిల్లులోనికి చర్చకే లేకుండా ఉన్న అంశములు.

1. కంపెనీకి యేజంట్లకు తగాదావస్తే ఏజంట్లు కోర్టుకు వెళ్ళడం తప్ప మరొకగతిలేదు. ఇందుకుగాను మధ్యవర్తిపరిష్కారమునున్ను అటుపిమ్మట అవుపరమునుబట్టి కోర్టునకు వెళ్లుటకు తగిన పరుపాయములున్ను యుండవలయును.

2. యేజంట్లకు డైరెక్టరేటులో ప్రాతినిధ్యముండవలెను. దానివల్ల యేజంట్లకు కంపెనీ వాటాదార్లకు పాలసీదార్లకు సామరస్యమునకే తావుండునుగాని వైరుధ్యమునకు తావుండదు. ఈ ప్రాతినిధ్యము యేజంట్లందరి తరపున అధికము యిరువురికైనా వుండితీరాలి.

3. యేజంట్లకు ఇన్సూరెన్సు శాస్త్రముపై తగిన విద్యాసౌకర్యములుగాను ఇండియా గవర్నమెంటువారు ఒక చార్టరును యియ్యవలెను. యీ చార్టరునుబట్టి వాణిజ్య కళాశాలలవారు అట్టి విద్యను నేర్పుటకు తగిన పరుపాయము తీర్పరచునట్లుండవలయును.

కాంగ్రెసు పార్టీవారి అశ్రద్ధ

చాలామంది కాంగ్రెసు నాయకులు భీమా కంపెనీలలో డైరెక్టరులుగను చీఫ్ యేజంట్లుగను తదితర రీతులుగను పనిచేయుచున్నవారు గలరు. కాని వారి దృష్టియు ఏజంట్లవైపున కేమాత్రమును మరలలేదు. కాంగ్రెసుపార్టీ తరపున ఎన్నుకోబడ్డ పార్లమెంటు సభ్యులుగాని స్టేటుకౌన్సిలు సభ్యులుగాని ఏజంట్ల విషయంలో తగిన శ్రద్ధవహింపలేదని చెప్పవలసి వచ్చినందుల కెంతయూ విచారముగనే యున్నదిగాని తప్పనిసరిగనే యీ అంశమును చెప్పవలసి వచ్చినది. ఢిల్లీ సామ్రాజ్య శాసనసభలోని కాంగ్రెసు పార్టీవారు ఏజంట్లకు కావలసిన సదుపాయములనుగూర్చి తగిన సవరణలను చేయుటకు యీ మహాసభవారు ఢిల్లీ అసెంబ్లీ కాంగ్రెసుపార్టీ సభ్యులను, ఆంధ్రరాష్ట్రమునుండి ఎన్నుకోబడ్డ ఢిల్లీ సామ్రాజ్యశాసనసభ్యులను, ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘమువారిని, అఖిలభారత కాంగ్రెసు సంఘమువారిని కోరుటకు తమ అభిప్రాయములను యీ సభద్వారా వెలిబుచ్చ కోరుచున్నాను.

ప్రస్తుత ఇన్సూరెన్సు బిల్లులో ఏజంట్లకు కావలసిన మార్పులు

(1) ప్రతియేటా లైసెన్సు పద్ధతిని తొలగించి ఒకేసారి రిజిస్ట్రేషను చేయించుకొను హక్కు.

(2) కమీషను నిర్ణయమును తీసివేయుట; వుంచదలచితే వాటాదార్లకు కంపెనీ తదితర ఉద్యోగీయులయొక్క వరుమానముల నియామకమునుకూడ చేయుట.

(3) రెన్యుయలు కమీషనునకుగాను ఒకే కంపెనీకి అయిదు సంవత్సరములు మాత్రమే పనిచేయుట

అయిదు సంవత్సరముల అనంతరము ఆ యేజంటు చేయించిన పాలసీలపై నూటికి యెనిమిది రూపాయల చొప్పున ఆ పాలసీలుఅమలులో నున్నంతకాలము యేజంటునకుగాని యేజంటు చనిపోతే ఆ యేజంటు వారసులకుగాని లేక ఆ యేజంటు నియమించిన మరియెవరికిగాని యిచ్చుచుండే హక్కు. రెన్యుయలు కమీషనునకొరకు మొదటి అయిదు సంవత్సరములలో యేటేటా అయిదువేలకు ఎక్కువగాని నూతన వ్యాపారమును చేయుచుండుట.

(4) "లాయలు" అనుపదమును తొలగించుట

(5) ప్రస్తుతము చర్చలోనున్న ఇన్సూరెన్సు బిల్లులోనికి చర్చకు లేకుండానున్న అంశములు అరు హెడ్డింగు క్రింద వ్రాసిన అంశములు అన్నియు.

ఇందులకు వలయు తీర్మానములను యీమహాసభవారు చర్చించి తీర్మానింప కోరుచున్నాను.

* * * *

బెజవాడ, డిశంబరు 29:—

నేటిదినము మధ్యాహ్నము 3½ గంటలకు "శ్రీరుద్రావిలాసభవనమున" జాల్దార ఆంధ్రదేశీయభీమాకంపెనీ ఏజంట్ల మహాసభయొక్క విషయనిర్ధారణసభవారు సమావేశమై ప్రస్తుతము కేంద్ర ప్రభుత్వశాసనసభలలో బిల్లురూపమునన్నున్న భీమాచట్టములో ఉదహరింపని ఏజంట్లకు కావలసిన సౌకర్యముల రక్షణనుగూర్చి కొన్ని యంశములను రాత్రి ప్రొద్దుపోవువరకు కూర్చుని తర్కించి తీర్మానమును చేసియుండిరి. వివిధ కంపెనీల ఏజంట్లు పలువురు చర్చలలోపాల్గొనిరి.

ఈవిషయనిర్ధారణసభకు శ్రీయుత యద్దనపూడి రామబ్రహ్మం బి. ఏ. చీఫ్ ఏజంటు (ఆంధ్ర యిన్సూరెన్సు) గారు అధ్యక్షులుగా నుండిరి.

30-12-37 తేదీ ఉదయం 8½ గంటలకు శ్రీయుత యల్. జి. రంగాగారి అధ్యక్షతక్రింద మహాసభ సమావేశమగును. ప్రతినిధులకు, భోజనవగైరావసతులను ఏర్పాటులను చేయుటలో శ్రీయుతులు పి. పి. కోటీశ్వరరావు, యద్దనపూడి రామబ్రహ్మంగార్లు తగు శ్రద్ధను జూపుచున్నారు.

జమీందారీ ఎస్టేట్లలోని ప్రత్యక్ష విషయములు

గంపగూడెం జమీందారు, కోటగిరి జగన్నాథరాయణింగారు యిట్లువ్రాయుచున్నారు

ఈనెల 14 వ తేది పైకిష్కకింద మద్రాసు అసెంబ్లీ సభ్యులైన శ్రీయుత గద్దరంగయ్యవాయుడుగారు వ్రాసిన వ్యాసమును చూచితిని. బాధ్యతవహించిన శ్రీ నాయుడుగారు వ్రాసిన వ్యాసమునకు జవాబుయిచ్చుట తప్పని భావియైనది. ప్రాణులు యిందలి సత్యాసత్యములను గమనించుటగాక. చిట్టేల గ్రామములోని పాటకపుజనులకు పూర్వపులు, కోతలకాలమునందు ఆయాసమయములననుసరించి పరిణామైనవే తనములు యిచ్చుచునేయున్నాము. ఈసంవత్సరము పాటకపు జనులకు యితరులు యిచ్చుచున్న రేటు ప్రకారమే యివ్వబడినది. కాని పాటకపుజనులు నావద్దకువచ్చి హెచ్చురేటు అడిగినదియు నేను నిరాకరించినదియు సత్యాలబద్ధము.

నేను గొట్టేరు, లక్ష్మీపురము, ఆంజనేయపురము గ్రామములలో పల్లపుపంట పోయినందున ఆతరిభిమయమై నవంబరు 27, 28, 29 తేదులలో చిట్టేలలో నుకాంచేసి తిని. రూ॥ 3942-10-2 గ్రామస్థులకు రిమిషన్ గ్రాంటుచేయబడినది. 29 వ తేది సాయంకాలము గ్రామస్థులలో కొందఱి పశువులు (నాబంధువులు, ఉద్యోగస్థుల పశువులుసహా) దివాణం బీటిలో తోలబడినవని ఎస్టేటునౌకర్లు పశువులను దివాణం కొట్టములవద్దకు తోలుకొనివచ్చిరి. ఇంతలో కొందఱు రైతులు నావద్దకువచ్చిరి. పొబడపాటు న దివాణము బీటిలోనికి వచ్చినవనియు, నిన్నటి మీటింగు ఫలితముగా బీటిలోతోలబడలేదనియు, యికమీద తనుజాగ్రత్తగా పశువులను మేపుకొందునుగనియు చెప్పకొనగా ఆపశువులు విడుదలచేయబడినవి. కాని రంగయ్యనాయుడుగారు చెప్పినటుల నేను కాంగ్రెసును దూషించినదిలేదు. కాంగ్రెసుయందు నాకుగల భక్తి విశ్వాసములు, ఆంధ్రదేశములోని పలువురికి తెలియును.

ఆంధ్ర రజకమహాసభ

సంఘాభివృద్ధికి కలిసి పనిచేయవలెను

సంఘాభిమానులకు హెచ్చరిక

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, డిసంబరు 28.—

నిన్నసాయంత్రం శ్రీ గుర్గావిలాసమునందు ఆంధ్రదేశ రజకమహాసభ సమావేశము జరిగెను. ఈసమావేశం బ్యాంగుమేళములతో గొప్పపూరేగింపుజరిగెను. తరువాత విషయనిర్ణయసభ జరిగినది. తరువాత మహాసభ చదువేశమయినది. పభకు ఆంధ్రదేశములోని వివిధప్రాంతములనుండి పభికులువచ్చి దుర్గాబిలాసము అంతయు యినుకవేసిన రాలకుండ వుండెను. ఈపభకు బెజవాడ పబుళకాల్టగు హరిహర ఆనంతనారాయణయ్యరు యం. ఏ., బి. సి. ఎస్. గారు అధ్యక్షత వహించిరి రావుసాహెబు గారపాటి ఆంజనేయచౌదరిగారు పభారంభోత్సవమును జరిపిరి.

అధ్యక్షులు వుపన్యసించుచు యిటులనుడివిరి: మీరందరు ఒకసంఘముగాచేరి మీకులమును బాగుచేసికొనుటకు ప్రయత్నించుట చాలామంచిది. ఈకులములవారు వారుచేయుపనులను బట్టి ఏర్పడియున్నవి. ఇప్పుడు అన్నివర్ణముల వారువారివారి హద్దులను మీరి అన్నిపనులు చేయుచున్నారు. కాని కులములు అనేవి హద్దుమాత్రం మీరిపోవుటలేదు. అన్నిటిలోకి మీకులముమాత్రము హద్దుమీరినట్టు కనపడుచున్నది. మీరు కులవృత్తిచేయుచున్నారు. అది అభివృద్ధి చేయవలసిన ఎక్కడ కృషిచేయవలెను? అన్నిగ్రామములలోను మీపని పరిగా జరిగితేనేగాని ఆరోగ్యము సరిగాఉండదు. అందుకనే పూర్వము రాజులు మీకు యీనామాలు ఇచ్చియున్నారు. రజకులకు నూపాంతములు కొన్నిపౌకర్యములు గలవు. ఇచ్చటిపంతి నాకుతెలియదు. మీరు ఒక్కొక్కరే మీకు పౌకర్యములు కావాలని అడిగినందులు సంఘములద్వారా అడుగుట మంచిది. నూతనముగా వచ్చిన ఎలక్ట్రికులాండ్రీలవల్ల పని తేలికగ అగును. అదితెలుసుకొనుటకు విద్యచాలాఅవుపరము. పూర్వము దవుముగలవారిని చూచిన గౌరవించేవారు. ఈకాలంలో ధనములను చూచి గౌరవించుచున్నారు. ఇప్పుడు మీకులంచేత మాట్లాడుటాగు అని మాకు అభ్యంతరం లేదు. కాని మార్పునందువలన వచ్చేలాభంలేదు. చాలామంది డబ్బుఅక్కరలేదని చెప్పెదరు. కాని అది లేకుండా ఏపని జరుగదు. గనుక మీరాబాకివృద్ధి చేసుకొనుటకు ప్రయత్నించవలెను. అదివృద్ధిచేసుకొను మార్గములు ఆంజనేయచౌదరిగారు చెప్పుచున్నారు. అర్థికమునకు రాజకీయమునకు చాలదగ్గఱి సంబంధము గలదు. మీదిమైవారిటీసంఘం. అందువల్ల మీరు ప్రత్యేకప్రాతినిధ్యము వుండుట అవసరం. మీప్రతినిధులు లేనియెడల మీవిషయం గవర్నమెంటుకు తెలియదు అని మీరు చెప్పు అభిప్రాయములు మంచివే కాని ప్రాతినిధ్యము వచ్చినతరువాత ప్రతినిధులు కష్టించి పనిచేయవలెను. అన్నిటికన్న విద్యలు విద్యనేర్చితే మీకులవృత్తి కూడా అభివృద్ధి కలదును. దానికి పెద్దపెద్ద పరీక్షలు అవసరం లేదు అని చెప్పిరి.

ఆంజనేయులుగారు

సభాప్రారంభకులు గారపాటి ఆంజనేయులుగారు సభను ప్రారంభించుచూ ఇట్లుచెప్పిరి:- మీరుచేయు వృత్తి ఆరోగ్యవిషయమైనది. ఇతరచోట్లవుండే అనారికజాతులు పైకివచ్చుచున్నవిగాని మీసంఘము అట్లేయున్నది. కరువంతుల సంఘములు హరిజనసంఘములు చాలాపైకి వచ్చినవి. ఇప్పటికైనా మీరు మేల్కొని ముందుకువచ్చినందులకు సంతసము. మీరు నడుములు కట్టి పనిచేయవలెను. ఈప్రపంచములో జరుగు శుభాశుభములందు మీరులేనిది జరుగదు. రాజు వద్దనుండి కూలివానివరకు మీరు తుచిచేయుచున్నారు కాని మీకు ఆదాయము స్వల్పం. కార్మికులు వారిహక్కులకొరకు పోరుచున్నారు. పాలేళ్లు వారిహక్కులకొరకు పోరుచున్నారు. అటులనే మీరు మీహక్కులకొరకు పాటుపడవచ్చును కాని దీనికి విద్యఅవసరం. దేశానికి రయితు ఎంతఅవసరమో మీరున్నూ అంత అవసరమే. మనదేశమందు ఒకరుహెచ్చు, ఒకరు తగ్గు అనునది లేదు. అన్నిటికి సమానమైన గౌరవము హిందూమతము ఇచ్చియున్నది. ఇప్పటివరకు మీకులములోగల కులకట్టుకి చాలాప్రశస్తమైనది. దానిని మీరు విడువరాదు. సుభాషుభములందు మీకు గల త్రోడుదురభ్యాసమును మానవలెను. మీలో బహుభార్యాత్వమును పోగొట్టుకోవలెను. ఇది మానివేయడల మీరు డబ్బు నిల్వచేయగలరు. మీలో విద్యాభివృద్ధియు కావలదు. మీకు పురిత విద్య యిచ్చుటకును మీచాకిరేవులు బాగుచేయుటకును మీరు ఆందోళనచేయవలెను.

కార్యదర్శి గార్లపాటి వాగయ్యగారు వారి కార్యదర్శి నివేదికను చదివి వినిపించిరి. వీరు జమాఖర్చుల చెన్నయ్యా అందరు సహాయము చేయవలెనని కోరిరి. బొడ్డపాటి ఆనందరావు, వెల్లంకి కృష్ణమూర్తిగార్లు చాకలివారిని వృత్తిసంఘముల నేర్పరుచుకొని తమస్థితిని అభివృద్ధిపరచ ప్రయత్నము చేయవలెననిరి.

బి వెంకటేశ్వర్లు పి. నాగభూషణంగార్లు మాట్లాడుచూ తమసంఘమును బాగుచేయవలెనని ఇతరులు గుర్తించినందులకు సంతసము తెలిపిరి ఎలక్ట్రికు లాండ్రీలవల్ల దేశమునకు నష్టమునియు అవి రాకుండా చేయవలెననియు కోరిరి. తరువాత ఇంకను కొంతమంది మాట్లాడి పతరువాత సభ ముగించబడెను.

అనధికార సహకారోద్యోగుల సభ

కేంద్రసంస్థస్థాపన

ఆమోదింపబడిన తీర్మానములు

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, డిశంబరు 28:—

1. సహకారప్రముఖులకు టి. ఆదినారాయణశెట్టి బారెట్లాగారియొక్కయు, టి. ఎల్. ఆర్. చంద్రన్ ఐ. సి. ఎస్. గారియొక్కయు అకాలమరణమునకు ఈసభవారు విచారమును వెలిబుచ్చును వారివారి కుటుంబములకు తమ హృదయపూర్వకమైన సానుభూతిని దెలియబరచుచున్నారు.

2. రాష్ట్రీయప్రభుత్వేతరసహకారోద్యోగుల సంఘమునుగూర్చిన చిత్తునిబంధనలను ఈసభవారు అంగీకరించుచు ఈక్రిందివారి అవసరము వెంబడిని క్రొత్తవారిని చేర్చుకొను అధికారముతో సెంట్రలుకమిటీగా యేర్పాటుచేయడమయినది.

కె. కృష్ణరావు, ప్రెసిడెంటు (నెల్లూరు), పి. ఎస్. టి. స్వామినాయుడు ఉపాధ్యక్షులు, (ఉదకమండలము), అంకరాజు శంకరరావు కార్యదర్శి (రాజమండ్రి), పి. సుబ్బారెడ్డి కోశాధికారి (చిత్తూరు), కె. పాపారావు, (విజయనగరం), పి. వెంకట్రామయ్య (కాకినాడ)|, యస్. కామేశ్వరరావు (రామచంద్రపురం) చామర్తి చలపతిరావు (ఏలూరు) యస్. శ్రీధరంనాయుడు (బందరు) కె. వెంకటేశ్వరరావు(తెనాలి) ఆర్. రామస్వామి నాయుడు (కర్నూలు) గార్ల పి. యస్. సుబ్రహ్మణ్యంగారు (తిరుచినాపల్లి) ఆర్. నాగసుబ్రహ్మణ్యంగారు (పెరియకులం) కె సీతారామయ్యగారు, అమలాపురం.

ఉద్యోగుల నియోజనము

3. జి. ఓ. నెం 1919 (పబ్లికుసర్వీసు డిపార్టుమెంటు)కు విరుద్ధముగా 1934 మేనెలకు ముందు మదరాసు సెంట్రలు ఇనిస్టిట్యూట్సులో చదివినవారినితప్ప మిగిలిన సహకారపాఠశాలలలో కృతార్థులైనవారిని జూనియరు ఇనస్పెక్టర్లుగా పబ్లికుసర్వీసు కమీషనువారు తీసికొనకపోవుట అన్యాయమనియు, అట్టి అభ్యర్థులు పలువురు నిరుద్యోగులుగా నుండుటచే దొరతనమువారు దరిమిలానుచేసిన ఉత్తరువులను ఉపసంహరించుకొని అట్టి అభ్యర్థులను జూనియరు ఇనస్పెక్టరుగా నియమించవలసినదని యీసభ వారు కోరుచున్నారు.

4. ప్రభుత్వేతర సహకారఉద్యోగులను ప్రొవిన్సులైజు చేయవలసినదనియు, అందుకువలయు నిర్ణయమును సెంట్రలుకమిటివారు తయారు చేసి రాబోవు సెంట్రలుబ్యాంకుల మహాసభలో ప్రకటింపట్టుటకు మద్రాసురాష్ట్రంలో ఆ ప్రకటిత బ్యాంకువారికి పంపుటకు తీర్మానించడమైనది.

5. సహకారసంస్థలలో యికముందు నుండి కోఆపరేటివు ట్రయినింగు అయినవారినిమాత్రమే ఉద్యోగులుగా నియమింపవలసినదని యీసభ వారు కోరుచున్నారు.

6. దొరతనమువారు సహకార డిపార్టుమెంటులో తీసికొను ఉద్యోగులలో నూటికి 25వంతు అయినను అనుభవముగలిగిన ప్రభుత్వేతర సహకారసంస్థలలోని ఉద్యోగులై యుండవలెననియు, వారి కదివరకు ఆయాసంస్థలలో నున్న సర్వీసును కూడ గమనింపవలసియున్నదనియు యీసభవారు కోరుచున్నారు.

7. ప్రభుత్వేతర ఉద్యోగులకుకూడ గవర్నమెంటు పెన్షనురూలు, వర్తించునట్లు చేయమని సహకార సంస్థల అధికారులను కోరడమైనది.

8. ఎత్తివేయబడిన జిల్లా ఫెడరేషనులలో పెరమనెంటుసిబ్బందిని న్యాయముగా సెంట్రల బ్యాంకుల యొక్క తనిఖీశాఖలోనికి తీసికొనవలసియుండగా, అట్టివారి హక్కులను తోసిరాజని కొత్తవారిని, తాత్కాలికముగ పనిచేయుచున్నవారిని పెరమనెంటుగా ఏబ్యాంకులలోనైనను నియమించియున్నయెడల అవిషయమును విచారించి రిపోర్టుచేయుటకు సెంట్రలు కమిటీవారిని కోరడమైనది.

కేంద్రభూమి తణఖాభూమి బ్యాంకుకు ప్రభుత్వ కార్యదర్శి

9 కేంద్రభూమి తణఖా బ్యాంకులో దొరతనమువారి ఉద్యోగిని కార్యదర్శిగా నియమించుటను గర్హించుచు తిరిగి పెనుకటి పద్ధతినే అమలులో పెట్టవలసినదిగా యీ సభవారు కోరుచున్నారు.

10. అనధికార సహకారసంస్థలలో ప్రభుత్వేతర ఉద్యోగుల స్థానములలో ప్రభుత్వ ఉద్యోగులను నియమించుట యీ సభవారు తీవ్రముగాఖండించుచున్నారు.

11. సహకార సంస్థలోని అధికారులు తమ సిబ్బందికి యీక్రింది సౌకర్యములు సంగవలసినదిగా యీసభవారు కోరుచున్నారు. (అ) సిబ్బందికి నెలకు 40-2/8-75 రూపాయల జీతమున్ను, తనిఖీసిబ్బందివారికి 15 రూపాయల భత్యమున్ను, (ఆ) అనారోగ్యముగానుండి నెలవుతీసికొనినప్పుడాజీతముపూర్తిగానిచ్చుటకున్ను, (ఇ) ప్రావిడెంటు ఫండు కాక ఉద్యోగానంతరము కొంత పెన్షను యివ్వవలసినదనియు (ఈ) ఆర్థిక మాంద్యదినములలో తగ్గించిన జీతములను తిరిగి యిప్పించమనియు, ఆరోజులలో ఖర్చు తగ్గుటకుగాను చేసిన యితర మార్పులను రద్దుచేసి పూర్వపు స్కేలులు యిప్పించమనియు సభవారు కోరిరి.

12. సంచార సహకార పొరశాలలో స్థాపించినప్పుడు దొరతనమువారిచ్చిన ఉత్తరువునకు వ్యతిరేకముగా యీ పాఠశాలలో పనిచేయు ఉపాధ్యాయుల వుద్యోగకాలము ప్రతి మూడునెలల కాలమునకు విరమింపజేయుటయు, బదిలీచేయునప్పుడు భత్యము, ప్రయాణఖర్చులు యివ్వకుండుటయు చాల అక్రమమని యీసభవారు అభిప్రాయపడుచు యీక్రమమును తొలగించమని రాష్ట్రీయ సహకారయూనియను వారిని యీ సభవారు కోరుచున్నారు.

(13) సహకార సంస్థలలోని సిబ్బందికి ప్రతి సహకార సంవత్సరానంతరమున కనీసము ఒకనెల జీతమైను బోనసుగా యిప్పించవలసినదనియు, అట్టి మొత్తమును కేంద్ర బ్యాంకులలో డిపాజిట్టుగా పెంచి ఉద్యోగానంతరమునగాని అకాల మరణానంతరమున గాని యిప్పించవలసినదిగా యీ సభవారు అధికారులను కోరుచున్నారు.

(14) కేంద్ర ప్రభుత్వమువారు పంచాయితీదారుల బోధనా తరగతులకుగాను యిచ్చువిరాళము నుండి ఆయా సెంట్రలు బ్యాంకుల ప్రధానసంఘముల సలహా ననుసరించి ప్రత్యేక సిబ్బందిని వేతనముపై నియమించి సహకార విద్యాప్రచారము జరుపవలసినదిగా యీసభవారు రాష్ట్రీ సహకారయూనియను వారిని కోరుచున్నారు.

(15) కేంద్ర బ్యాంకులు తనిఖీనిధిని జనరలు ఫండ్సుకుచేర్చి తనిఖీకి ఏర్పాటు చేసిన సిబ్బందికి కూడ జనరలు ఫండ్సునుండియే జీతములనివ్వవలసినదని యీ సభవారు కోరుచున్నారు.

(16) ప్రభుత్వేతర రాష్ట్రీయ సహకార ఉద్యోగుల ప్రథమ సమావేశమును సమకూర్చి సందులకు శ్రీయుత అంకరాజు శంకరరావుగారు, తగిన విధమున సత్కరించినందులకు ఆహ్వానసంఘమువారిని యీ సభవారు అభినందించుచున్నారు

అగ్రతులగు గౌరవనీయులగు వేమవరపురామదాసు పంతులుగారు ఆంత్యోపన్యాసము తరువాత ఆహ్వానసంఘాధ్యక్షులగు శ్రీయుత అంకరాజు శంకరావుగారు ఎల్లరకు వందనము లర్పించి

"గాంధిమహాత్ముని కర్మకౌశలము నిరుపమానము"

ఆత్మశక్తులు సన్నగిల్లుట : మానసికశక్తులు వృద్ధియగుట

ప్రస్తుతవిద్యావిధానమునందలి లోపములు

ఈ లోపమును తీర్చుటే న్యూ ఎడ్యుకేషన్ ఫెల్లోషిప్పువారి ఆశయము

కలకత్తామహాసభకు రవీంద్రకవిచంద్రుని సందేశము

కలకత్తా, డిసెంబరు 29:—

నూతన విద్యావిధాన ప్రోత్సాహక సమితి (న్యూఎడ్యుకేషను ఫెల్లోషిప్) మహాసభ నేడు సెనేటుహాలులో అఖిలభారత విద్యావిషయిక మహాసభవారి యాజమాన్యమున సమావేశమయ్యెను. న్యాయమూర్తి సి. సి. బిశ్వాస్‌గారు అధ్యక్షత వహించుచు ఈకాలపువిద్యావిధానము మానవుని సర్వశక్తులను అభివృద్ధి చేయజాలక పోయెనని చెప్పెను. అదిమానసిక శక్తులను అభివృద్ధిచేయుచుండెను గాని ఆత్మశక్తులను వృద్ధి చేయకుండెనని ఆయనచెప్పెను. ఈలోపమును నూతన విద్యావిధానము తొలగింపజాలుచుండెను. మానవుని సర్వశక్తులను అభివృద్ధిచేయు విద్యావిధానము యొక్క లక్ష్యమని నూతన విద్యావిధాన ప్రోత్సాహకులు తలచుచుండిరి. అని ఆయన చెప్పెను.

న్యూఎడ్యుకేషను ఫెల్లోషిప్ డెలిగేషనునాయకుడగు జిలయాస్‌గారు ఉపన్యసించుచు తమ సమితి మహాయుద్ధసమయమున సర్వప్రతికూలత్వాహమ్, నివారప్రబలియున్న సమయమున 1915 సం॥లో స్థాపింపబడెనియు. ఇప్పుడు ప్రపంచమంతట సమితియొడల అభిమానము కలవారుండిరనియు చెప్పెను.

బెంగాలునందలి విద్యాశాఖాధికారియగు జే. బాటంపేగారు ప్రతినిధుల నాహ్వానించిరి

సి. ఆర్. రెడ్డిగారి అహ్వానము

అఖిలభారత విద్యావిషయిక మహాసభాధ్యక్షుడగు శ్రీయుత కట్టమంచి రామలింగారెడ్డిగారు విదేశములనుండియు, భారతదేశమునందలి వివిధరాష్ట్రములనుండియు విచ్చేసిన ఆచార్యవిద్యార్థులను, పండిత వర్యులను అభ్యర్థించుచు ఏరోపాఖండమునందలి విద్యాసమస్యకంటె భారతదేశమునందలి సమస్య చాల క్లిష్టమైనదని చెప్పెను. భారతదేశపరిస్థితులకు తగినవి యేదని విద్యాబోధనా పద్ధతులయందు శ్రద్ధ కలవారు యిటీవల విచారించుచుండిరని ఆయన చెప్పెను. ఈ పందర్భమున శాంతి నికేతనము లోరవీంద్రనాథ ఠాగూరును, పర్ ఆస్టోమ్ ఖర్జీగారును చేసినపనిని గూర్చి రెడ్డిగారు వివరించి పాశ్చాత్యులనుండి నేర్చుకొనుటకు మేము ఆసక్తి కలిగియున్నాము వినను అట్లు నేర్చుకొన్నదానిని మా సాంఘిక, రాజకీయ, దేశపరిస్థితులకు అనుకూలమగునట్లు చేయ ప్రయత్నించు చున్నాము అని ఆయన చెప్పెను.

భారతవీరుల ప్రశంస

భారతదేశములో తాము పర్యటనము చేయుచుండినప్పుడు తమకు గలిగిన అనుభవములను జిల్లియాకస్‌గారు వివరించుచు, ఈ దేశమున విద్యాబోధనా పద్ధతులలో నారిలేరిన మహాశయులు కొందరు తమ కగపడియుండగా అనర్థహేతువులుకూడ తమకు కనబడెనని చెప్పె. తమకు చిరపరిచితులైయుండిన కొందరు వ్యతిరేకముగా వారి దేశములోనే చాలమంది అరోపించుచుండిరని ఆయన చెప్పెను భారతదేశమునందలి విద్యావిధానములో లోపములనుగురించి ప్రస్తావించుచు జిల్లియాకస్‌గారిట్లు చెప్పిరి:—

మానవకోటి నినాశము చేయుటకుంకించుచున్న దేశాభిమానము మీకు లేకపోవుట అదృష్టమే. ప్రపంచమంతట నేను ప్రసిద్ధికెక్కిన భారతీయులు ముగ్గురు కలరు. వారిలో నొకడు మహాకవి మరియొకడు మహాశ్రుడు, మూడవ యతడు రాజకీయవేత్త. వీరిలో ఐరోపాఖండమునందు సుపరిచితులైన మొదటి యిరువురను తమతోడి మానవుల కష్టములను జూచి సహింపలేక వేడిక్రక్కు కన్నీళ్లను కార్చుచున్నారు.

కెంటులో విద్యాశాఖాధికారియు, జనీవాలో బోలెట్ ప్రొఫెసరునగు సాల్టర్ జేవిస్‌గారు సభలోనుపన్యసించిరి. (ఆ. ప్రె. స్పె.)

రవీంద్ర కవిచంద్రుని సందేశము

కలకత్తా, డిసెంబరు 29:—

న్యాయమూర్తి సి. సి. బిశ్వాస్‌గారి అధ్యక్షతక్రింద నేడు సమావేశమైన న్యూ ఎడ్యుకేషన్ ఫెల్లోషిప్ మహాసభవారికి మహాకవి రవీంద్రనాథ ఠాగూరుగారు ఈ క్రింది సందేశమంపియున్నారు:—

ఆరోగ్యము బాగుగా లేకపోవుటవలన ఉద్దండ పండితుల తోడనూ, ఆచార్యులతోడనూ కూడిన ఈ మహాసభకు నేను వచ్చు భాగ్యము కలుగక పోయినను, ఖండాంతరముల నుండి యేతెంచిన యతిథులచే సత్యంతి శోభ గాంచిన సభకు మిమ్ము నాహ్వానించు చున్నాను. ఈ సభ నిజముగా నంతర్జాతీయ సభ యని తెలిసికొనుట నాకు పంతిసమసుమన్నది. విశ్వాసమయమున ప్రతిదేశములోను ప్రత్యేక సమస్యలుండుట సహజమేయైనను నిజమైన విద్య, గొప్పకళ లన్నిటికలె మాన వాభివృద్ధికి అవసరములు సిద్ధాంతముల నాధారము చేసికొనియుండవలెను. విద్యాబోధ ఒక కలితికళ యైయున్నది. వివిధ విద్యా విధానములకు సంబంధించిన విషయములను చర్చించుట చేత ఈ కళకు సంబంధించిన సమస్యలు పరిష్కారము కావు. బాలురకు ఉత్సాహము కలిగించి, జ్ఞాన పిపాస కలిగించుట యెట్లని విచారించ వలెను. బాలురకు యిట్టి ఉత్సాహము కలిగించు వాడు మానవు డైనప్పుడు ఆచార్యునియందు మూర్తీభవించియుండును ఆచార్యు డల్పుడైనప్పుడు క్రొత్త విషయములను నేర్చుకొనుటకు ఆసక్తి లేకయుండవలెను. తాను నిరంతరము కష్టపడి నేర్చుకొని జ్ఞానమును యితరులకు ప్రసాదించుట కతడు సంసిద్ధుడై యుండవలెను జ్ఞాన పిపాస లేక, క్రొత్త విషయములను నేర్చుకొనుటకు ఆసక్తి లేక తాను పుట్టడో నేర్చుకొనియున్న పాఠములను బాలురకు యేరవు పట్టువారు గ్రామఫోను రికార్డులవంటి వారగుదురు. తాను పుట్టడో నేర్చుకున్నమాటలతో బాలుర మనస్సులను వారు నింపి మనస్సులను అలసట, భారము కలుగజేయుదురు గాని మనస్సులను వారుపోషించి, అభివృద్ధి చేయరు. ఉపాధ్యాయులు విద్యార్థులకు నచ్చిన మిత్రులై యుండవలెను. తాము బోధించు కాలమున తమ మానసములు యితరుల మనస్సంచలము యొడల పాన భూతి కలిగియుండవలెను. తాను క్రొత్త విషయములను యెంతి ఎంతోమంచిగా నతడు నేర్చుకొనునో అంత పంతోషముగా నే అతడు తమ శిష్యులకు క్రొత్త విషయములను నేర్పవలెను. ఇట్టి ఉత్సాహము ఉపాధ్యాయులకు లేకపోయినచో, బాలురకు తోడ్పడుటకు బదులు వారు దూరము నుండి బడితెకట్ట చూపించుచో నట్టివారు ఉపాధ్యాయ వృత్తికి తగరనియు, మరే వృత్తియైనను చూచుకొన దగుదురనియు వారికి చెప్పవలెను విద్యార్థుల యెడల నిష్కపటమగు అభిమానము, గౌరవము, సానుభూతి యున్నప్పుడే విద్యా ప్రచారము వీలగును.

ప్రకృతి ఉపాసనము

బాలురకు ఉత్సాహము ఆచార్యుల నుండి కలుగవలెనని చెప్పియుంటిని. ఈ ఉత్సాహము ప్రకృతి నుండి గూడ రాగలదు ఫల పుష్పప్రతాభరితములగు వృక్షములను, ఈవృక్షములపై కిలకిలారావాలకుంతిసంతానములను, నీలాకాశమును, సూర్యచంద్రతారకల ప్రభావుంజమును, పుణ్యదు మానవుని కానందము గొల్పును. ఇట్టి రమణీయమగు ప్రదేశములలో పాఠశాలలున్నచో బాలురు ప్రకృతి నుపాసించి యెంతెయో ఆనందము బడసి నగలుగుదురు. నా చిన్నప్పుడు పాఠశాలలో ఆచార్యుని సానుభూతి తోడ్పాటు ని, ప్రకృతి గామణీయకముగాని లేకపోవుట నాకెంతయు కష్టకారణమయ్యెనని నేను మరువజాలను. ఇట్టి పరిణామములు అవసరమనువిషయము నే బాలురు మరచుస్థితి యేర్పడినది. మనశ్శక్తులను వృద్ధి చేయుట కవసరము తాము తలచిన యేవో కొన్ని పాఠములను వారు పిల్లలకు నేర్పుచున్నారు మన యాత్రాస్థలము లన్నియు ప్రకృతి రామణీయకము చే నలంకరించుచున్న ప్రదేశములలో నేర్పరుపబడియున్నచో అట్టులే మన పాఠశాలలుగూడ నేర్పరుపబడవలెను. ఇట్టి పరిణామములో పాఠశాల లేర్పడి బాలుల మనశ్శక్తులు, హృదయము, కళ్లు శక్తులు అభివృద్ధి చేయబడవలెను. మనస్సును ఒక వృక్షమునకు పోల్చెదను. ఈ వృక్షమును కొట్టి కేసినచో ధరగల కొయ్యను మనము అనుకొనవీలగును. ఇట్టి వెలగల కొయ్యకయి మనము వృక్షమును పెంచక దాని పువ్వులకొరకు, దానికాయల కొరకు దాని లలలకొరకు పెంచినచో నెంతయానందము కలుగును?

నిజమైన విద్యావసరమనునది మరియొకటి కలదు. ప్రజల మానసిక ప్రవృత్తులకు తగిన విద్యావిధానము యేర్పడు టవసరము. ఒక శతాబ్దమునుండియు యిట్టి విద్యనేర్పు అవకాశము మనకు లేకపోయెను. అల్లా ఆర్డ్గాను యేర్పరిచితిమని మనప్రభుత్వము డంబములు కొట్టుచుగాని మన మానసిక ప్రవృత్తుల కనువగువిద్య లేకపోవుటవలన కలిగినష్టము దీనివలన తీరునదిగాదు. పూర్వకాలమున అందరికిని ఒకరకమైన విజ్ఞానము లభించుచుండెడిది అక్కడక్కడ కొన్ని విశ్వవిద్యాలయము లేర్పడి, అక్కడినుండి పజలందరికి విజ్ఞానము ప్రచారపజేయబడుచుండెను. హృదయకోశము నందువలె నీవిశ్వవిద్యాపీఠములయందు అందరకు అనుభవనీయము విజ్ఞానము ప్రసరింపజేయబడుచుండెను. ఆప్రదేశములలో చేరిన పండితులను ఆచార్యులను ఆవిజ్ఞానము కలుషితము కాకుండ చూచుచుండిరి వారు సంఘమునకై బాధ్యతవహించు తమవిజ్ఞానమును నేర్పుకొనవచ్చిన శిష్యులకు ఉచితముగా నేర్పుచుండిరి. నేడో, మనవిశ్వవిద్యాలయములు నిరక్షరాస్యతయను ఊసరక్షేత్రమునధ్యమున నేర్పడిన చిన్న జలాశయములవంటివి. దానిలో జ్ఞానము విదేశభాషలలో నేర్పబడుచుండుటచే కొలదిమందికి మాత్రమే యివి యుపకరించుచున్నవి ఇట్టి విద్యావిధానము అసార్థదాయకముగా నున్నది. మనలోపమెలను జూచి విదేశవిద్యార్థులు నవ్వుచుందురుగాని ఈ లోపములకు తమ బాధ్యతను వారు మరచుచున్నారు.

పరిసరముల ప్రభావము

సంఘము నందలి పగస్థితులు పిల్లల మనస్సులపై గొప్ప ప్రభావము కలవిగా నున్నవనియూ మనము మరువరాదు. సంఘము హీనస్థితిలో నున్న యెడల బాలురు తమ చుట్టు ప్రక్కల నున్నవారి యవగుణములను చూచి నేర్చుకొందురు. సంఘము ఉన్నతి స్థితియందుండి, సంఘము నందలి వారి అభిరుచులు గొప్పవిగా నున్నచో బాలురు గొప్పవారగుటకు అవకాశము కలదు. విద్యార్థులు సవినయులును, శాస్త్రవిముఖులునైయుండి, వారి యూహ్యము చెడిపోవచోన బాలురమనస్సులను కలిషితము లొనరించుచు పుండరపిడి ఉత్తేజకభక్తి యయి, క్రూరహింసగొప్పయనియు సంఘము భావించుచున్నచో వారు విద్యాబోధనార్థులకు సంగుడుకిలుగు రి ప్రయత్నము నిరర్థకములు కాక తప్పదు

విద్యావిధానము ఫలప్రదము కావలసినచో పట్టి స్థితి తులబడరమో పైన వివరించితిని ఈ దేశమునకు సంబంధించిన సమస్యల విషయమై యనేకపారులు వారి అభిప్రాయము తెలిసియుంటిని మీరింగువిషయమై చేయునిర్ణయము నేను శ్రద్ధగా వినదలచెదను. పరిస్థితియైన తగువాటి మీరు యీ అక్షమమునకు వచ్చుచోపైన నేను ప్రతిపాదించిన సిద్ధాంతములను ఉదరిస॥లో నెట్లు తులనేయు నేను ప్రయత్నించుచుంటినో మీరు గ్రహింపగలరు. మనస్సును, ఆత్మను వికసింపజేయుటకు తగిన అవకాశములుండవలెను

మహాత్ముని ప్రశంస

జనసామాన్యపు యొక్క విద్యనుగూర్చి గాంధి మహాత్ముడు శ్రద్ధవహించుచున్నాడు. గనుక ఆయనలో మంచి ఫలితములు కనపడగలవని నమ్మకమున్నది. ఇదివరకే విద్యావిషయమును గూర్చి చాల శ్రద్ధవహించుచున్నాడు విద్యావిధానము స్వయంపోషకమగునా కాదా యను విషయమై తీవ్ర దోషారోపణ బయలుదేరినది. మీరుగూడ ఈ చర్చలోనికి దిగకపూర్వము మీకు ఒక విషయము మనవిచేతును గాంధిమహాత్ముని కర్మకౌశలము నిరుపమానము అనగా, ఆయన ప్రతిపాదించు సిద్ధాంతములకంటె ఆయన ఆచరణయందు మాపునకు అనేకట్లు యెక్కువగా నుండును. కొగితి మీద మాడగా బాలుర స్వశక్తులను వృద్ధి పరచుటకు బదులు ద్రవ్యార్జనమే మహాత్ముడు ప్రధానలక్ష్యముగా పెట్టుకొనినట్లు సబబగును ద్రవ్యము సంపాదించి చదువుకొన గలయే కొంతి మందియో తప్పతిక్కిన వారందరు నేమో ఒకవృత్తి చేపట్టి జీవయాత్ర గడుపవలసి వారగుదురని కాగితముపై వ్రాసిన దూరనపుడు మీకు సబబగును ఇప్పుడిది కూడలేదు ఇప్పటి స్థితిలోపై గాంధిమహాత్ముడు యేర్పరచినది జన సామాన్యమునకు చాల బాధాదాయకమును, అత్యుత్తరమైన స్త్రీకులుగూడ జీవితకు స్వయముగాను, ధనవంతులకు విశేషముగాను విద్య ప్రసాదింపబడుచు వారు పట్టుగానే యున్నది పిల్లలు ఆటలకు తక్కువ ప్రాముఖ్యము, పిల్లలు పనిలో ఆభిరుచి వ్యక్తపరుచుకొనుట ప్రాముఖ్యము యిచ్చిన విద్యావిధానమును నేను అంగీకరించజాలను ఈ లోపములు [illegible] ప్రేమ దానిని ఆచరించి చూచుటకు [illegible] కొప్పగల్గు యోగి యగు వరకు తెలియు లను.

(సు. బ్రే)

జిన్నా వైఖరిని ఖండించుట

కాంగ్రెసునెడల భక్తి, సాంఘిక నియోజకములపట్ల విముఖత

భారత క్రైస్తవ సమావేశము

కలకత్తా, డిసెంబరు 29:—

అఖిలభారత, భారత క్రైస్తవ సమావేశమున కధ్యక్షతవహించిన శ్రీమతి కస్వరాణి మహారాజనింగుగారు, ప్రజాసామాన్య సమద్ధరణ కార్యక్రమమును శక్తివంచనలేకుండ కొనసాగించుచు దేశమునకు చాలసేలు చేయుచున్న కాంగ్రెసుమంత్రుల నభినందించిరి. ఏసంఘమునకైనను తమసంఘముకన్న దేశమే ముఖ్యమనియు, తమసంఘమునకు సేవచేయుటకన్నగూడ దేశమునకు సేవచేయు ప్రధానమనియు భావింపవలెనని ఎరిగించిరి భారతక్రైస్తవసంఘము తమసంఘమునకు ప్రత్యేకహక్కులు రక్షణలు కావలెనని తమవులాడుటలేదని చాటిరి

సంసంఘాభివృద్ధికిమార్గము దేశసేవయే

విరమించుచున్న అధ్యక్షులగు, బి పి హెచ్ ఎల్ గారు తమసంఘము అభివృద్ధియగుటకు మార్గము ఇతరసంఘముల ప్రజల సానుభూతి సంపాదించుటేనని చెప్పుచు, దేశమునకై త్యాగముసేవ చేయుని సంఘమునకు పలుకుబడిగాని వృద్ధిగాని యుండదనిరి

కాంగ్రెసుతో సహకారముకు సిద్ధము

సన్మానసంఘాధ్యక్షులగు ఎస్ సి. ముఖర్జీగారు కాంగ్రెసు మంత్రులతో భారతక్రైస్తవులు సంపూర్ణముగ సహకారము సలుపగలరనిరి. తాము దేశపుత్రులనుభావము భారతక్రైస్తవులలో మూర్తీభవించి యున్నదనియు ఏది అట్టిట్టయినను పరతమసంఘము వారభివృద్ధియైనచాలనునుభావము వారికలోపము నలేదనియు తెలిపిరి తమసంఘమునకు ప్రత్యేకహక్కులు రక్షణ కావలెనని ఆందోళన జరుపు లేదనిరి.

సాంఘికపరిష్కారమునకు ప్రతికూలతరము

ఇంకను ఇట్లు చెప్పిరి: "క్రొత్తరాజ్యాంగచట్టములో కెల్ల ఎక్కువగా అపయశమునకు తావలమైనభాగము సాంఘికనియోజకముల నేర్పాటు చేసిన సాంఘికపరిష్కారము ఉపసంఘపు అభ్యర్థులను ఆసంఘమువారే ఎన్నుకొనునట్టి ఏర్పాటు చేయుట మూలమున ఒకసంఘమునుండి ఒక సంఘమును వేరుచేయుట కీపరిష్కారము బాగా వినియోగపడినది. ఏసంఘపు అభ్యర్థులనైనను, ఆసంఘమువారే గాక మిగిలిన సంఘములవారును కలిసి ఎన్నుకొనుట సమష్టి యోగకపు ఏర్పాటే ఉండవలెను. అట్లు సమష్టిగా ఎన్నుకొను బాధ్యతమూలదేశములో వివిధసంఘముల మధ్య ఐకమత్యము కుదురుట కవకాశ ముండునని కాంగ్రెసు చెప్పుచున్న హితవాక్యము మా కెల్లవిధుల అంగీకారమే. సాంఘిక నియోజకములను, మేము కోరనేలేము. వద్దన్నను సాంఘిక పరిష్కారము మూలమున వాటిని మామెడకు చుట్టి. మే మీ సాంఘిక పరిష్కారమునకు ప్రతికూలము. అది నిర్దుష్టమైనదని ఆందోళన చేయుటతో కాంగ్రెసుతోడ్పడెదము.

జిన్నాగారి వైఖరి

ముస్లిం అభ్యర్థులను ముస్లిములే ఎన్నుకొనుట ముస్లిములకు లాభకరమని భావించి సాంఘిక నియోజకపద్ధతి ఉండవలెనని జిన్నాగారు పట్టుదల మానక సాంఘిక పరిష్కారమును సంస్తుతించుటవలన దేశమునకు తీరని అపకారము చేయుచున్నారు

రాజకీయ పార్టీ లేగాని సాంఘికపార్టీ లుండరాదు

ముస్లిములు ఒక పార్టీ, క్రైస్తవులు లాగ పార్టీ ఈ విధముగా ఒకొక్కపక్షము పార్టీగా ఏర్పడి మా కెక్కువ హక్కులు కావలెనంటే మా కెక్కువ హక్కులు కావలెనని పోట్లాడుట, దేశైక్యానికు భంగకరము కావున రాజకీయాభిప్రాయములలో భేదములనుబట్టి పక్షము లేర్పడవలెను, అనగా ఒక విధమగు రాజకీయాభిప్రాయము గలవారు ముస్లిములయినా హిందువులయినా క్రైస్తవులయినా ఇతరులయినా ఒకపక్షము మరియొకవిధమగు రాజకీయాభిప్రాయము గల ముస్లిములు హిందువులు క్రైస్తవులు ఇతరులు కలిసి ఒకపక్షముగాను ఈ రీతిగా పక్షము లేర్పడవలెను, అని జవహర్‌లాల్ నెహ్రూగారు సాంఘికక హములు సంతి మొందించుటకు చేయుచున్న హితబోధను భారతక్రైస్తవులు శిరసా వహించుచున్నారు."

(అ. ప్రె స్పె.)

పంత నెహ్రూగారు

డాక్టరు ఆలంగారి కేసులో సాక్ష్యమిచ్చుట

లాహోరు, డిసెంబరు 29:—

సివిల్ మిలిటరీ గెజెటు సంపాదకుడు, యూనియనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి అలీ అహమద్ ఖాన్ దౌలత్నాగారిపై డాక్టరు మహమ్మద్ ఆలంగారు పరువు నష్టపుదావా దాఖలు చేయుచుండిరి. ఈ సందర్భమున పండిత జవహర్‌లాల్ నెహ్రూగారిని సాక్షిగా తీసుకొనిరి. అందుచే పండిత నెహ్రూగారు పెషావరునకు వెళ్లేదారిలో లాహోరులో మకాము చేయుదురని తెలియుచున్నది. (అ. ప్రె)

సింధులో కాంగ్రెసు మంత్రివర్గము

"నాల్గు నెలలలో ఏర్పడగలదు"

భుల్లాభాయిగారి పరతులు

కరాచీ, డిసెంబరు 29:—

నేడు సుక్కూరులో జరిగిన బహిరంగసభలో భూలాభాయి దేశాయిగారుపన్యసించిరి సభకు చాలమంది వచ్చిరి.

"హిందువులును ముస్లిములును కాంగ్రెసులో చేరినచో సింధులోగూడ కాంగ్రెసు మంత్రివర్గము నాల్గు నెలలలో యేర్పడగలదు. ఇపుడు మతి దురభిమానముగలవారు దేశమునకు చాలహానిని కలిగించుచున్నారు. ఇపుడు అసెంబ్లీలో నున్నవారిలో కాంగ్రెసులో చేరనివారు దరుదుగ నుండుటచే కాంగ్రెసులో చేరగోరెదను

"అని భూలాభాయిగారు నుడివిరి భూలాభాయిగారు ముంబాయిలోనో మాటి కరాచీ వెళ్లిరి. (అ. ప్రె.)

"నిర్బంధోచిత ప్రాథమిక విద్య

అ. భా. క్రీసమావేశ తీర్మానము

బాగపూరు, డిసెం 29:—

అఖిలభారత క్రీసమావేశములో సంయుక్తరాష్ట్రమంత్రి యగు విజయలక్ష్మి పండిట్‌గారు నిర్బంధోచిత ప్రాథమికవిద్యను దేశములో వెంటనే ప్రవేశపెట్టవలెనని అంగ్లో ఇండియన్ పొందిన ఉపాధ్యాయులనెక్కువమందిని తయారుచేయవలెనియు ఇట్లు తయారుచేయుటలో క్రీలనే ఎక్కువమందిని తయారుచేయవలెనియు, తీర్మానమును ప్రతిపాదించిరి. "ఇట్టి తీర్మానముల నిదివర కెన్నిమార్లు చేసినను, ఇందుకు వలయు డబ్బెక్కడనుండి వచ్చు నను భీతి నే, ప్రభుత్వము తీర్మానమును కార్యరూపమున పెట్టలేదు. సర్వజనప్రాథమికవిద్యను నిర్బంధవిధానముప్రకారము ఏర్పాటుచేయుటకు 7 వర్షములలో ప్రభుత్వమువారుంచిన కాంగ్రెసుమంత్రివర్గములు యోచించియున్నవి గనుక, ఈసమయమున మన మీ తీర్మానము చేయుటలో విలంబయుండును ప్రతి బాలునికి బాలికకు మొదటి ఐదుక్లాసులవిద్య అనగా (ప్రాథమికవిద్య నెబడియుటకు హక్కు [illegible] శిక్షణ కుండవలెను." అని తీర్మానవ్యతిరేకతను రూపించుచు విజయలక్ష్మిపండిట్‌గారు ఉపన్యసించిరి. శ్రీమతి బిల్లిమోరియాగారు, తీర్మానమును బలపరుచుచు ఇండియాలో ప్రజలు వీరుగారు గనుక, ప్రజల ఉత్సాహమున నిర్బంధోచిత ప్రాథమికవిద్యా విధానమునకు రాజాజ్ఞనియు, ప్రభుత్వమునులే ఇందుకు మనుకొనవలెనియు, నోక్కి చెప్పిరి

జబ్బల్పూరుప్రతినిధియగు శ్రీమతి అహ్మద్, తిరువాంకూరుప్రతినిధియగు శ్రీమతి భూవిమతి అమ్మ, పంజాబు ప్రతినిధియగు శ్రీమతి తప్పర్‌గార్లు తీర్మానమును బలపరిచిరి. తీర్మాన మేకగ్రీవముగా ఆమోదింపబడెను. (యు. ప్రె.)

పిడికెడుమట్టికి తగాదా

ఇద్దరు గాయపడుట

లక్నో, డిసెంబరు 29:

లక్నో రోడ్డున నేటిమధ్యాహ్నము తంతి శాఖవారు నేలను త్రవ్వుచుండిరి భూమిలోపల తంతిగొలనుంచుటకు కూలీ పనిచేయుచుండిరి త్రవ్వి రోడ్డుపై పోసినమట్టి గృహకృత్యములకు పనికివచ్చునదిగా ఉండెను. ఆ మట్టిని ఎవరు తీసుకొనకుండా కార్మికులు కనిపెట్టియుండిరి మహమ్మదీయ బాలుడొకడు పంచమునకు పిడికెడుమట్టిని తీసుకొనెను, కార్మికులలో ఒకడు బాలుని తిట్లపై కొట్టెను. అంతట పలువురు మహమ్మదీయులు వచ్చి కార్మికులతో కలహించిరి. కలహమున ఇద్దరు గాయపడిరి కార్మికులలో ఒకనికి బలమైన గాయములు తగిలెను. పోలీసువారు వచ్చి శాంతిపరచిరి.

(అ. ప్రె స్పె)

ఆంధ్రదేశ తాటిబెల్లపు పారిశ్రామిక కూలీ సంఘసభ

ఆణుకువందు జనవరి 4వ తేది మంగళవారం మధ్యాహ్నం 12 గంటలకు సర్వసభ్యసమావేశమును.

అధ్యక్షులు:— శ్రీ డాక్టరు భోగరాజు పట్టాభిసీతారామయ్యపంతులుగారు.

సభాప్రయోజకులు: మద్రాసు ప్రభుత్వ కార్మిక పారిశ్రామిక శాఖామంత్రిగారగు గౌరవనీయులు వి. వి. గిరిగారు.

ముళ్ళపూడి తిమ్మనాజు,
ఆహ్వానసంఘాధ్యక్షులు.

ఆసభలో మద్రాసుప్రభుత్వ యక్సైజుశాఖామంత్రి గౌరవనీయ వి. వి. మునుస్వామిపిళ్లైగారికి మద్రాసు ప్రభుత్వ కార్మిక మంత్రిగా నున్న గౌరవనీయ వి. వి. గిరిగారికి "మెమోరాండములు" సమర్పించబడును.

సర్ చిమనలాల్‌గారు

సృష్టిలో కెల్ల నుత్తములు

శ్రీనివాసశాస్త్రిగారి కవనము

కలకత్తా, డిశంబరు 29:—

మిశవాద ఘడలేమనుయొక్క పమావేశము నేడు మధ్యాహ్నము చిమన్‌లాల్ సెతల్వాడుగారి అధ్యక్షతన ప్రారంభమయ్యెను. అంతకుముందు పమావేశాధ్యక్షులుగా సెతల్వాడుగారినిసూచించుచు రైటు ఆనరబుల్ శ్రీనివాసశాస్త్రిగారు వారి నిట్లు ప్రశంసించిరి.—

"ఆసనపరమైన చీలలు మగలలేకుండ ఎక్కువ భాగా పనిచేయుయాత్రముతో సెతల్వాడుగారిని పోల్చవచ్చును. ఏడాబులు దర్పములు లేకుండ అగణ్యమగు మానవసేవ చేయుగల యీ మానవుని భగవంతుడు చాల కష్టపడి సృష్టిచేసెను. సాటిలేని పని తమదను గనబరచెను."

సి. వై. చింతామణిగారును, వారే అధ్యక్షులుగ నుండవలెనని బలపరిచిరి.

బ్యాండు మేళములతో సెతల్వాడ్‌గారు సభానివేదికపై కెక్కింపబడిరి.

పమావేశమునకు వచ్చిన వారిలో ముఖ్యులు) ఎ. డి. శ్రాఫ్, ఆర్. పి పరంజపే, హెచ్. జి. ఘుర్‌పురే, కుంజ్రూ, సి బి. రామరావు, కె. సి. నియోగి, ఎ. ఎస్. సాస్త్రి, జె. ఆర్. జెవర్జీగార్లు గలరు. (అ. ప్రె. సె.

హిందూస్థాని సంక్షిప్తలేఖనము

జనవరి 10 తేది వార్ధాలో ప్రచారకుల సభ జరుగుట

వార్ధ, డిసెంబరు 29 —

అఖిలభారత హిందీ ప్రచార సమితి జాయింటు సెక్రటరి వారాణసి అగర్వాలగారి క్రింది విధముగా తెలియపరచిరి:—

"భారత జాతికి హిందూస్థాని సంక్షిప్త లేఖనము అత్యావశ్యకము ఇందుకు అనుకూలించుతీర్మానమును, నిబంధనమును నిర్ణయించుటకుగాను వార్ధాలో జనవరి10 తేదీ హిందూస్థాని సంక్షిప్త లేఖనము నేర్చిన ప్రముఖ పమావేశము ఏర్పాటు చేయవలెనని హిందీసాహిత్య సమ్మేళనము వారు నిశ్చయించిరి పమావేశమునకు నేటు జమ్‌లాల్ బజాజిగారు అధ్యక్షత వహించెదరు ఆహ్వానింపబడినవారికి మాత్రమే పమావేశమున స్థానము మొసంగెదరు. (యు. ప్రె)

ఇండియన్ సెన్సుకాంగ్రెసు ప్రతినిధులు

కలకత్తాచేరుట

కలకత్తా, డిశంబరు 29:—

కలకత్తాలో జరగనున్న ఇండియన్ సెన్సుకాంగ్రెసు రజతోత్సవ నకు విదేశములనుండి వచ్చిన ప్రతినిధులు 100 నుండికి పైగా ప్రత్యేక రైలుబండిలో నేటిమధ్యాహ్నము కలకత్తాచేరిరి. కొన్నింటిలనేవు కలకత్తాలో ఉన్నతర్వాతడార్జిలింగు వెళ్లిరి. సియాల్దాసేమన్ దగ్గర ఆహ్వానసంఘమువారు ప్రతినిధులకుఘనముగ స్వాగత మొసంగిరి.

ఇంగ్లాండు ప్రతినిధుల నాయకుడగు పర్ జేమ్సు జేమ్సుగారు అపోసిమే పిడుప్రెస్ విలేఖరితోటి సంభాషణ సందర్భమున భారతదేశపర్యటనమునుగూర్చి ముచ్చటించిరి వీరు కాశీ, ఆగ్రా, అజంతా మున్నగు ప్రాంతములను సందర్శించిరి. ఇందలి ప్రకృతిశోభ, కళాసౌపుణ్యత వీరికి నచ్చినది. కాశీలోని గంగానదితీరము వీరికి కన్నుల పండుగగా ఉండెను. తాజమహలువలో ప్రతినిధులకు నచ్చినచో వీరు పగటిపూట, రాత్రివెన్నెలలోను, చీకటిలోగూడ ఈ భవనమును చూచిరి (అ. ప్రె. స్పె)

షాహీద్‌గంజి సత్యాగ్రహము

యూరేగింపులో కలహము

లాహోరు, డిశంబరు 29:—

షాహీద్‌గంజి సత్యాగ్రహము సందర్భమున నేడు 5 గురు అహరార్ వాలంటీర్లు యూరేగింపు బయలుదేరి. వీరు కాళ్లకి బజాయుండా వచ్చుచుండగా మహమ్మదీయుడొకడు అహరార్ వాలంటీర్ల చర్యను ఖండించెను. వీని ఆక్షేపణ వాలంటీర్లకు కష్టముగా తోచెను. అంతట వాలంటీర్లకు, మహమ్మదీయులకు కలహము సంభవించెను. ముగ్గురు గాయపడిరి పోలీసువారు వచ్చి, శాంతిపరచిరి. నేటి వాలంటీర్లకు యువకుడొకడు నాయకుడుగా ఉండెను. ఢిల్లీ నేటుదాటిన వెంటనే వాలంటీర్లను పోలీసువారు అరెస్టు చేసిరి. (అ. ప్రె.)

ఆంధ్రపత్రిక

1937-వ సం॥ డిశంబరు నె॥ 30 వ తే॥ గురువారము

ఆంధ్రరచయితలు

ఆంధ్రరాష్ట్రమున గల పత్రికారచయితలందు ప్రబోధము కలుగుట శుభసూచకము. పత్రికల మూలమున, తద్రచయితల మీదను భారతజాత్యాభివృద్ధి యాధారపడి యున్నదని మా నమ్మకము. ప్రధానముగ రచయితలసహకార మవసరము. వారలకు సర్వవిధ సౌకర్యములను ప్రభుత్వము వారును వారిసంస్థలును ప్రజాహిత సంస్థలును నాయకులును పత్రికాధిపతులును ఈయవలెననుటకు సందియము లేదు వీని నన్నింటిని సరిచేసుకొనుటకు వలయు ప్రబోధము ఆంధ్రరాష్ట్ర సభ్యులందులకు సంతత మగుచున్నది.

నిన్న శ్రీయుత హరిసర్వోత్తమ రావుగారి నాయకత్వమున ఆంధ్రపత్రికారచయితలు ప్రచురణశాఖా మంత్రి వద్దకు రాయబారముపోయి తమకుగల కష్టములను వివరించిరి. సాధారణముగ పత్రికాప్రచురణలోగల యిబ్బందులను వివరించిరి. రాజద్రోహపు సెక్షను ప్రయోగమును విరమింపవలెననియు, పత్రికలనుండి ధరావతుల పుచ్చుకొనుట మానవలెననియు కోరిరి. యీ విషయములు పత్రికాసంపాదకుల కుముఖ్యతమములు. జాతీయప్రభుత్వము లేర్పడినందు కీవిషయములు నాలోచించెదరని మాకు నమ్మకము కలదు.

ఒక్కవిషయము మాత్రము ముఖ్యముగ చెప్పవలసియున్నది. ఇప్పుడీ రాయబారము వెడలిన ఆంధ్రులలో ఆంగ్లపత్రికలకును, తెలుగుపత్రికలకును వ్రాయువారు కలరు. ఆంగ్లపత్రికలకు ముఖ్యముగ హిందూ, మద్రాసుమెయిలు పత్రికల ప్రతినిధులకు ఆంధ్రమంత్రి గారు ధరావతు లిచ్చు సౌకర్యములు తెలుపు పత్రికలప్రతినిధులకు లేనట్లు దెలియును. స్థానికసంస్థలును ఆంధ్ర కరపత్రికలను ప్రచురించుచున్నటు లున్నది. ఈదృష్టిలో మార్పు రావలయును. దేశము వృద్ధిలోనికి రావలెనన్న దేశభాషా పత్రికలకు ముఖ్యమును సత్యమును ధైర్యమును తెలుసుకొనవలెను. తదనుకూలముగ ప్రచురణశాఖామంత్రి గారు తగుపని జేయుటయు నవసరము. ఈ పట్టణమునే వేదైన వార్తను తెలిభోగులో చెప్పుటలో తెలుగు పత్రికను, అరనపత్రికలను మరచు కద్దు వారి దృష్టిలో హిందూ, మద్రాసు మెయిలు పత్రికలే ముఖ్యముగ గాన్పించును. చేయవలెనని చేయకపోయిన ఫలితము మానవత్వముగ గాన్పించుచున్న ప్రమాదములు నుద్ధరించవలెనని చెప్పుచు ప్రమాదములకు బోవు దేశభాషా పత్రికల కేవయమైనను మందు యీయవలెనను సంశయమును మరచుట తగుతవ్యము కాదు. పట్టణములలోనుండు ఆంగ్లవిద్యాధికులుమాత్రమే విషయములను దెలుసుకొన్న చాలు ననుకొనరాదు. అందుచేత మద్రాసులోను యితరమండలములందును దేశభాషాపత్రికల ప్రతినిధులకు అగ్రత్వ మీయకపోయినను ఆంగ్లపత్రికలతో సమానసౌకర్యములనైన నీయవలెనని కోరుచున్నాము. ప్రభుత్వమువారు అధికారులుకాకుండ సభలను సమావేశములను జరుపువారు సైతము పత్రికాప్రతినిధుల కన్నియంతము-ను ముందు దాన్ని వారికవస మగు సౌకర్యము-ను జేయవలసి యుండునని తెలుపగోరెదము.

దేశభాషల పత్రికారచయితలను నియోజన విద్యావిధాన నిర్మాణమున నుపయోగించుకొనవలెనని నిన్నటి సభ్యులలో కోరియుండిరి. ఇది కోరకయే జరుగవ సినపని. ఆరితేరిన పత్రికారచయితలకు దెలియనివిషయము లుండవు. వారికి కూలంకష పాండిత్యము లేకపోయినను ప్రపంచధోరణి తెలియును. వారి నీవిధానమున నుపయోగించుట కెట్టి యాటంకము నుండరాదు. అందువలన నిర్వ్యాపారత్వమును దొలగించుటకును దోడ్పడినవా రయ్యెదరు.

ఆంధ్రరాష్ట్రపత్రికారచయితృసంఘ మితోధికముగ పనిచేయవలయును. అది రిజిస్టర్డుసంఘము కావలయును. ఆసంఘ కార్యనిర్వాహకులు చేయుతీర్మానములకు శక్తియుండవలెను. ప్రతిమండలము నందును పత్రికారచయితృసంఘముల నిర్మింపవలయును. వానినుండి రాష్ట్రసంఘమునందు సభ్యు లుండవలయును. అందరును యేకీభావముతో నుండి పనిచేసినపుడే దేశభాషాపత్రికల గౌరవమును కాపాడగల్గెదరు. పత్రికలను పోషింపగలరు. ఈవిషయము లన్నియును గుంటూరులో ఏప్రిలులో జరుగనున్న ఆంధ్రపత్రికారచయితృమహాసభయం దాలోచించెద రని తలంచెదము.

ఆరోగ్యాభివృద్ధి

మద్రాసు ఆరోగ్యశాఖమంత్రి డా॥ రాజన్ గారు వివిధ రాష్ట్రముల ఆరోగ్యశాఖామంత్రుల విపట్టణమున సమావేశపరచిరి. ఇందుద్దేశము వైద్య, ప్రజారోగ్య విషయముల నేయేమార్గములవలంబించిన బాగుండునో అందరును కలసి యొక మార్గమును నిర్ణయించుట కనుకూలపడునో యాలోచించుట కని డాక్టరు రాజన్ గారు స్పష్టపరచిరి. ఈసమస్య లన్నిరాష్ట్రములకును ఒకటేయనియు వారు నమ్ముచున్నారు. "మనము చేయవలసినదేమి, అందుకు చట్ట మెంతవరకు ప్రతిబంధకముగ నుండును, భవిష్యత్కార్య నిర్వహణ మార్గము లేవి"యని యాలోచింపగోరిరి. ఈసమావేశమునకు కాంగ్రెసు మంత్రివర్గము లేర్పడనిరాష్ట్రముల మంత్రులు గూడ వచ్చిరి. అందువలన ఉభయత్ర నీశాఖయం దవలంబించుపద్ధతుల కలసి యాలోచించుట మంచిదని తలంచెదము. కాంగ్రెసుమంత్రుల ప్రోత్సాహమున ఆరోగ్య రక్షణాభివృద్ధివిధానము తక్కువఖర్చుతో నంతటను జరుగుటను గూర్చి యాలోచింపగలరు. ఇట్టి సమావేశము లెక్కువగ జరుగుచుండుట వలన భారతైక్యము యేర్పడుటకును దోడ్పడుగ నుండగలదని తలంచెదము. వీనికిఖర్చును కేంద్రప్రభుత్వము భరింపవలెనని మనప్రధానమంత్రిగారు చేసిన సూచనయు యుక్తముగ నున్నది.

డాక్టరు రాజనుగారి రాష్ట్రమున ప్రజలకు వైద్యసహాయము సులభముగ జరుగునటుల నాలోచించినవిధాన మును ప్రధానమంత్రిగారు బహుపరచిరి. వైద్యవృత్తి చేయువారందరును స్వల్పవేతనములబడసి గౌరవపురస్సరముగ కొంతకాలము మీదుల కుచితముగ పనిచేయవలెనని డాక్టరు రాజన్ గారి యుద్దేశము. ఇది సఫలమైనయెడల గ్రామములందును వైద్యసహాయము సులభముగ దొరకగలదు. గ్రామములందు గల వైద్యులును ఆరోగ్యప్రచారమును జేయు పారిశుద్ధ్యకార్యకర్తలు గ్రామీణులకు నేర్పుచుండుట రోగములు రాకుండ నివారించినవారును అగుదురు.

విద్యార్థుల స్వాతంత్ర్యము

బ్రిటిషు పార్లమెంటు నూతన రాజ్యాంగము నిన్నటినుండి యు నాచరణలోనికి వచ్చినది. నిన్న నా దేశమున నత్యంతఉత్సాహము ప్రబలినది. అది స్వాతంత్ర్యోత్సాహము. ఆ యుత్సాహమును ఆశయమును, డివెలరాగారి యుపన్యాసమున వెల్లడియైనవి. "ఈ నూతన రాజ్యాంగము బ్రిటిషుప్రజల కెవరికిని మనస్సుకు కష్టముగ నుండదనియే నా నమ్మక"మని యిదివరలో నొకసారి వారు చెప్పిరి. కాని యీ స్వాతంత్ర్యప్రకటనతోను పేరును బ్రిటిషు ఫ్రీస్టేటునుండి 'ఐర్' అని మార్చుటతో బ్రిటాండు దేశమంతటిమీదను ఆధిపత్యము చేకూరినటుల నందయ మేర్పడు నని మాత్రము బ్రిటిషుప్రభుత్వ ప్రకటనయందు గాన్పించును. 'బ్రిటిషుఫ్రీస్టేటు' అని యిదివరలో నెంతవరకు వ్యవహరింపబడునో అంతవరకే యీ 'ఐర్' పదము వర్తించునని వారు స్పష్టము చేసిరి. అల్పురు ప్రాతికూల్య ముండనే యున్నది. ఆరాజభక్తులు మాతృదేశముతో సంబంధమును దృఢము చేసుకొనవచ్చును. కాని డివెలరాగారు స్వాతంత్ర్యము, స్వతంత్ర దేశ మన నేమియో వ్యక్తపరచిరి. ఇందు కావలసినది దేశవిస్తీర్ణముకాదు. దేశవిస్తరణకాంక్ష కాదు. డివెలరాగారు నిన్న నూతన రాజ్యాంగోత్సవ సమయమున నుపన్యసించుచు జెప్పిన మాటలను స్వాతంత్ర్యప్రియు లందరును గమనింపదగును. "స్వాతంత్ర్యము, జాత్యైక్యము" అను మాటలను మరవరాదు. "స్వతంత్ర రాజ్యాంగము యేర్పడినపుడు మరియొక దేశముతో సంబంధము రాజ్యాంగ నిర్మాణ విధానములను బట్టియుండదు. మిత్రసహకారమునుమాత్రము నిర్ణయించును" మిత్రత్వమును సహకారమును వివిధ దేశములమధ్య యున్న యెడల శాంతి కేమాత్రమును భంగముండదు. జాతీయభావను మరవరాదని డివెలరాగారు గట్టిగ జెప్పిరి. ఈ యంశముల నన్నింటిని భారతస్వాతంత్ర్యప్రియులు గమనింప గోరెదము. జాత్యైక్యతను సంపాదింప కాంగ్రెసు చేయుప్రయత్నముల దోడ్పడగోరెదము.

విద్య : సంస్కృతి

విద్య నేర్చుకొన్నందువలన మానవునియందు సర్వధర్మముల వికాసము కలుగవలయును. నేటి విద్యావిధానము లంగకు దోడ్పడుటలేదు. అట్టిసంస్కృతిని గలుగజేయుటకు ప్రయత్నించుట మిగుల ప్రశంసనీయ మగు విషయము.

నిన్న కలకత్తాలో విద్యాజ్ఞగోష్ఠి సమావేశమైనది. అది విదేశములనుండి వచ్చిన పండితులతో గూడినది. వారిందరును దాదాపు ఏడుమంది యీ దేశమున విద్యయొక్క పరమార్థమును బోధించుటకు నిచటి యభిప్రాయములను దెలిసికొనుటకు వచ్చిరి. వారి నాయకుడు జిలియాకసు గారు. ఆయన యీ దేశమునగల విద్యావేత్తలను గూర్చియు ప్రపంచ విఖ్యాతి గాంచిన టాగూరు, గాంధి, జవహర్లాలుగారలను గూర్చియు ప్రశంసించుచు బల్కిరి. వారికి స్వాగత మొసంగుచు డాక్టర్ సి.ఆర్. రెడ్డిగారు చెప్పినటుల యీ దేశమున విద్యావిషయికసమస్యలు మూరోపులోకన్న మిగుల క్లిష్టములైనవి. భారతజాతీయజీవనమున కిప్పటి విద్య సరిపోలేదు. అది సరిపోయినపుడే మానవత్వమును వికసింపగలదు. ఈసభ కధ్యక్షత వహించిన జస్టిసు బిశ్వాసుగారు చెప్పినటుల "నేటి విద్యవలన విజ్ఞాన మనువర్తి చక్కబడినదేగాని, ఆత్మ యనుదీపము వెలుగలేదు." ఆత్మవికాసముతోనే మానవుడును వికాసము నొందును. భారతాత్మను గాంధిమహాత్ముడు కనుగొనెను. తదనుకూలముగనే విద్యావిధానమును సిద్ధము చేయగోరెను. దానిని ప్రశంసించుచు డాక్టరుటాగూరు గారు సందేశమును బంపిరి. ఆటపాటలతోనే చేతివృత్తులతోనే ఆత్మయు వికసించునని వారికిని విశ్వాసము కలదు. ఆ విద్యాసంస్కృతి నాచరణయందు జూచుట కందరకును కుతూహలముండవలెను. నేడు విమర్శించు నా రందరును యీమహాసభ యాదర్శమునుగూడ మనసునం దుంచుకొనగోరెదము.

"హిందీ సాహిత్యభాష"

"హిందూస్థానీ ద్వారా జాతీయైక్యత పొందగల"

గౌ॥ యాకూబ్ హసన్ గారి స్నాతకోపన్యాసము

దక్షిణభారత హిందీ ప్రచారసభ

మదరాసు, డిసెంబరు 30:—

దక్షిణ భారత హిందీ ప్రచారసభ పట్టప్రదానోత్సవము నిన్న సాయంకాలము మాంబళంలో సభామందిరమునందు జరిగెను. గౌ॥ యాకూబు హుస్సేనుగారు, మంత్రి-పట్టభద్రులకు ఉపన్యసించిరి. జి. ఎ. నటేశనుగారు, మదరాసు షెరిఫ్ అధ్యక్షత వహించిరి.

నివేదిక

హిందీ పాటతో సభాకార్యక్రమము ప్రారంభ మయ్యెను. ఆ క్టింగు డైరక్టరు పండిత కామతుగారు వార్షిక నివేదికను చదివిరి.

సభవారు 1928 సంవత్సరము నుండి రాష్ట్రమందంతటను తరగతులు పెట్టి హిందీ నేర్చుచు పరీక్షలు జరుపుచుండిరనియు, 1937 లో 5808 ప్రాథమిక, 2848 మధ్యమ, 562 రాష్ట్ర భాషా పరీక్షలకు హాజరయిరనియు, యిని నిరుటికన్న ఎక్కువగ నున్నవనియు, అందు దెలిపిరి. ఈ పరీక్షలు గాక సభవారు రాష్ట్ర భాషా విశారద అను బిరుదు పరీక్ష యొకటి జరుపుచున్నారు. ఇంతవరకు యీ పరీక్షకు 1571 మంది హాజరయి 773 మంది ఉత్తీర్ణులయిరి. ఈ సంవత్సరము 148 యీ పరీక్షకు హాజరయిరి. అని తెలిపి కామతుగారు యాకూబు హుస్సేనుగారికి స్వాగత మొసంగిరి.

అధ్యక్షులు హిందీ పరీక్షలయందు తీర్ణులయిన వారికి యోగ్యతాపత్రములను బహుమతులను ఒసంగిరి.

మంత్రిగారి ఉపన్యాసము

యాకూబు హుస్సేనుగారు పట్టప్రదానోపన్యాసమును యీ దిగువరీతిగ ఒసంగిరి:—

రాజకీయ పర్వము మన భారతదేశమున ప్రవేశించి జాతీయైక్యతను చెడగొట్టక పూర్వము 1850 సం॥న హిందూస్థానము యెట్లుండెనో యింతకు యోచింతము. రెండు తెగల ప్రజలు కలిసి బహుశతాబ్దములు జీవించునపుడు వారి వారి భిన్న విజ్ఞాన సంప్రదాయములు ఏకమై ఒకనూతనవిజ్ఞానము సామాన్యభావ సృష్టింపబడును ఇండియాస్థితి అట్లుండెను ఉత్తరభాగమున హిందువులు మహమ్మదీయులు ఏకమై ఒకజాతిగ మెలగుచుండిరి నగరములందు ఉర్దూ-ని గ్రామములందు హిందీయను పేరుతో హిందూస్థానీభాష సామాన్యభాషగ నుండెను. తూర్పు పంజాబ్, ఢిల్లీ, సంయుక్తరాష్ట్రములు, బీహారు, మధ్యరాష్ట్రములలో ఉత్తరభాగము ఇండియా మధ్యభాగ మంతియును గుజరాతు పశ్చిమాద్రిన కున్న రాజపుత్రస్థానమంతయు హిందూస్థానమున నుండెడిది. పంజాబులో పంజాబిభాష ప్రత్యేకముగ వాడబడుచున్నను అచటి విజ్ఞానప్రదర్శనకు హిందూస్థానీ భాషయేసాధనముగ నుండెడిది పరిహద్దురాష్ట్రము సింధుగూడ త్వరలో దాని ననుసరించగలవు. హిందూస్థానీ మహమ్మదీయులు హిందూస్థానీభాషను విజ్ఞానము పడుచున్నారు గుజరాతు మహారాష్ట్ర కర్నాటకం, మలబారు కడలి దక్షిణమున ఆంధ్ర, తమిళ నాడులకును, తూర్పున బెంగాలు అస్సాములకు గొంపోయి అచటి రాష్ట్రీయులతో నేకమయ్యిరి. అచటనుండిన మహమ్మదీయులు వారితో కలసి హిందూస్థానీ భాష నలవరచుకొనిరి. వారు పుర్దు ముపల్మాను లనబడుదురు.

భారతజాతీయత

భారత జాతీయైక్యత బ్రిటిషు పరిపాలన క్రింద ఇంగ్లీషు, విద్యావ్యాప్తితో ఉత్పన్నమై పెంపొందినదని చెప్పుట తప్పు, భారతదేశము ఒకే దేశమను భావము మహమ్మదీయుల పాలనమున స్థిరపడినది. భారతభూమిని అన్నిప్రాంతములందు, మహమ్మదీయుల కృషివలన వ్యాప్తి చెందిన హిందూస్థానీ భాషా విజ్ఞానములే, భారత జాతీయైక్యతకు మూలకారణము. హిందూస్థానీ ప్రాబల్యములేని రాష్ట్రములందు హిందువులకన్న మహమ్మదీయులు యెక్కువ జాతీయాభిమానము, రాష్ట్రీయ పక్షపాతి లేమి కల్గియున్నారనవచ్చును.

ఇండియావంటి విశాలదేశమునందు వివిధభాషలుగల రాష్ట్రములందు నివసించువారందరిని యేకముచేయుటకు సమష్టి భావమే ముఖ్యసాధనము. హిందీవాడుకలేని రాష్ట్రములందు హిందూస్థానీ నేర్చినవారు, సంకుచితిమతు రాష్ట్రాభిమానమునుండి విడబడి విశాలాభివృద్ధికి అవకాశము గల జాతీయాభిమానము గల్గియుండుదురు. నేడు డిగ్రీలు పొందిన 35 సగము, పరీక్షల యందుత్తీర్ణులయిన 8213 మంది నిని, మనోహరమైన తాజమహాలు సృష్టించిన ఉత్కృష్టమైన హిందూస్థానీ నాగరికతలోనికి ఆహ్వానించుచున్నాను.

మహాత్ముని ఆరోగ్యము

మరియొక నెలరోజులు సంపూర్ణమగు విశ్రాంతి అవసరము

బొంబాయి, డిశంబరు 30:

మహాత్ముడు జూహూకు వచ్చినప్పుట జనసత్వములు వెనకటికంటె చాల అధికమైనవి కాని ఉదయమును సాయంకాలమును రక్తపు పోటు యింకను హెచ్చుచునేయున్నది. మహాత్ముడు ఉదయమును సాయంకాలమును అరగంట సేపు షికారు వెళ్లుచున్నాడు. తక్కిన వేళలలో పత్రికలనుభగవద్గీతనుచదువుచుండును మహాత్ముని చూచుట కెవ్వరిని రానిచ్చుటలేదు. ఉత్తరముల కన్నిటికిని నేనే జవాబులను వ్రాయుచున్నాను. హరిజన పత్రికకుగూడ నేనే వ్రాయుచున్నాను. 2-1-38వ తేదీని బొంబాయిలో ప్రారంభముకానున్న భారతకాంగ్రెసు కార్యసంఘపభకు మహాత్ముడు వెళ్లుటకెంతమాత్రమును వెళ్లబిలంలేదు. ఆసభకువచ్చిన నాయకులు జూహూవచ్చి మహాత్ముని సందర్శించెదరు. మరియొక నెలరోజులవరకును మహాత్మునకు సంపూర్ణవిశ్రాంతి అవసరము." అని మహాదేవదేశాయిగారు తెలిపిరి.

(యు. ప్రె.)

హిందీ, ఉర్దు వివాదము

హిందీ భాషలో గ్రంథములను తయారుచేయు యత్నము 50 సంవత్సరముల క్రిందట ప్రారంభమయినది. అపుడే కాంగ్రెసుసంస్థకూడ ఏర్పడుటచే కాంగ్రెసుపట్లను హిందీ ఉద్యమము పట్లను గూడ మహమ్మదీయులకు అనుమానమేర్పడినది. హిందీ ఉర్దూ వివాదము యిపుడు మరింత అధికమయినదికాని, యిటీవల అంజామాను తారకి పుర్దు సంఘ కార్యదర్శి అట్టుల్ వాకుగారికిని రాజేంద్రప్రసాదుగారికి జరిగెడి రాజీవలన యీవివాదము పరిష్కరింపబడునట్లు సూచింపబడుచున్నది. ఉత్తర హిందూస్థానములో వాడుకలోనున్న భాషలో యెక్కువ సంస్కృతపదములుగల భాష హిందూస్థాని అనబడును అట్టి పదములే యీపదకోశములో చేర్చబడును. ఇట్టి నిఘంటును తయారు చేయుటకు ఒక ఉపసంఘము యేర్పరుపబడును.

పాఠశాలలలో హిందీ

మదరాసులో హిందీ ప్రచారోద్యమము ప్రారంభింప బడుటవలన వారు గట్టి ప్రచారము చేసెదరు కావున యీ రాష్ట్రములో హిందూస్థానీ భాషకు వ్యాప్తి చాల అధికమగునను కారణమున నేను మొదటి సుండియను చాల పంతపంతపించుచున్నారు. ఈ సభవారు చాల లోప్పపని చేయుచున్నందుకు నేను వారిని అభినందించుచున్నాను. సెకండరీ పాఠశాలలలో ఉర్దూలిపిలోను నాగరిలిపిలోను హిందూస్థానీ భాషను నిర్బంధముగ నేర్పువల్ల మదరాసు కాంగ్రెసు ప్రభుత్వమువారు నిశ్చయించిరి ఈ రాష్ట్రమందంతను ముస్లిములకు ఉర్దూభాషలోనే విద్య నేర్పవలెనని మహమ్మదీయులు చేయుయత్న ప్రయత్నమునకు దీనివలన మరింత ప్రోద్బలము కలుగగలదు తమిళనాడులోను కేరళములోను, కన్నడములోను, ఆంధ్రదేశములోను బాషాసంబంధమగు సామరస్యము గూడ నేర్పడగలదు అపుడు ఉత్తరదేశములకు దక్షిణదేశములోనుగూడ యిపుడున్న భేదము తొలగిపోగలదు.

హిందూస్థాని విజ్ఞాన సంఘం

ఇండియాలో ప్రజలకందరికిని హిందూస్థానియే జాతీయభాషగ నుండవలెనని ప్రచారము చేయుటలో హిందీప్రచారసభ వారికి అంజామాని తిరకి ఉర్దూసంఘమువారు తోడ్పడవలెను. మదరాసులో హిందూస్థానీ విజ్ఞానసంఘము నేర్పరుపవలెనని నేను చిరకాలమునుండి కోరుచుంటిని. దాని నేర్పరచుటకు యిపుడు తగిన అదనుయేర్పడినది ఉపాధ్యాయులకు ఉర్దూలిపియును నాగరిలిపియును వచ్చియుండవలెను. లిపిని నిర్ణయించుకొను అధికారము విద్యార్థులకే ఉండవలెను. రెండు లిపులనుగూడ అభ్యసించిన విద్యార్థుకు రెండువిధములగు వాఙ్మయములలో నున్న విజ్ఞానముగూడ లభించగలదు.

హిందూస్థాని విశ్వవిద్యాలయం

ఉస్మానియా విశ్వవిద్యాలయములో మాత్రమే విద్యయంతయు ఉర్దూభాషలో నేర్పబడుచున్నది. కావున నిజమయిన విశ్వవిద్యాలయ మిది యొక్కటే. త్వరలోనే అలిఘరు విశ్వవిద్యాలయములోను, కాశీ విశ్వవిద్యాలయములోనుగూడ విద్య హిందూస్థానిలోనే నేర్పవలగలదు. అపుడు హిందూస్థానీ విజ్ఞానమునకు ఈ మూడు విశ్వవిద్యాలయములను మూలాధారములు కాగలవు ఉత్తరదేశమున హిందువులలోను మహమ్మదీయులలోను కొందరు స్వమతి దురభిమానము కల్గియున్నారు. మదరాసులో అటిరు రభిమాన ముండకూడదు. భారత జేశీయులందరు హిందూస్థానిలోనే విద్యనంతను అభ్యసించుట వలన అన్నిరాష్ట్రములకును సంబంధము చాలఅధికమగుటయేగాక, ప్రతిరాష్ట్రములోను అన్నిమతములవారికి సామరస్యము గూడ చాల అధికమగును ఇటువైపై వ్యవహరించుటలో హిందీ అనుటకు బదులు హిందూస్థాని అని వాడగోరెదము. లిపివిషయం పట్టుబట్టగూడదు. అని యాకూబుహుస్సేనుగారు నుడివిరి.

అధ్యక్షుని ఉపన్యాసానంతరము అంబుజమ్మాళుగారు వందనము లర్పించిరి.

బొంబాయి కార్మికుల సౌకర్యములు

త్వరలో తాత్కాలికపు ఏర్పాట్లు

రైతుఋణ విషయమున గైకొనుచర్య

కరాచీ, డిశంబరు 29:—

18 వ గుజరాతు సాహిత్యపరిషత్సమావేశమున కధ్యక్షత వహించుటకు సతీయుక్తులై కరాచీకి వచ్చిన బొంబాయి మంత్రి కె. యం. మున్షిగారికి అఖండస్వాగత మొసగబడెను. పత్రికావిలేఖరులు వారిని సందర్శించగా వారు బొంబాయి మంత్రివర్గము చేసినట్టియు చేయనున్నట్టియు పనులను వివరించుచు కార్మికుల జీతములు హెచ్చింపు మొదలగు విషయములను విచారించుటకు తాము నియమించిన కమిటీ, విచారణ పూర్తి చేయు వరకు కార్మికుల సౌకర్యార్థ మెట్టి తాత్కాలికపు ఏర్పాట్లు చేయవలెను విషయమున ఆ కమిటీ చేయు సూచనలు తమకు త్వరలో అందగలవనియు, త్వరలోనే ఆ విషయమున మంత్రివర్గము ఉత్తరువుల గావించునని యు తెలియజేసిరి.

నిరుద్యోగసమస్య: కేంద్రప్రభుత్వవిధి

నిరుద్యోగ నివారణ ఒక్క రాష్ట్రప్రభుత్వపు విధికాదనియు, విశ్వవిద్యాలయములయొక్క విధి గూడననియు, సింధు బొంబాయి రాష్ట్రముల కొక్కటే విశ్వవిద్యాలయ ముండుటవలన, బొంబాయిరాష్ట్ర నిరుద్యోగమును వేరుగాను, సింధురాష్ట్ర నిరుద్యోగమును వేరుగను భావించి విచారణ జరుపుటకు వీలులేదనిరి. ఈ సమస్య కేంద్రప్రభుత్వమగు ఇండియా ప్రభుత్వమునకు ముఖ్యముగా సంబంధించినదని యు వివరించిరి.

ఋణసమస్యాచర్చకు ప్రత్యేక శాసనసభానమావేశము

రయితు ఋణసమస్యగురించి చర్చించుటకు ప్రత్యేక శాసనసభా సమావేశము ఏర్పాటు చేయుచున్నట్లు తెలిపిరి.

ప్రభుత్వశాఖల అవసరములకు ఖాదీనిస్వదేశీ వస్తువులను కొను విషయమునకు సంబంధించిన సాధ్యాసాధ్యతలను విచారించుటకొక కమిటీని నియమించిన సంగతిని జ్ఞాపకముచేసిరి.

(ఆ. ప్రె. స్కె.)

ఉద్యోగులసంఘ మవసరం

ఉత్కళరాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సభ కటకులో జరుగుట

కటకు, డిశంబరు 30:—

ఉత్కళరాష్ట్ర ప్రభుత్వోద్యోగులసభ నిన్న ఉదయమున కటకులో జరిగినది. పూరీపబుజడ్జి రాయిసాహెబు రమేశచంద్ర మిత్రగారు సభను ప్రారంభించిరి రాయిబహదరు ఉమేశచంద్ర దాసుగారు స్వాగతమొసగిరి.

మన జీతములను ప్రమోషనులను గూర్చి మనలో మిక్కిలి హెచ్చుమంది కిపుడు ఆందోళనము కలిగినది. తమ వుద్యోగులు సౌఖ్యమును సంతృప్తిని కలిగియుండునట్లుచేయుట దొరతనమునకు ముఖ్యకర్తవ్యమై యున్నది. కావున వారు తగిన జీతముల నియ్యవలెను. వుద్యోగులు ఆదంతృప్తులుగా నుండినచో ప్రభుత్వమునకును, ప్రజలకును గూడ నష్టము కలుగును. వుద్యోగులు తమ అభిప్రాయములను స్పష్టముగా తెలుపవలెననియే ప్రభుత్వమువారు మొదటినుండియును కోరుచుండిరి. కావున మనము మన అభిప్రాయములను స్పష్టముగా తెలుపవలెను" అని మిత్రగారు నుడివిరి.

"మనరాష్ట్రము చిన్నది గాన రాష్ట్రములోని ప్రభుత్వోద్యోగులకందరికిని ఒక్కసంఘముండిన చాలును మన రాష్ట్రము నేధవసంబంధము చిక్కులు చాల కలవను విషయము మనకు తెలిసియేయున్నది. కాని తగినజీతములును, ఆరోగ్యకరములగు పరిస్థితులును ఉండక తప్పదు" అని దాసుగారు నిరిరి. (యు. ప్రె.)

విడుదలైన డెటినూలు

జీవనాధారమునకు అవకాశములు

సుప్రసిద్ధనాయకుల విజ్ఞప్తి

కలకత్తా, డిశంబరు 29:—

వదలబడినడెటినులకు జీవనాధారమును కలుగజేయుటకు డెటిన్యూ రిలీఫ్కమిటీవారు పర్యవేక్షణలను వినియోగించుచున్నారు. కావున వంగరాష్ట్రమునందు ధనికులందరును సర్వవిధములా నీసంఘమువారితో తోడ్పడగోరెదము. వీరికి తగినపనియు చేయుటకు దొరతనమువారు పూనుకొనునట్లు కనబడుటలేదు. అని రవీంద్రనాథటాగోరు, ఆచార్యరాయి, రామానంద చటర్జీ బిదన్ చంద్రరాయి, కె. సి. రాయిగార్లు మున్నగువారు సంతకములుచేసి ఒక విజ్ఞప్తిని ప్రకటించిరి.

అఖిలభారతి విద్యాసభ ప్రతినిధులకు విందు

కలకత్తాలో జరిగిన 13 వ అఖిల భారత విద్యాసభకువచ్చిన ప్రతినిధుల కందరికిని కలకత్తా మేయరు ఎస్. కే. రాయిగారు నేడు మధ్యాహ్నము పురమందిరమున విందుచేసిరి.

(ఆ. ప్రె.)

ఐర్లాండులో నూతన రాజ్యాంగ ప్రతిష్ఠాపనము

విభజనము నామకః రద్దు: జాతీయైక్యతా పునరుద్ధరణ

దేశమందంతటను ప్రారంభోత్సవములు, ప్రార్థనలు

"అల్స్టరుపై ఐర్లాండుప్రభుత్వమునకు అధికారముండదు"

ఆంగ్లప్రభుత్వ ప్రకటన

"సంపూర్ణస్వాతంత్ర్యము సంపాదింపవలయు నని ఐర్లాండు కొన్నిశతాబ్దములనుండి గావించిన ప్రయత్నములు నేటికి ఫలించినవి. నూతన రాజ్యాంగ నిర్మాణము ఐర్లండు స్వాతంత్ర్యాదర్శములను, జాతీయైక్యతను పెంపొందించుటకు సాధనభూతముగ నుండగలదు. ఇతరదేశములతో స్నేహసంబంధముల వృద్ధిచేసికొనుటకు ప్రతిబంధకము లేమియు లేవు. ఐర్లాండుదేశీయులు నిరోధమును నిర్బంధములను సహించి నేటికి విజయము గాంచిరి"ని డివెలీరాగారు నూతన రాజ్యాంగమును ప్రతిష్ఠించుచు ప్రకటించిరి.

నిన్నరాత్రితో ఆంగ్లమంత్రివర్గమువారు స్థాపించిన ప్రాత రాజ్యాంగము (ఐరిష్ ఫ్రీస్టేటు) అంతరించినది.

డబ్లిను, డిశంబరు 29:— 15 సంవత్సరములక్రిము ఒక ఆల్స్టరు రాష్ట్రమునిప్ప మిగత ఐర్లాండుదేశ మంతయు సంపూర్ణస్వాతంత్ర్యములు గల డొమినియను రాజ్యముగ ఏర్పరుపబడెను. కాని ఈ ఒడంబడిక పనుపర్తిలో కొన్ని సమయములందు బ్రిటిష్ప్రభుత్వపు ఆధిక్యతను ఐర్లాండు ప్రభుత్వమువారు అంగీకరింపవలసియుండెను. ఈ న్యూనతను తొలగించి ఐర్లాండును సంపూర్ణ స్వాతంత్ర్యమును కలుగజేయుటకై డివెలరాగారు 1937 సంవత్సరము జూన్ నెలలో ఒ నూతన రాజ్యాంగ నిర్మాణ శాసనమును తీయారుచేసిరి. నూతన నిర్మాణము నందలి ముఖ్యాంశములు ఈ క్రింద ప్రకటింపబడినవి.

బ్రిటనులోని ప్రివీకౌన్సిలువలెనే ఐర్లాండులో కూడ ప్రివీకౌన్సిలు ఏర్పడును. 1918 సంవత్సరము ఆగస్టునెల 27-వ తేదివ ఎన్నికలు జరుగును అంతవరకు డివెలరాగారే ప్రివీకౌన్సిలువారుగ నుండెదరు. సీన్ బ్రకెల్లీగారు డిప్యూటీ వారు కులు న్యాయప్రధానన్యాయమూర్తిబిల్లీ, ఫిట్జ్, హైకోర్టుప్రెసిడెంటు మూరిగారు, ఐర్లాండు పార్లమెంటు అధ్యక్షులు కాహెగారు, ఆర్మీ జనరల్ లింకిగారు, కాస్గ్రేవుగారు ప్రీవీకౌన్సిలు సభ్యులుగ నుండెదరు ఆగస్టునెలవరకు డివెలరాగారే ఐర్లాండు నూతనప్రభుత్వపు అధ్యక్షులుగ నుండెదరు. అధ్యక్షుడు టోయిసీజ్ అనబడుగురు కలవాడై యుండెదరు. అధ్యక్షుడు ప్రభుత్వోద్యోగుల జీతాలను నిర్ధరించి పన్నులు చేదరు గాని కొన్ని సమయములందు ఈ పనులకొరకు నిరాకరించుకు ప్రత్యేకాధికారి మివ్వబడినది. ఈ నూతన రాజ్యాంగనిర్మాణము ఐర్లాండుదేశమునకంతియు అనువర్తించునని ప్రకటింపబడి దిగాని ఆల్స్టరు రాజ్యమునిమయమై స్ట్రీటీటు ప్రభుత్వమువారు రెట్టి తోక్కము కలుగజేసికొనిరి. దైవస్వాధికారి రద్దు చేయబడినది. ఇతరదేశములందు వివాహములు రద్దుచేసికొనినవారు కూడ ఐర్లాండులో మరల వివాహము చేసికొనరాదని చట్టము శాసించుచున్నది.

ప్రారంభోత్సవములు

నిన్నటిదినము ఫ్రీస్టేటుప్రభుత్వస్థాపన కడపటి సమావేశము జరిగినది. ఆ సమావేశమున నూతనరాజ్యాంగ నిర్మాణమును అంగీకరించుచు మంత్రులందరు ప్రమాణములు గావించిరి నేటిదినము డివెలరాగారు మంత్రులతో నూతనరాజ్యాంగ నిర్మాణవిజయమునకై ప్రార్థనలు జరుపుచు చర్చికి వెళ్లిరి నగరమునందలి వీధులు జనులతో పోలీసు భటులు బారులదీరి నిలచియుండిరి. ప్రజలు సంపూర్ణ ఉపశమనమునలచి హర్షధ్వనులు గావించుచుండిరి డివెలరాగారి గౌరవార్థమై 21 ఫిరంగి గుండులు ప్రేల్చబడెను. ప్రార్థనలు ముగిసిన పిమ్మట జాతీయపతాకోత్సవము జరుపబడెను ఐర్లాండు జాతీయగీతము పాడుటతో ఉత్సవములు ముగిసెను

ఐర్లాండు దేశమునందలి అన్ని నగరములలోను ప్రజలు ఉత్సాహముతో విజయోత్సవములు జరుపుచున్నారని వార్తలు వచ్చినవి.

కాని సినఫీన్ పక్షమువారు మాత్రము ఈ మార్పునకు విముఖులగనున్నారు. డబ్లిను నగరము నందలి ఈ పక్షపు కార్యాలయపు భవనముపై వీరు నల్లజండా ఎగురవేసిరి కాని ఈ పక్షపు పలుకుబడి సంపూర్ణముగ క్షీణించిపోవుటవలన ఈ విముఖత్వము అంతగా లేదు కార్మిక పక్షమునకు చేరిన నాయకులు గూఢచర్చిలో జరిగిన ప్రార్థనలకు రాలేదని వార్తవచ్చినది.

ఈవిధమున, కొంత భేదాభిప్రాయము మనవారు నగరములందు గోచరించుచున్నది డివెలరాగారు ఫ్రీస్టేటు ప్రభుత్వపు కడపటి సమావేశము జరిగినది. ఆ సమావేశమున నూతనరాజ్యాంగ నిర్మాణమును అంగీకరించుచు మంత్రులందరు ప్రమాణములు గావించిరి నేటిదినము డివెలరాగారు మంత్రులతో నూతనరాజ్యాంగ నిర్మాణవిజయమునకై ప్రార్థనలు జరుపుచు చర్చికి వెళ్లిరి నగరమునందలి వీధులు జనులతో పోలీసు భటులు బారులదీరి నిలచియుండిరి. ప్రజలు సంపూర్ణ ఉపశమనమునలచి హర్షధ్వనులు గావించుచుండిరి డివెలరాగారి గౌరవార్థమై 21 ఫిరంగి గుండులు ప్రేల్చబడెను. ప్రార్థనలు ముగిసిన పిమ్మట జాతీయపతాకోత్సవము జరుపబడెను ఐర్లాండు జాతీయగీతము పాడుటతో ఉత్సవములు ముగిసెను

ఐర్లాండు దేశమునందలి అన్ని నగరములలోను ప్రజలు ఉత్సాహముతో విజయోత్సవములు జరుపుచున్నారని వార్తలు వచ్చినవి.

కాని సినఫీన్ పక్షమువారు మాత్రము ఈ మార్పునకు విముఖులగనున్నారు. డబ్లిను నగరము నందలి ఈ పక్షపు కార్యాలయపు భవనముపై వీరు నల్లజండా ఎగురవేసిరి కాని ఈ పక్షపు పలుకుబడి సంపూర్ణముగ క్షీణించిపోవుటవలన ఈ విముఖత్వము అంతగా లేదు కార్మిక పక్షమునకు చేరిన నాయకులు గూఢచర్చిలో జరిగిన ప్రార్థనలకు రాలేదని వార్తవచ్చినది.

ఈవిధమున, కొంత భేదాభిప్రాయము మనవారు నగరములందు గోచరించుచున్నది

డివెలరాగారి సందేశము

లండను, డిసెంబరు 29:— నూతనరాజ్యాంగ నిర్మాణ ప్రారంభసమయమున డివెలరాగారు బ్రాడ్ కాస్టుద్వారా ఈ క్రింది సందేశమును ప్రకటించిరి: —

ఐర్లండునకు సంపూర్ణస్వాతంత్ర్యమును సంపాదింపవలయునని కొన్ని శతాబ్దములనుండి గావింపబడుచున్న ప్రయత్నము నేటిదినము ఫలించినది ఐర్లండు ప్రజల ఆవేదనను నిరోధమును వహించి నేడు విజయము గాంచిరి నూతన రాజ్యాంగ నిర్మాణము ఐర్లండు

డివెలరా

స్వాతంత్ర్య ఆదర్శములను జాతీయైక్యతను పెంపొందించుటకు సాధనభూతముగ నుండగలదు స్వాతంత్ర్యభావమునకు నూతన కలుగజేయుటకు విధమున ఇతరరాజ్యములతో సంబంధము లుండ కూడదను సిద్ధాంతము ననుసరించి ఈ రాజ్యాంగ తయారు చేయబడినది కాని ఇతర దేశములతో స్నేహసంబంధములను వృద్ధిచేసికొనుటకు ప్రతిబంధకము లేమియు లేవు. ఐర్లండు ప్రజలు ఈ నిర్మాణము నంగీకరించి రాజ్యాంగ నిర్మాణవిజయమునకై పట్టుదలతో కృషిసలుపవలయుననియు, ఐర్లండు దేశమునందంతయు ఈ రాజ్యాంగ నిర్మాణము అమలునకు వచ్చువిధమున ప్రవర్తింపవలయుననియు నేను కోరుచున్నాను."

బ్రిటిష్ ప్రభుత్వపు ప్రకటన

లండను, డిసెంబరు 29:— నేటిదినము బ్రిటిష్ప్రభుత్వమువారి క్రింది ప్రకటన గావించిరి:—1937 సంవత్సరము జూన్ నెలలో ఒక నూతన రాజ్యాంగ నిర్మాణమును ఐర్లండు పార్లమెంటువారు ఆమోదించి ఆనిర్మాణము డిశంబరు 29 వ తేదినుండి అమలునకు వచ్చునని నిర్ణయించిరి. ఈ నిర్మాణమునందలి కొన్నిభాగములు అనగా దేశముపేరు మార్పుట మున్నగువాటివల్ల ఐర్లాండు బ్రిటను దేశముల పరస్పర సంబంధములు కెట్టి ప్రతిబంధకము కలుగజేయబడలేదు దోమినియనుల ప్రభుత్వములుకూడ ఇట్టి మార్పులను అంగీకరింపసిద్ధముగ నున్నారు. కాని నూతనరాజ్యాలలో నిర్మాణము ఐర్లాండు దేశమునకంతయు అనువర్తించునను భాగమును మాత్రము బ్రిటిష్ ప్రభుత్వమువారు అంగీకరింపజాలరు. ఐర్లండులో ఆల్స్టరు రాష్ట్రము బ్రిటిషు సామ్రాజ్యమునకు చేరి బ్రిటను పరిపాలనమునకు లోబడియున్నది. కావున నూతనరాజ్యాంగ నిర్మాణమునందలి మార్పులు ప్రస్తుతము ఐర్లాండు ఫ్రీస్టేటుగ వ్యవహరింపబడుచున్న రాజ్యభాగమునకే అనువర్తించునుగాని ఆల్స్టరు రాజ్యభాగమును అనువర్తింపవు.

క్రేగవాన్ ప్రభువు ప్రకటన

లండను, డిశంబరు 29:— బ్రిటిషు ప్రభుత్వమువారి ప్రకటనపై క్రేగవాన్ ప్రభువుగారిక్రింది అభిప్రాయము తెలిపిరి:— ఐర్లాండు నూతనరాజ్యాంగ నిర్మాణము విషయమై బ్రిటిషుప్రభుత్వమువారు గావించిన ప్రకటన ఆల్స్టరు రాష్ట్రమునందలి రాజభక్తులకు సంతృప్తిని కలుగజేసినది నూతనముగ తయారు చేయబడిన రాజ్యాంగనిర్మాణము ఐర్లాండుదేశమునకంతయు అనువర్తించును ప్రకటనకు తగు విధమున బ్రిటిషు ప్రభుత్వమువారు ప్రత్యుత్తర మొసగిరి. నూతనరాజ్యాంగనిర్మాణము రాజుగారి ఆధిక్యతను పాటించుటలేదు. ఈ వైపరీత్యము ఉత్తర ఐర్లాండునందలి రాజభక్తులకేగాక దక్షిణ ఐర్లాండు రాజభక్తులకుకూడ విషాదము కలుగజేయుచున్నది. ఈ మార్పువల్ల ఆల్స్టరు బ్రిటను ప్రజలకు ఎక్కుడు స్నేహము ఏర్పడగలదని నమ్ముచున్నాను. (రూటరు)

పారిసులో సమ్మె

ఒకలక్షమంది సమ్మెచేసిరి

మంత్రుల సమాలోచనలు

ప్యారిస్, డిశంబరు 29:— నేడు సమ్మె ప్రారంభమైనది. నీటికి మాత్ర మాటంకిముండెనని రాత్రి పొద్దుపోయి తెలిసినది. ఉదయము పనివారలు సమ్మెసంగతి తెలియక మామూలుగా పనిలోకివచ్చిరి. పని ప్రారంభించి బస్సులను రైళ్లను నడిపబోవువారికి సమ్మెమాట అచట కాపలాయున్నవారు చెప్పిరి మ్యునిసిపలు ఉద్యోగములో నున్నవారియెడ పాలు భూతి చూపుటకు బస్సులవారు ట్యూబులుపనిచేయువారు కూడ పని మానిరి. టాక్సీలుమాత్రము పనిచేయుచున్నవి. రోడ్డుమీద లైట్లుదల్లు బంద్లు పనిచేయలేదు.

పారిస్‌నగరమందు ఒక లక్షమంది కార్మికులు సమ్మెచేసిరి. కుళాయిలకు నీటిసప్లయి జరుగుటలేదు. విద్యుచ్ఛక్తి పరఫరాకు భంగము కలుగుచున్నది. గ్యాస్ సప్లయి అగుటలేదు. మోటారు బస్సులు నిలిచిపోవుటవలన పదిలక్షలమంది జనులు కాలినడకను పోవుచున్నారు. కార్మికులకు మాపమునకు సగటున నూరుఫ్రాంకులచొప్పున జీతములను హెచ్చింపవలెనని కోరుచున్నారు కాని మునిసిపాలిటీవారు 50 ఫ్రాంకులచొప్పునమాత్రమే హెచ్చించుట కంగీకరించిరి. కార్మికుల లింకను సమాధానమునకు రాలేదు సమ్మెను జయప్రదముగా నుగింపజేయుటకు మంత్రులు పరస్పరము కలిసికొనిమాట్లాడుచున్నారు దేశీయ వ్యవహారశాఖా మంత్రియగు డార్ నూయ్ గారు ప్యారిస్‌నగరము యొక్క మిలిటరీ గవర్నరగు జనరల్ రాబర్టు గారితో మాట్లాడిరి. సమ్మె యింకను సాగుచునే యున్నయెడల పటాలములు రప్పింపబడునని తెలియుచున్నది చౌతాంప్పుగారు పత్రికా ప్రతినిధులతో నిటులు చెప్పిరి. "సమ్మె పరిస్థితులు విషమించుచున్నవి. కాని ప్రజాసౌకర్యార్థమైన పనులకు ఎట్టి ఆటంకమును కలుగకుండా బందోబస్తుచేయుటకు గవర్నమెంటువారు స్థిరసంకల్పులై యున్నారు." నేటి యుదయము మంత్రులు మూడున్నరగంటలసేపు ఈ సమ్మె విషయమై చర్చించిరి. ప్రజాసౌకర్య వ్యవహారమునకు ఎట్టి భంగమును కలుగకుండా ప్రభుత్వమువారు తగిన ఏర్పాటులు చేయవలసి యున్నదని తీర్మానించిరి. నీటిసప్లై, గ్యాస్ సప్లై విద్యుచ్ఛక్తి సప్లై ఈ మూడింటికిని భంగములకలుగకుండా పని చేయించుటకు కావలసిన కొత్త కార్మికులను అవసరమైనచో రప్పించుటకు మంత్రులు తీర్మానించిరి క్రొత్తి పనివాండ్లను కొందరిని నిర్బంధ ధిగా సైన్యం దలంచిరి పరకులు సంభిరాకొరకు పటాలపు మోటారు లారీలసంఖ్యను వంద నేహెచ్చించుటకు గవర్నమెంటువారు ఏర్పాటులు చేయుచున్నారు సమ్మె త్వరలో యుగిసిపోవునని బ్లువుగారు చెప్పిరి. ఇంతకు పెద్దసమ్మె బ్రహ్మాండుగారి కాలములో 1932 సంవత్సరమందు రయిల్వేపనివాలయందు సంభవించెను,

కార్మిక సమాధానమిత ప్రభుత్వమువారి చర్యలను తీవ్రముగా ఖండించుచున్నది మంత్రివర్గ సమాలోచన ముగిసినపిమ్మట కార్మిక మహాసమితియొక్క కార్యవర్గ సమావేశము జరుగును మంత్రివర్గముయొక్క సమావేశము ముగిసిన పిమ్మట చౌతాంప్పుగారను ఇంకొక ఇద్దరు మంత్రులను కలసి కార్మిక మహాసమితి నాయకులను కలుసుకొనిరి. (రూటరు)

కారికసమ్మె ముగిసెను

బ్రెస్టు, డిశంబరు 30:— విద్యుచ్ఛక్తి యంత్రాల ఇంజనీరింగులో ప్రవీణులైన నౌకాదళములోని ఉద్యోగులు 100 మంది ప్యారిసునగరమందు సమ్మెచేసిన కార్మికులస్థానే పనిచేయుటకు బ్రెస్టునుండి ప్యారిసుకు వెళ్లిరి.

ప్యారిసు, డిశంబరు 30:— సమ్మెదారులు రేపు ఉదయము తిరిగి పనిలో చేరెదరు. కార్మికమహాసమితి ప్రతినిధులు ఫ్రాన్సు మంత్రులను మార్నాయిగారిని, ఫాలేగారిని నేటి ఉదయము కలిసికొనిమాట్లాడిరి. కార్మికులలోకి విషయములగురించి తప్పక ఆలోచించెదమని మంత్రులు అభయహస్తముల నొసంగిరి.అందువల్ల ప్రజాసౌకర్యార్థమైనకార్యములయందు పనిచేయు కార్మికులందరును తిరిగి పనిలోచేరవలసినదిగా కార్మికనాయకులు కార్మికులకు ఉత్తరువు చేసిరి. (రూటరు)

రుమేనియా రాజ్యాంగము

ఫెసిస్టు పద్ధతులపై నిర్మింపబడును

క్రొత్తపార్లమెంటు రద్దుకాగలదు

వియన్నా, డిసంబరు 29:— రుమేనియాదేశములో ఫాసిస్టు పక్షముప్రబలుటట్లు కన్పించుచున్నది ఇటీవల జరిగిన ఎన్నికలే రద్దుచేయబడవలెననుటకు కొన్ని గట్టి రుజువులు ప్రకటింపబడెను. అందువల్ల క్రొత్తపార్లమెంటు రద్దు కాగలదని తెలియుచున్నది. రాష్ట్రీయ పరిపాలనాధికారులందరిని తొలగించి జాతీయ క్రయిస్తవ పక్షమువారిని ఆ పదవులలో నియమించుటకు ఆలోచనలు జరుగుచున్నవి. మ్యునిసిపలు కవున్సిల్సు అన్నయనురద్దుచేయుటకును, యుద్ధసన్నద్ధులు కాదగిన 2 లక్షలమంది పైనికులు గల పటాలమును తియారు చేయుటకును ప్రచారశాఖా మంత్రిని నియమించుటకును ఆలోచించుచున్నారు.

బుఖారెస్టు, డిశంబరు 29:— రుమేనియా ప్రభుత్వమువారి వ్యవహార ధోరణి మారుటవల్ల యూదులు తమవాటాల నన్నింటిని అమ్మివేయుచున్నందున స్టాపు ఎక్సుచేంజి వ్యాపారంలో వాటాలవెలలు తగ్గెను. (రూటరు)

స్పెయిను అంతర్యుద్ధం

దక్షిణరంగములో పెద్దయుద్ధము జరుగును

ప్యారిసు, డిసెంబరు 29.— బాస్కురాష్ట్రీయులలో విద్రోహులు 147 మందిని గత డిసెంబరులో సంహరించిరని ఆగిరేగారు చెప్పిరి. మరొకవేయిమంది త్వరలో శిక్షపాకీలో శాల్పి నంపివేయబడు దురని. బాస్కురాష్ట్రవాసులు వందలకొలది దేశములో నుండి వెడలగొట్టబడిరి. వారిలో 400 మంది క్రైస్తవ పాదరీలు కలరు. బాస్కురాష్ట్రీ మంత్రిచను ప్రజలు క్రూరముగా హింసింపబడుచున్నారు

దక్షిణరంగములో పెద్దయుద్ధము

జబ్రాల్టరు, డిసెం 29:— స్పెయిను దక్షిణరంగమునందు పెద్దయుద్ధము జరుగనున్నదనియు, కాడిజ్, టరీఫా, పాన్రోక్, మలాగాలపద్ద విద్రోహులు తీవ్రముగా పన్నాహములు చేయుచున్నారనియు అచటికి వెళ్లివచ్చిన ఆంగ్లేయులు కొందరుచెప్పుచున్నారు.

విద్రోహుల పన్నాహము కు ప్రతిక్రియగా ప్రభుత్వమువారు 80కి మంది పైనికులను ఫిరంగి మోటారులతోను పిరంగులతోను మలాగా పద్ద ఎగుర్కొనుటకు ఆజ్ఞత్తు చేయుచున్నారు. మలాగాపద్దనే యుద్ధము జరుగును. (రూటరు)

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగు అరబ్బీ ప్రసంగములు

ఇటలీఎత్తుగడ ప్రతిఎత్తు

లండను, డిసెంబరు 29:— బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగు అధికారులు విదేశభాషలవార్తాప్రచార పంపాదకునిగా ఏ. ఇ. బార్కరుగారిని నియమించిరి. అరబిక్కు సంపాదకుడుగా ఏ. ఎ. కాల్వర్టుగారు నియమింపబడిరి. వారికి సన్నిహిత ప్రాచ్యదేశాలలో నుండి అనుభవముకలదు. ఆఫీజురిఫాతుగారు తర్జుమాదారుగా నియమింపబడిరి ఏ. కే పరూకుగారు బ్రాడుకాస్టు రేడియోలయందు వార్తాప్రచారములుగానుందురు. అరబ్బీలో మాట్లాడెదరు వీరిద్దరికి ఈశిక్షణలో ఇదివరకు యీపనియందు 3½ పంట్ల అనుభవము కలదు. (రూటరు)

జలవిమానముయొక్క అతివేగగమనము

బాహియా, డిశంబరు 29:— ప్లాప్పానీ అనువతడు కారవెల్లాస్‌లో (బ్రేజిల్ దేశములో) నేడు సాయంకాలము 3-4 గంటలకు జలవిమానమునుండి దిగెను. 7100 కిలోమీటర్ల దూరమును 26 గంటల 24 నిమిషములలో ప్రయాణించెను.

ఫ్రెంచి వైమానికుడగు డివాయినూగారు 5771 కిలోమీటర్లదూరమే ప్రయాణం చేయగల్గి ప్లాప్పానీగారుచేసినంత దూరప్రయాణము ఏకధాటిని ఇతర కెవరును జలవిమానమునందున చేయలేదు. (రూటరు)

ఈజిప్టులో విషమస్థితి

రాజుకు మంత్రులకు తగాదా

క్రొత్తమంత్రివర్గ మేర్పడవచ్చును

కైరో, డిశంబరు 29:— ఈజిప్టుప్రభువగు ఫరూకుగారు తమ ప్రయివేటుసచివునిగా ఆలీ మెహరుపాషాగారిని నియమించుకొనిరి కాని ప్రభుత్వపరిపాలనకు ప్రధానమంత్రిగా నహస్పాషాగారున్నారు వీరు ఉభయులకును తత్వము కలియుటలేదు. వేర్వేరుపార్టీలకు చెందినవారు ఉభయులకునుగల అభిప్రాయభేదములను పరిశీలించుటకై ఒకకమిటీని ఏర్పాటు చేసి సమాధానమార్గమును ఆలోచించవలె నని ఫరూకుగారు కోరిరి. ఫరూకుగారికోరిక నహస్పాషామంత్రివర్గమునకు నిషేధింపబడును. వారు ఫరూకుగారి సలహాను ఆమోదించవచ్చును లేదా నిరాకరింపవచ్చును. ఉభయపార్టీల ప్రతినిధులు గల ఉభయపక్ష మంత్రివర్గమును యేర్పాటుచేయవలసినదిగా నహస్పాషాగారిని ఫరూకుగారుకోరిరి. కాని నహస్పాషాగారు అందుకు అంగీకరింపలేదు. ఉభయులకు గల భేదములను పరిశీలించుటకు కమిటీని నియమించుటకు అంగీకరించేయెడల ఆకమిటీలో ప్రస్తుతప్రధానమంత్రిగారును, వెనుకటి ప్రధానమంత్రియును యేంబరుపభ ప్రెసిడెంటును సెనెటు సభమంత్రియును న్యాయమూర్తియును యిరవై న్యాయాధికారులు అవగా ఆస్పీలుకోర్టు ప్రెసిడెంటును సభ్యులుగా నుండవలెనని ఫరూకుగారు కోరిరి. ఈకమిటీ ఏర్పాటుకు కూడ నహస్పాషాగారు అంగీకరింపనియెడల ఇక గత్యంతరములేదు క్రొత్త మంత్రివర్గము ఏర్పడవలెను. ఫరూకుగారి ప్రయివేటుసచివులను ఆలీమెహరుపాషాగారి సోదరుడగు డా. అహమదు మెహరుగారి నాయకత్వమున క్రొత్తమంత్రివర్గము ఏర్పడవలసియుండును. లేదా ప్రతిపక్షనాయకులగు మహమ్మద్ మహమూద్ పాషాగారి నాయకత్వమున క్రొత్తమంత్రివర్గ మేర్పడవచ్చును. క్రొత్తమంత్రివర్గమును ఏర్పరచవలసినదిగా లోరేయెడల అహమదు మెహరుగారు అందుకు సిద్ధముగ నున్నారు. (రూటరు)

మంత్రియొక్క విషమావస్థ

కైరో, డిశంబరు 30:— ఈజిప్టు రాజమంత్రి యగు ఆలీ మహరుపాషాకును ప్రభుత్వమంత్రియగు నహస్పాషాకును కలిగిన అభిప్రాయ విభేదమును సమన్వయించుటకు తగిన మార్గముల జాలోచించుట కొకకమిటీని ఏర్పాటుచేయవలసినదని ఈజిప్టుప్రభువగు ఫరూకుగారు పలహాయిచ్చిరి. కాని, నహస్పాషాగారు అందుకు అంగీకరింపలేదు. నహస్పాషాగారే సురికొన్నిపద్ధతులను ఫరూకుగారికి తెలియజేసిరి. ఆపద్ధతి ఏదనగా, ఇద్దరు మంత్రులకును గల అభిప్రాయభేదములను చెంబరుసభవారును సెనెటు సభవారును పరిశీలించవచ్చును. లేదా చేంబరు సభయొక్కయు సెనెటు సభయొక్కయు ప్రెసిడెంట్లు పరిశీలింపవచ్చును. లేదా మూడవపక్షము లో ఇద్దరుమంత్రులను ముఖాముఖిగా సమావేశమై చర్చింపవచ్చును. కాని నహస్పాషాగారు సూచించిన వ్యవహార పరిష్కార మార్గములను ఫరూకుగారు ఆమోదింపజాలరని ఆలీమెహరుపాషాగారు చెప్పుచున్నారు కనుక, ఈజిప్టుమంత్రివర్గమునకు విషమావస్థ తీవ్రమయినదనియే చెప్పవచ్చును. (రూటరు)

అమెరికాలో వర్తకుల బెదరింపు

అసిస్టెంటు అట్టర్నీజనరలయొక్క ఉపన్యాసము

ఫిలడెల్ఫియా, డిశంబరు 29:— అసిస్టెంటు అట్టర్నీజనరలుగారగు జాక్సను గారు నేడు ఉపన్యసించుచు యిట్లు చెప్పిరి:— అమెరికాలోనిఫ్యాక్టరీలయందును, వ్యాపార పరిశ్రమలయందును దేశములోని కార్మికులందరికిని ఉపాధిని కల్పించుటకు క్రొత్త వ్యాపార నియమములను అమెరికా పంచరాష్ట్ర ప్రభుత్వమువారు కల్పించిరి. ఈ ప్రభుత్వవిధానమును ధిక్కరించి ఈనూతన వ్యాపారనియమము సాగకుండ వ్యాపారరంగములను తమ మీదగా వశపరుచుకొని వ్యవహరించుచున్న పెద్ద వర్తకచక్రవర్తులు స్తంభించినయెడల ప్రభుత్వము వారివద్దనుండి మీరేవైన వరములను సంపాదింపవచ్చునని యోహించుచున్నారా. కాని యీవర్తకచక్రవర్తుల ధిక్కారములను అరికట్టుటకు తగిన కట్టుదిట్టములను యీ నూతన వ్యాపారనియమములయందు గవర్నమెంటువారు కల్పింపకపోవుటయే పెద్ద లోపముగా నున్నది. (రూటరు)

చైనా దండయాత్ర

జపానుసేనాని ప్రకటన

ప్రతికూలప్రచారము అంతమొందువరకు సాగింపబడును

పాంగుహే, డిశంబరు 29:— చైనాలో జపానుసేనల సేనాని జెనరలు మాట్సుయాగారు ఈ క్రింది ప్రకటన గావించిరి:— చైనా జాతీయ ప్రభుత్వమువారు ఇంకను జపానుపట్ల ప్రతికూల భావములు గలవారై యున్నారు. ప్రస్తుతము యుద్ధప్రయత్నములకు కొంతవరకు విరామమివ్వబడినది జపానుసేనలకు కొంతవిశ్రాంతియొసగబడుటయనియు, తమవైఖరిని మార్చుకొనుటకు చైనావారికి కొంత వ్యవధి నొసగబడుటయనను ఉద్దేశముతో విరామము కలుగజేయబడినది. చైనావారు తమ వైఖరిని మార్చుకొనక జపానుపట్ల ద్వేషభావముతో నున్నచిహ్నాంశుకేషేక్ ప్రభుత్వమును అంగీకరింప వీలులేదని ప్రకటించి జపానువారు చైనా దండయాత్రను సాగించి హాంకోవరకు యుద్ధము సాగింపవలసిన అవసరమేర్పడును. చైనా దేశమున స్థిరమగు శాంతిని స్థాపించి నూతనరాజ్యాంగ నిర్మాణమునకు తగినంతబలము కలుగజేసి, చైనాలో రాజ్యభాగము సంపాదించుకొనవలయుననను ఉద్దేశము జపానుకెంతమాత్రము లేదని స్పష్టముగ రుజువుచేసిన పిమ్మటగాని జపానుకు తిరిగి పోకూడదని నేను సంకల్పము గావించుకొనియున్నాను.

పాంటంగు రాష్ట్రమున యుద్ధము- సింగుటోదాడి

పాంగుహే, డిశంబరు 29:— చైనాదేశమున రిపబ్లికు ప్రభుత్వ మేర్పడిన మొదటిఅన్యక్షుని ఎన్నికజరిగిన దినపుర్వంతిగను నేటిదినమున పాంటంగురాష్ట్రమున చైనా సేనలు జపానుదాడిని ప్రతిఘటింప నశక్తులై వెనుక తిగ్గిపోవుచున్నారు. సినాను సింగుటో రైలుమార్గము మీదుగ జపానుసేనలు సింగుటోదాడిని సాగించుచున్నవి. జపానుసేనలు సింగుటోకు 100 మైళ్ల దూరమునన్నవి పాంగుహేనుండి సింగుటోకు వార్తలను పంపుట కుపయోగింపబడు తంతితీగెలన్నిటిని నేటిదినము చైనాసైనికులు ధ్వంసము చేసిరి.

అపాయము కలుగునను భయముతో విదేశీయులు నగరము వదలిపోవుచున్నారు. 26 మంది అమెరికాపౌరులు నేటిదినము అమెరికా యుద్ధనౌకలో నగరము వదలిపోయిరి. ఇంకను సింగుటో నగరమున 172 మంది అమెరికాపౌరులు మాత్రమే మిగులుచున్నారు వారుసు బ్రిటిష్ సీమల నిండుగ విదేశీయులు నగరమును వదలిపోయిరి. చైనా ప్రభుత్వోద్యోగులు ధనికులు కూడ నగరమును వదలిపోవుచున్నారు. నగరమున శాంతి కాపాడుటకై విదేశీయులు ఒక వాలంటీరుల జట్టును ఏర్పరచుచున్నారు. సింగుటో యుద్ధము వల్ల అపాయము కలుగునను భయముతో కు యాంగుసేవునగరమునం దున్న విదేశీయులు నగరమును వదలిపోవుట ఉచితమని విదేశములకాన్సులులు వారికి సలహా ఇచ్చుచున్నారు.

బ్రిటనును జపానుప్రత్యుత్తరం

లండను, డిసంబరు 29:— బ్రిటిష్ ప్రభుత్వమువారి ఆక్షేపణ లేఖను జపాను ప్రభుత్వమువారు పంపిన ప్రత్యుత్తరము నేను దీర్ఘమైనదియు కొన్ని క్రొత్త విషయములు దున్నవనియు తెలియుచున్నది. ఈ లేఖను పరిశీలించిన పిమ్మట ప్రభుత్వమువారు దీని ప్రకటించెదరని తెలియుచున్నది. (రూటరు)

పానే ఉదంతపు ఫలితము

న్యూయార్కు, డిసంబరు 29:— పానే నావ మునిగిపోవు సన్నివేశము తీయబడిన ఫిలిము ప్రత్యేక విమానముపై పాంగుహే నుండి అమెరికాకు పంపబడెను.

ఈ ఫిలిం తెచ్చిన విమానము నేడు ఉదయము కాలిఫోర్నియా చేరినది. ఈ ఫిలిమును న్యూయార్కు నగరమునకు తీసికొని వచ్చుటకై గొప్ప ఏర్పాటులు గావింపబడినవి. 350 వేల డాలర్లకు ఫిలిము ఇవ్వనుచేయబడినది. న్యూజెర్సీ రాష్ట్రపు గవర్నరుగారు సాయుధులను పోలీసుభటులతో ఈ ఏర్పాటులన్నిటిని వ్యయముగ పరిశీలించుచున్నారు. (రూటరు)

ప్రదర్శనమున ద్రవ్యాపహరణము

వకీలుజేబునుండి రు 2000 నోట్లు మాయమగుట

కాశీ, డిశంబరు 28:— కాశీలోని కాంగ్రెసు స్వదేశీ ప్రదర్శనమును అత్యధిక సంఖ్యాకులు ప్రతిదినము చూచి ఆనందించుచుండిరి నిన్నటిరాత్రి ఒకవకీలు ప్రదర్శనమున వేడుక చూచుచుండగా వీరిజేబు నుండి "పర్సు"ను ఎవరో అపహరించిరి. ఇందులో రు 2000 వైగా నోట్లుండెను. అనుమానముపై పోలీసువారు కొందరిని అరెస్టుచేసిరి. కాని ద్రవ్యము మాత్రము ఇంతివరకుకన్పింపలేదు. (అ. ప్రె.

ఆంధ్రపత్రికారచయితల సంఘము

ప్రచురణ మంత్రివద్దకు రాయబారము

మదరాసు, డిసంబరు 30:—

ఆంధ్రపత్రికా రచయితల కష్టసుఖములను ప్రభుత్వం వారికి విన్నవించుటకు గాను 27-10-37 తేదీ బెజవాడలో సమావేశమైన ఆంధ్రపత్రికా రచయితల (జర్నలిస్టుల) సంఘము వారు తమ పక్షమున కొందరిని రాయబార వర్గంగా ఎన్నుకొనిరి.

నిన్నటిదినము పదరు రాయబార వర్గసభ్యులు శ్రీయుత గాడిచర్ల హరి సర్వోత్తమ రావుగారి నాయకత్వాన ప్రచురణశాఖామాత్యులు గౌ॥ యస్. రామనాథన్ గారిని సందర్శించారికి తమ కోరికలను గూర్చి చెప్పుకొన్నారు. వారు సమర్పించుకొన్న వినతి పత్రంలో ముఖ్య విషయములు:—

ఇండియన్ పెనల్ కోర్టు 124 ఏ- శిక్షను రద్దుచేసే అధికారం కేంద్రప్రభుత్వమునకే కలదని మాకు తెలిసి వున్నప్పటికీ, పదరు శిక్షను క్రింది ప్రాసిక్యూషనులను కాంక్షసుచేసే అధికారం స్థానిక ప్రభుత్వానికి వుండటంచేత, ఆ అధికారిత్వ ఈశిక్షను ప్రభుత్వంవారు అనులు జరుప వలదని ప్రార్థిస్తున్నాము. కాంగ్రెసు ప్రభుత్వతాల ప్రధాన సూత్రము, కాంగ్రెసు మతము, దౌర్జన్యరాహిత్యమై నందున 124 ఏ. శిక్షనుకొందను అధికారుల చేతులలో, కొన్ని సందర్భాలలో దుర్వినియోగ పరుపబడటానికి అవకాశం వుంటుంది. కాబట్టి ఇంతగా నొక్కి వక్కాణిస్తున్నాము. 124 ఏ. శిక్షనును గురించి మేము తెలిపిన ఆక్షేపణను వార్తాపత్రికలు ముద్రణాలయాలనుంది సెక్యూరిటీలు అడగటానికి కూడా వర్తిస్తుంది.

మేజిస్ట్రేటులు, జడ్జీలు కేసులో తీర్పులు చెప్పినప్పుడు తీర్పునుపూర్తిగా చదివేటట్టున్నూ వాటియొక్క మూలప్రతులను పత్రికా విలేఖరులకు అప్పుడే—వాటినుంచి అవసరమైన భాగాలను ఎత్తి వ్రాసుకొనుటకు గాను—అంద జేసెటట్టునను తగుమైన ఏర్పాట్లు చేయవలసినదిగ కోరుతున్నాము.

మండలాధికారుల విషయంలో ఒక ముక్క చెప్పాలి. వేర్వేరు ఆఫీసులలో నోటీసుబోర్డుల మీద వుంచవలసిన ప్రభుత్వ ప్రకటనలు వగైరా అనేక కారణాలచేత ఆలాంటి బడటంలేదు. అందుచేత, వార్తా పత్రికా విలేఖరులకు పదరు ప్రకటన ప్రతులను సరఫరా చేయతగిన సందర్భంలో, విలేఖరుల కోరికపైని ప్రకటన యొక్క అసలు ప్రతినిగాని, ఆఫీసు కాపీనిగాని విలేఖరులు వుపయోగించుకునేట్టు అనుమతి యివ్వవలెను. విలేఖరులు యజమానులక్రింద, వారియాజ్ఞల చొప్పున పనిచేయవలసినవారే గాని యజమానులు కారు. ఏదైన ఒక పత్రికలో ప్రచురింపబడ్డ సమాచారం అధికారులకు తృప్తికరంగా లేనప్పుడు, విలేఖరులవద్ద ఆవిషయమై వ్యాఖ్యానాలు, విమర్శలు చేయటం, వాన్ని గురించి ఆక్షేపించటము అంతసంభావ్యం కాదు కాబట్టి, విలేఖరులను అధికారులు తిన్నమైన గౌరవమర్యాదలతో చూడవలసిందిగ కోరుతున్నాము. ప్రభుత్వంవారు ఏర్పాటు చేసేటటువంటి సమస్తమైన పథకాలు మొదలైన వాటిల్లో పత్రికావిలేఖరులు కూర్చునితమ విధులను నిర్వర్తించగలందులకు తగిన వసతిని, సౌకర్యాలను కలిగించవలసిందని మా విన్నపము. ప్రస్తుతం మండలాల్లో చాలాచోట్ల ఈ వసతులు లేవు

తక్కిన ఉద్యోగస్థుల విషయంలోవలెనే, పత్రికారచయితల విషయంలోకూడా వారి యొక్క వృత్తిలోవుండే కష్టసుఖాలను, వారు ప్రతినిత్యం పనిచేయవలసిన సమయ సందర్భాలన్నింటిని, ప్రభుత్వంవారు గమనించవలసిది అవసరమని విన్నవిస్తున్నాము.

ఈ క్రిందివిషయం కేంద్రప్రభుత్వంవారి అధికారానికి లోబడినది. కాబట్టి స్థానిక ప్రభుత్వంవారు దీనినిగూర్చి కేంద్రప్రభుత్వానికి శిఫార్సుచేయవలసిందిగ కోరుచున్నాము.

సాధారణంగా పత్రికకు పంపేవార్తలకు తపాలా ఖర్చు 0-0-6 అయివుండగా, ఆలస్యంగా పోస్టు చేసినప్పుడు (లేటుఫీజుగాను) ఒక అణా బిళ్ల అదనంగా వేయవలసివస్తున్నది. ఇది కేవలం అపందర్భంగావున్నది కాబట్టి దీనినిరద్దుచేయాలి. అంతే కాకుండా ఈరాష్ట్రంలోగాని, రాష్ట్రం వెలుపలగాని వుండే రిజిస్టర్డు వార్తాపత్రికలకు నేటికైనా పంపే వార్తలకు లేటుఫీ అనేదే లేకుండావుండేట్టు కేంద్రప్రభుత్వంవారిని కోరాలి. ఇది చాలా స్వల్పవిషయంగా కన్పించవచ్చు, కాని ఏ వేళగానివేళనో, మెయిలు అందుకొని, తన వుత్తరాలు అందులో వేయవలసివచ్చే విలేఖరికి ఈ లేటుఫీ చిక్కు చాలా బాధిస్తుంది.

స్థానిక, పురపాలకసంఘముల అధికారులు తమ సమావేశాలకు ముందుగా, సభ్యులందరికి వలెనే పత్రికా విలేఖరులకుకూడా సమాచార్యక్రమము వగైరా ప్రతులను సరఫరాచేసేట్టుగ ప్రభుత్వంవారు ఉత్తరువులు చేయుచేడుతున్నాము.

మదరాసులో సభా తీర్మానములు

మదరాసు, డిశంబరు 30:—

ఆంధ్రపత్రికా రచయితల సంఘముతరపున గౌ. ఎస్. రామనాథను మంత్రిగారిదగ్గరకు రాయబారము పెడలిన సందర్భమున హాజరయిన విలేఖరులందరును నిన్నను తంబుశెట్టిపీథి మాడ రసు కాఫీహోటలులో సమావేశమయి యీ దిగువ తీర్మానములు గావింపబడెను. ఎస్. వి. సుబ్బారావుగారు అధ్యక్షత వహించిరి.

1. మదరాసు సోషలిస్టు సంఘ కార్యదర్శి బి. శ్రీనివాసరావుగారు స్థాపింపదలచిన వారపత్రికపై ప్రభుత్వమువారు దరావతుగోరుట బాగులేదనియు, ప్రభుత్వమువారు యీవిషయం పునరాలోచన చేయవలెననియు తీర్మానించబడెను.

గాడిచర్ల హరిసర్వోత్తమరావుగారు "జర్నలిస్టు అనిపత్రికను స్థాపించుటకు నిశ్చయించినందుకు వారిని అభినందించుచు, పత్రికారచనయందు అభిమానము గలవారందరు వారికి తోడ్పడవలెనని కోరుచు తీర్మానించబడెను.

మదరాసులో లంకపత్యంగారును, కర్నూలు విశాఖపట్నం జిల్లాలలో ఎస్. వి. సుబ్బరావు, జి. వి. పున్నయ్య శాస్త్రిగార్లును తూర్పు, పడమర గోదావరులందు ఎం. హనుమంతరావుగారు, అనంతపురం జిల్లాలో టి. వి. కృష్ణరావుగారును, ఆంధ్ర జర్నలిస్టు జిల్లాసంఘములను స్థాపింపకోరబడిరి. వారికి తోడ్పడ లందరు తోడ్పడ ప్రార్థింపలు.

ఆంధ్రపత్రికా రచయితసభ గుంటూరులో తప్పక నెలవులందు జరుపుటకు గుంటూరు జిల్లా సంఘమువారి ఆహ్వానము అంగీకరింప బడినది.

పత్రికా రచయితులందు తగిన కట్టుబిట్టములతో సంఘములనేర్పరచుకొనవలెనని దెల్పుచు లంకపత్యంగారు ఉపన్యసించిరి.

నిరుద్యోగబాధ తొలగింపవలె

నూతనరాష్ట్ర ప్రభుత్వమువారు పత్రికా రచయితులకు తోడ్పడి, వారి నిరుద్యోగబాధతొలగించు సాధన మార్గయవలెనని జి. వి. పున్నయ్య శాస్త్రిగారుపన్యసించిరి.

అధ్యక్షులు తమ ఉపన్యాసమునందు ప్రభుత్వమువారి వయోజనవిద్యావిభాగము పత్రికా రచయితులకుకూడ్గొంతపని కల్పించగలదని ఆశించిరి. జిల్లా ఉద్యోగులు కొందరు పత్రికారచయితులను గౌరవించకుండుటను నిరసించిరి. గవర్నరులు పత్రికా ప్రతినిధులను ఆహ్వానించి సంప్రదించు చుండ జిల్లా ఉద్యోగులిట్లు చేయుట బాగు లేదనిరి. చిన వెంకటేశ్వర్లు అచ్యుతరామనుగార్లు కూడ ఉపన్యసించిరి.

ఋణపరిహారపు బిల్లు

సెలెక్టు కమిటీచర్చ పూర్తియైనది

మదరాసు, డిశంబరు 30:—

వ్యవసాయదారుల ఋణపరిహార చట్టము సెలెక్టు కమిటీవారు నేడు రాత్రి 2-30 గ. సమావేశమయి 4 గంటల వరకు పరిశీలనలగూర్చి చర్చించి పని పూర్తిచేసి నివేదిక సంతకములు చేసిరి. వీరి నివేదిక రేపు మంచుకునని ప్రచురణ శాఖ మంత్రిగారు దెలిపిరి.

తొలిరోజు చర్చాఫలితముగ చేయబడిన మార్పులగూడ రిగి పరిశీలింపబడినదనియు, వడ్డీలు 1937 అక్టోబరునుండి రద్దు అగునని అసలు చట్టమునందుగల నియమము అంతకు పూర్వము రెండేండ్ల క్రిందటినుండియే రద్దగునుగాని మూడేండ్లపూర్వమునుండి కాదని కమిటీవారు శిఫార్సుచేసినట్లు తెలియుచున్నది.

రోమన్ క్యాతలికుల మహాసభ

మదరాసు, డిసెంబరు 30:—

మద్రాసు ఐలెండు గ్రౌండులో నిర్మింపబడిన ప్రత్యేకపందిరిలో జరుగుచున్న రోమన్ క్యాతలికుల మహాసభ రేపు ముగియును. రేపు సాయంకాలము హైకోర్టు సముద్రతీరము నుండి బ్రహ్మాండమగు ఊరేగింపుబయలుదేరి సమావేశస్థలమును చేరును. ఈమహాసభకు భారత దేశమంతటనుండి వచ్చినసుమారు 25000 మంది క్రైస్తవ మతసరురువులు మన్నసు వారు యీ ఊరేగింపులో పాల్గొనెదరు. ఐలెండు గ్రౌండులో ఊరేగింపుచేరిన తరువాత రోమపురినుండి పోపుగారు తమ ఆశీస్సులను రేడియో మూలమున దెలిపెదరు. ఈమహాసభకు పేపల్ లీగేటు, ఘనత వహించిన పీటర్ కాక్రిల్ గారు అధ్యక్షత వహించి నిన్న ఉపన్యాస మొసగిరి. తిరువాతి ఆర్చి బిషప్పు, తదితర క్రైస్తవసురువులు మాట్లాడిరి.

తపాలా ఉద్యోగుల రాయబారము

మదరాసు, డిసెంబరు 29:—

చెన్నరాష్ట్రీయ తపాలా ఉద్యోగుల సంఘాధ్యక్షులు శ్రీ టి ఏ. వి. నాథన్ గారు సంఘము యితర అధికారులు గల రాయబారము నేటి మధ్యాహ్న 12 గం పోస్టుమాస్టరు జనరలు ఆఫీసులో శ్రీ జి. వి బేవూరు పోస్టు టెలిగ్రాఫు డైరెక్టరుజనరలుగారిని కలిసి, తమ కష్టనిష్ఠురములను చెప్పుకొనిరి. డైరెక్టరుజనరలు వాటిని సావధానముగా ఆలోచించుచుట్లు దెలిపిరి.

(అ. ప్రె.)

విషాదప్రమాదము

మద్రాసు, డిశంబరు 30:—

సెంట్రలు స్టేషనులో కూలిపని చేయుచుండిన సుబ్బయ్యనాయుడు అను 50 ఏండ్లవాడు నిన్న ఉదయము మలబారు ఎక్స్ప్రెసు రాగా బండిలో నుండి సామానులను దింపుగిరాకిని పట్టుకోవలెనని ఆతురతతో బండి నెక్కబోవగా ఆకస్మికము కాలుజారి అతడు ప్లాటుఫారము బండి మధ్య పడిపోయెను, ఆతని రెండు కాళ్లు నలగిపోయెను. చికిత్సకుగాను ఆసుపత్రిలో చేర్చబడెను. కాని అక్కడ మృతి నొందెను. ఈతడు ఆకస్మికమరణమునకు పాలైనటుల విచారణలో జూరీ వారు నిర్ణయ మొసరి.

తపాలాఛార్జి

హెచ్చింపునకు సమ్మతి

మంత్రి వర్గములో భారతీయ ప్రాతినిధ్యావశ్యకత

బర్మాభారతీయసమావేశము

రంగూను, డిశంబరు 29::—

బర్మాభారతీయ సంఘమునొక్క రెండవ సమావేశము నేడు ప్రారంభమయ్యెను.

బర్మావిభజనమువలనికీళ్లు

బర్మాభారతీయసంఘాధ్యక్షులను బర్మాశాసన సభలో భారతీయపక్షమున కుపనాయకులును, ప్రస్తుతసమావేశ సన్మాన సంఘాధ్యక్షులును అగు ఆర్. జి. అయ్యంగారిట్లుపన్యసించిరి:—

"ఇండియా నుండి బర్మా విడిపోవుటవలన, బర్మాకు గొప్ప మేలు గలుగునని పరిపాలకులు విభజనానుకూలురుగా బర్మాప్రజలనొప్పించుటకు పురికొల్పిన ఆశయేతప్ప ఇంతవరకు ఇండియా నుండి విడివడుటవలన బర్మాఎట్టి మేలును పొందలేదు. కాని విభజనవలన అనగా బర్మాను ఇండియానుండి విడదీయుటవలన కలిగిన అనేక నష్టములు మాత్రము అనుభవమునకు వచ్చెను.

(1) ఈ నష్టములలోకెల్ల అగ్రగణ్యమయినది ఇండియాకు బర్మాకు మధ్యతపాలాతంతిచార్జీలు విభజనకు ముందుకంటె హెచ్చుట.

(2) వివాహము, ఆస్తిపంపకమణము, స్థిరనివాసపుహక్కు బదలాయింపు ఈవిషయములకు సంబంధించిన బిల్లులలో కొన్ని బర్మాభారతీయుల కపకారములుగా నున్నవి. కొన్ని ప్రత్యక్షముగా అట్లు లేకున్నను నిగూఢముగా అట్టివియైయున్నవి. బర్మాభారతీయుల బిడ్డలకు తగిన విద్యావకాశములు కల్పింపబడుటకు వారికి ఇచ్చుట ఉద్యోగములు దొరకుటకు, చాల ఆందోళన కలుపవలసి యున్నది.

ఉద్యోగములలో తగినపాలు

అధ్యక్షులను ఎస్. ఏ. ఎస్. త్యాగ్జి గారు, బర్మా ఇండియా వర్తకపుటొడంబడికయు బర్మాకు భారతీయులను వలసరానిచ్చుటగూర్చి చేసుకొన్న ఒడంబడికయు సంతృప్తికరముగా పనిచేసెనని అంగీకరించిరి. వాటి మూడేండ్ల కాలపరిమితి ముగిసినతరువాత గూడ వాటి కాలపరిమితిని పొడిగించి, మార్పులుచేయకుండ వాటినే అమలుపరుచుట శ్రేయస్కరమనిరి

బర్మాలో స్థిరనివాసులకు భారతీయులకు బర్మాలో ప్రభుత్వోద్యోగములు లభించుటలేదు. స్థిరనివాస మేర్పరుచుకొన్న విశేషములు విషయము (అనగా భారతీయులవిషయము గూడ) విచారించి వారి హక్కులను నిర్ణయించుటకు బర్మా ప్రభుత్వము ఒక కమిటీని ఏర్పరుపవలెను. అల్పసంఖ్యాకప ఘములప్రతినిధి యొకని మంత్రిగా గైకొనినే ఆ సంఘములకు సంతృప్తి కలుగును - అని వారు నుడివిరి. సమావేశములో పాల్గొన్నవారిలో రామానందధట్టర్జీగారు, చెట్టినాడుంకుమారరాజా, ఎస్. హాజీ గార్లు కలరు.

తీర్మానములు

గాంధిగారి ఆరోగ్యాభివృద్ధికి సంతోషము వెలిబుచ్చి, సమావేశ మిరిందితీర్మానములు కొనరించెను:—

(1) ఇండియాకు బర్మాకు మధ్య తపాలా తంతిఛార్జి హెచ్చింపబడెను (బర్మా ఇండియా వేరగుటవలన కల్గిన నష్టము). ఈఛార్జి హెచ్చింపు ఇండియా బర్మావర్తకపు టొడంబడికకు విరుద్ధము. కావున ఇండియాప్రభుత్వము బర్మాప్రభుత్వము కలిసి ఈహెచ్చింపులను రద్దుచేయవలెను.

ఉద్యోగములగురించిన తీర్మానము

(2) బర్మాపబ్లిక్ సర్వీసుకమిషనుసభ్యతాపదవి ఖాళీయైనపుడుగాని ప్రస్తుతి పబ్లిక్ సర్వీసు కమిషనుకాలము పూర్తియై క్రొత్త పబ్లిక్ సర్వీసు కమిషను నియమింపబడునపుడు ఆక్రొత్త కమిషనులోగాని ఒకభారతీయుని సభ్యునిగా నియమింపవలెను.

హైకోర్టు జడ్జీలలో ఇరువురిని భారతీయులనే నియమించు ప్రస్తుతాచారమును మానుకొనరాదు ఇండియాలోనున్న బర్మీయులకు, బర్మాలోనున్న భారతీయులకు వారున్నదేశములో ప్రభుత్వోద్యోగములు పొందుటవిషయమున సమానమగు హక్కులుండవలెనని యే హ ఆశయము." అని తీర్మానింపబడెను.

బర్మా ఋణగ్రస్త రక్షణబిల్లును మొత్తము మీద ఆమోదించుచు, అప్పిచ్చినవారికి బిల్లులో తెలుపబడినరక్షణలు చాలవని అభిప్రాయము తెలుపు తీర్మానము చేయబడెను. (అ ప్రె.)

మద్రాసు రైతుసమావేశము

మద్రాసు, డిసెంబరు 30:—

శ్రీబాగులో తిరుగా రేపు 31వ ఉ. 10 గంటలకు రాజధాని సభారైతుప్రతినిధులసమావేశమై సెలెక్టుకమిటీ వారి రిపోర్టును పరిశీలించెదరు. శ్రీవల్లభాయిపటేలుగారివద్దకు రాయబారమును పంపుటకు ఒకకమిటీని నియమించెదరు.

గండవరపు హనుమారెడ్డి,
శ్రీబాగ్-మైసూరు, సభాసమావేశకులు.

సవరణ:— "అమెరికా మోటారు వ్యాపారము తగ్గుట" అను శీర్షిక క్రింద నిన్నటి పంచికలోని 7 వ తేదీ పుటలో 30 వేల యంత్రములు పని చేయవు అని పొరపాటున ప్రచురించితిమి. 30 వేల మంది పనివాండ్రు పని చేయరు అని ఉండవలెను.

ఋణపరిహారపుచట్టము

గ్రామ ఋణములు

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘ ప్రచురణము

మనదేశంలో రైతుజనులకున్న అప్పుబాధ అతితీవ్రంగా వుంది. నిజానికి ప్రస్తుత పరిస్థితులలో అప్పు పుచ్చుకోకుండా రైతు కమతం చేయలేదు. రైతుకున్న ఆస్తియంతా భూములలోనే యుంటుంది. పరపతి రైతుకు చాలా అవసరం కాని ఇప్పటి ఋణమంతా ఏవిధంగానూ గిట్టుబాటుగాని పనులకోసం చేయబడింది. కమతంకోసమనేచేసిన అప్పుమొత్తం కొద్దిపాటిది. గిట్టుబాటయే వాటికోసం అప్పు చేయడంలో చెఱుపేమిలేదు. కొద్దోగొప్పో ఉపకారంగా గూడ వుంటుంది. అయితే ప్రస్తుతము ఈఋణభారం ఎట్టి పరిశ్రమకోసమూ వృత్తికోసమూ చేసినది కాదు. అందువలననే ఇంతగా బాధ.

ప్రభుత్వచట్టము: బిల్లువెట్టడానికి కారణాలు, ఉద్దేశ్యాలు

ఈ రాష్ట్రంలో ప్రధాన పరిశ్రమ వ్యవసాయం. వ్యవసాయ పరిశ్రమను చక్కబెట్టడమే ఈబిల్లులో వున్న ఉద్దేశ్యం ప్రత్యక్షంగా గాని పరోక్షంగాగాని ప్రజలందఱి కష్టసుఖాలు వ్యవసాయదారుని ఆర్థిక సౌష్ఠవముమీదనే ఆధారపడి వుంటాయి. వ్యవసాయకుని యిప్పటిస్థితి అందఱకూ తెలుసును. ఒకవేపు ఆదాయం క్షీణించిపోయింది. మరొకవేపు తాను తెచ్చుకొన్న బాకీల మీద వడ్డీ విపరీతంగా పెరిగిపోతున్నది. ఈదుస్థితి కంతకూ ప్రధానకారణం అప్పులు చెయడ, ప్రజల కాహారం సమకూర్చే జనులను దుర్భర ఋణబాధా విముక్తులను జేయడం తన బాధ్యతనుగ రైతరిగిన ప్రతి ప్రభుత్వానికిని విధ్యుక్తధర్మము. వ్యవసాయ పరిశ్రమలో సాలభద్రదాయిసారంగా వస్తున్న సైపుణ్యాన్ని రైతు వినియోగించుకో లేకుండా వుండడంగా అరైతుభూమి అంతా వ్యవసాయం అంటే ఏమీ ఎరుగని అప్పులవాళ్ళ కధీనమవుతూవుంటే ప్రభుత్వం చూస్తూ కూచోవడం భావ్యంకాదు. రాజీ మొదలైన పద్ధతులవల్ల ఏమీ లాభం కలుగలేదు, అందుచేతనే ఈతోవ త్రొక్కాల్సి వచ్చింది.

అసలులోకి బాకీవున్న మొత్తాన్ని చెల్లిస్తే ఈ బిలువల్ల పూర్తి అప్పు రద్దయిపోతుంది. 1987 అక్టోబరు 1 తేదీనుంచి నెల అర్ధరూపాయికన్న ఎక్కువ వడ్డీ చెల్లకు ఇంతకు ఎక్కువ వడ్డీలేటు జేసిన అప్పులమీద, అసలుకు రెట్టింపు వైనము చెల్లించినట్లయితే బాకీమొత్తమంతా తీర్చివేసినట్లే పరిగణింపబడవలసి వ్యవసాయము వృత్తిగా లేని వారికీ బిల్లు వర్తింపకుండా చేయబడింది. ప్రభుత్వానికీ, స్థానిక సంస్థలకు సహకారసంఘాలకూ కొన్నిజాయింటు స్టాకు బ్యాంకులకు చెల్లింపవలసిన బాకీల కీబిలు వర్తించదు. ఈబిల్లులో కోర్టులకెక్కి పనికేకుండా వుండేందుకు సులువుగా అవగాహన అయేందుకు ప్రయత్నించడమైంది.

బకాయిపడకుండా ఎప్పటికప్పుడు మక్తాలు చెల్లించేందుకున్నూ బకాయిమక్తాలు చెల్లించకుండా వుండేందుకున్నూ అవకాశములు చేయబడినవి.

ఏదో ఇల్లాంటి కారణం ఒకటి త్వరలోనే అమలులోకి వస్తుందని భయపడి అప్పులవాళ్లు బాకీదార్లను అప్పులను చెల్లించవలసినదిగా నిర్బంధించి కోర్టు డిక్రీలను పొందనట్లుగూడా ప్రభుత్వానికి తెలియవచ్చింది. అంచేతనే ఈ బిల్లులో సౌకర్యాలు 1987 అక్టోబరు 1 వ తేదీనుంచి అమలులో పెట్టవలసి వచ్చింది.

బిల్లు వివరములు

మద్రాసు రాష్ట్రము శాసనసభయందు ప్రవేశపెట్టబోవు బిలు పూర్తివివరం ఈక్రింద నొసంగుచున్నాము.

మద్రాసు శాసనసభా నిబంధనలలో 78 వ రూలు ప్రకారము ఈక్రింది బిల్లు దాని ఉద్దేశములు కారణములతోపాటు ప్రజలకు తెలియుటకొరకు ప్రకటింపబడినది

మద్రాసు రాష్ట్రములో ఉన్న ఋణగ్రస్తులైన వ్యవసాయదారుల సహాయార్థము ఈక్రింది ప్రకారము చట్టముచేయుటమైనది.

1. ఈ చట్టము 1938 వంబత్సరం మద్రాసు వ్యవసాయదారుల సహాయచట్టము అనుపేరున వ్యవహరించవచ్చును.

2. ఇది మద్రాసురాష్ట్రమునకంతటికిని వర్తించును.

నిర్వచనములు

3 సందర్భమునుబట్టి, విషయమును బట్టి యింకొక అర్థమువున్న నేతప్ప ఈ క్రిందిపదములకు ఈ అర్థములనే చూచుకోవలెను.

(అ) 'వ్యక్తి' అనగా ఒక ప్రత్యేక మనిషిగాని, హిందూ అవిభక్త కుటుంబమునకుగాని, మలబారు తార్వాడి తావాళ్ళు, అయితాంతా కుటుంబమునకుగాని అన్వయించును కాని, ఒక ఉమ్మడి సంస్థకుగాని, ధర్మమతిసంస్థకుగాని, ఇన్ కార్పొరేటు చేయబడనికంపెనీకిగాని సంఘమునకుగాని చెందదు.

(ఆ) వ్యవసాయదారు అనగా

(క) మద్రాసు రాష్ట్రములో వ్యవసాయ భూమికిగాని, తోటభూమికి హక్కుదారై రాష్ట్రప్రభుత్వమునకు ఆ భూమిమీద భూమి పన్ను కట్టువాడు. ఈ భూమిపన్ను అనగా ఇందులోనికి సెస్సులు, క్విట్ రెంటులు వచ్చును. కాని పైభూములు మునిసిపాలిటీలో గాని కంటోన్మెంటులోగాని యున్నయెడల ఈ నిర్వచనములోనికి రాదు.

(ఖ) మరియును 1908 మద్రాసు ఎస్టేటు లాండు యాక్టు ప్రకారము ఒక భూస్వామిక్రింద కవులుదారుగాకాని, రైతుగాకాని, పట్టాదారుగాకాని ఉండువారుకూడ వ్యవసాయదారేయని భావించవలెను.

(గ) 1928 మలబారు టెనన్సీ చట్టప్రకారము భూమి ఉన్నవాడు.

(ఘ) పైన (క), (ఖ), (గ), నిబంధనలలో తెలుపబడిన వ్యక్తులవద్దనుండి పైభూములకవులు పుచ్చుకొన్నవాడు అనికూడ అర్థము.

వ్యవసాయదారులు కానివారు

ఈ క్రిందివనులు చేసినయెడల వారిని వ్యవసాయదారులనుటకు వీలులేదు

(1) 1938 మార్చి 31 తేదీనో అంతమగు మూడుఆర్థిక సంవత్సరములలోను 1922 ఇన్ కమ్ టాక్సు యాక్టుప్రకారము కాని, సంస్థానపు ఇన్ కమ్ టాక్సు చట్టప్రకారము కాని, ఇన్ కమ్ టాక్సు కట్టువారిది వర్తించదు.

(2) 1938 మార్చి 31 తో అంతమందు రెండు ఆర్థిక సంవత్సరములలోను ఆయమాసములకు అర్ధరూపాయికంటె హెచ్చుని సంవత్సరమునకు ఒకరూపాయికంటె హెచ్చుకాని 1920 మద్రాసు జిల్లా మునిసిపల్ చట్టము రీత్యానో లేక మద్రాసు స్థానిక సంస్థల చట్టము ప్రకారముగానో లేక 1919 మద్రాసు సిటీ మునిసిపలు యాక్టుప్రకారముగానో లేక బ్రిటిష్ ఇండియాలోను, భారత సంస్థానములలోను, విదేశ సంస్థానములలోను గల స్థానిక సంస్థల రూల్సు ప్రకారముగానో వృత్తిపన్ను కట్టువారు వ్యవసాయదారులు కాజాలరు.

(3) 1938 మార్చి 21 వ తేదీనో అంతమగు రెండు ఆర్థిక సంవత్సరములలోను 1920 మద్రాసు జిల్లా మునిసిపాలిటీ చట్టరీత్యాకాని, 1920 మద్రాసు స్థానికసంస్థల చట్టరీత్యాకాని, 1919 మద్రాసు సిటీ మునిసిపలు యాక్టురీత్యాకాని, 1924 కంటోన్మెంట్సు యాక్టురీత్యాకాని, లేక బ్రిటిష్ ఇండియాలో, స్వదేశ విదేశ రాష్ట్రములలోని స్థానిక చట్టములరీత్యాకానివ్యవసాయయేతరభూములకుగాని, ఆస్తికిగానీ, ఇంటికిగాని పన్ను విధించబడినయెడల వ్యవసాయదారుగా చేరదు. ఆ ఆస్తి ద్వారాకాని ఇందుద్వారాకాని వచ్చు సాలుపరి ఆదాయము రు 600 లు గాని అంతకుమించిగాని ఉన్నపుడే ఈ (3) వ రూలు వర్తించును.

[అనగా రు 600 లు తక్కువ ఆదాయము వచ్చుచు, ఇంటిపన్ను కట్టినయెడల అతడు వ్యవసాయదారే అనబడునన్నమాట]

(4) 1908 ఎస్టేటు లాండు ఆక్టుప్రకారము భూస్వామిగాఉండి రు 500 లకంటె హెచ్చు పేష్ కష్ గాని, రు 100 లకంటె హెచ్చు క్విట్ రెంటు, జోడీ, కట్టుబాడీ, పాలుపట్టువంటి పన్నులుగాని (1929 మలబారు టెనన్సీయాక్టుద్వారా కట్టు-వి) లేక రాష్ట్ర ప్రభుత్వమునకు రు 500 కంటె ఎక్కువ పాలుపరి పన్ను కట్టువానికిగాని ఈచట్టములోని వ్యవసాయదారు పదము వర్తింపదు.

వివరణము

(3) వ నిబంధనలోని సాలుపరి ఇంటి అద్దెకాని, భూమి ఆదాయముగాని ఈక్రింది మరతుల ప్రకారము నిర్ణీతమగును.

1. ఏసాలుపరి ఆదాయములబట్టి పన్నులు కట్టినయెడల, ఆసాలుపరి ఆదాయము అని తెలిసికోవలెను.

2. అసలు ఆస్తుల క్రయము విలువలనుబట్టి పన్నులు కట్టబడినయెడల ఆక్రయపు విలువలో 100 కి 5 వంతులు అని తెలిసికోవలెను.

3. ఇతరములైన సందర్భముల నిర్ణీతమైన పద్ధతుల ప్రకారము ఆ సందర్భములలో యేర్పరచిన మొత్తము సాలుపరి ఆదాయములే యని తెలుసుకోవలెను.

(ఇ) 'బాకీ' (అప్పు) అనగా వ్యవసాయదారునుండి రొక్కరూపముగాగాని, వస్తురూపముగాగాని, డిక్రీద్వారానో, సివిల్, రెవెన్యూ కోర్టు ఉత్తరువుల ప్రకారముగానో, మరితర కారణములవల్లనో రాబట్టగలిగిన మొత్తము అని తెలిసికోవలెను. ఇందులో (ఈ) నిబంధనలో తెలుపబడిన 'శిస్తు' అర్థము కాదు

(సశేషము)

స్థానికవార్తలు

చెన్నపురియందు దీపాలు వెలిగించువేళ

రేపు 31 వ తేదీ సాయం. 6-28 గం.
జనవరి 1 వ తేదీ సాయం. 6-28 గం.

మదరాసు కార్పొరేషను రేడియోసంగీతము

రేపు 31 వ తేదీ సాయంకాలము 5 గంటల నుండి 7 గంటలవరకు మిస్ కే. కోచమ్మాళ్ గారు - దక్షిణదేశపు సంగీతము (గాత్రము.)

జనవరి 1 వ తేదీ సాయంకాలము 5 గంటల నుండి 7 గంటలవరకు స్వరకిన్నెర, మిస్ పద్మావతి పాలిగ్రామ్ గారు - హిందూస్థానీసంగీతము (గాత్రము.)

అఖిలభారత స్వదేశీ ప్రదర్శనము

మదరాసు, డిశంబరు 29:—

సర్ ఆర్. కే. షణ్ముగంచెట్టి, గౌ॥ న్యా. వి. పాండురంగరావు, గౌ॥ న్యా., కే. పి. లక్ష్మణరావు, గౌ॥ న్యా., మాధవన్ నాయరు, గౌ॥ సర్ జే విడ్ దేవదాసు, గార్లును, పరిశ్రమల డైరెక్టరు గారు హెచ్. సి. వాష్పర్తుగారును నేడు పై ప్రదర్శనమును సందర్శించిరి.

మద్రాసు సంగీతసమావేశము

పై సమావేశ పందిలిలో రేపు 31 వ తేదీసాయంకాలము 4-30 గంటలకు శ్రీమాంస చిదంబర భాగవతులవారిచే పాల్గుకా పట్టాభిషేకము హరికథాకాలక్షేపము జరుపబడును.

రాత్రి 8-30 గంటలకు గ్వాలియర్ వాస్తవ్యులు బషీర్ ఖాన్ గారి హిందూస్థానీ సంగీత ప్రదర్శనము జరుగును.

శ్రీ వల్లినాటకము:— మైలాపూరు రసికరంజనీసభయాజమాన్యమున రేపు 31- వ తేదీ సాయం. 5-30 గం మైలాపూరు యందలి సుందరేశ్వరరుహాలులో అరవములో శ్రీ వల్లినాటకము ప్రదర్శింపబడును. శ్రీ యస్. సుబ్బయ్య భాగవతులవారు, శ్రీమతి పి. యస్. శివభాగ్యం. గార్లు ముఖ్యపాత్రలను ధరింతురు.

ఆరోగ్య ప్రచారము:— ఆరోగ్య ప్రాధాన్య సమితి యాజమాన్యమున రేపు సాయంకాలము 6 గంటలకు శ్రీరాములు నాయుడు పార్కులో ఆరోగ్యము, మరియు టీ కాలు గూర్చి ఉపన్యాసము లొసగబడును. డా॥ యం. కే. పాండురంగం, డా॥ పి. వెంకట్రామయ్య శ్రీ డి. వి. మురహరిరావుగార్లు సభయందు పాల్గొనెదరు

రాకపోకలు

మదరాసు, డిశంబరు 29:—

గౌ॥ యామాబు పానేనుగారు పల్లిపు వర్యుక్షమంత్రి నీడామంగళంనుండి నేడుదయమున చెన్నపురికి తిరిగివచ్చిరి.

తపాలా ప్రకటన:— మారిషసుకు బట్టేవియా మీదుగా పంపబడు టపా మద్రాసు జనరలుపోస్టాఫీసునందు జనవరి 4 వ తేదీ సాయం 6-25 గం. కట్టబడును

సర్దారు పటేలుగారు

మద్రాసు, డిశంబరు 30:—

సర్దారు వల్లభాయి పటేలుగారు తన కూతురితో బొంబాయినుండి నిన్న సాయంకాలము చెన్నపురికి వచ్చిరి. గౌ॥ డా. టి. యస్. యస్ రాజన్ పబ్లికు హెల్తు మంత్రి మరియితర కాంగ్రెసు వాదులు స్టేషనునందు పటేలుగారికి స్వాగతి మొసగిరి సర్దారు పటేలుగారు రేపు వుదయమున మద్రాసునుండి బొంబాయికి వెళ్లెదరు.

శ్రీ॥ శ్రీ॥ దక్షిణామూర్తిపిళ్లెగారి చిత్రపట ప్రతిష్ఠ

రేపు సాయంత్రం 4½ గంటలకు జగన్నాథ భక్తసభవారి వేదనిలాపపుహాలులో సుప్రసిద్ధ మృదంగికులగు శ్రీ॥ శ్రీ॥ దక్షిణామూర్తిగారి చిత్రపటమును పైగరు పరదాదారిగారు బహిర్గతమొనరింతురు. తిత్సిందర్భమున ఈ క్రింది వారిచే పాటకచ్చేరి జరుపబడును

జి ఎన్. బాలసుబ్రహ్మణ్యం గాత్

రాజమండ్రిలో బాణసంచా ప్రమాదము

ముగ్గురిని పోలీసువారు ఎరస్టుచేయుట

(స్వకీయవిలేఖరి)

రాజమండ్రి, డిశంబరు 29:—

డిశంబరు 27వతేదీన జరిగిన బాణసంచా ప్రమాదసందర్భమున చిన్నబోయిన పోతిగాజు, షేకు నిలాలుసాహెబు, షేకు నన్నాసాహెబు గార్లను ఇండియన్ పీనల్‌కోడ్డు సెక్షను 304-ఏ క్రింద ఎరస్టుచేసిరి.

గవర్నమెంటు అనుమతికి జెందిన డాక్టరు యస్ యస్. శాస్త్రిగారును, లేడీ డాక్టరు పి. మహాలక్ష్మమ్మగారును, ప్రయివేటు వైద్యులగు డా॥ చిట్టూరి పత్తిరాజుగారును, ఆనరరీ అసిస్టెంటు సర్జనుగారగు డా॥ ఛాయరాజు రామచంద్రరావుగారును, డా॥ ఆర్. సుబ్బరామయ్యగారును పట్టణ కాంగ్రెసు సంఘాధ్యక్షులగు డా॥ ఏ. ఏ. నాగేశ్వరరావుగారును, శెలవు మీద వచ్చిన యస్. సుంకవిల్లి ఐ. యం. యస్. గారును, దుర్భరావస్థలో నున్నవారికి ప్రథమచికిత్స నొసంగిరి. కాకినాడనుండి జిల్లా మెజిస్టరు ఆఫీసరుగారగు కెప్టన్ షెప్పర్డుగారు నిన్న ఉదయము 4 గంటలకు వచ్చి సాయంకాలము వరకుండి తగిన చికిత్సను చేసిరి.

బాణసంచా ప్రమాదసందర్భమున చెన్నపురి వాస్తవ్యుడగు దొరస్వామియాయకరు (30 సంవత్సరముల వయస్సు ఎన్నిరూపాయకలవాడు) అను వాని నిమిత్తము పోలీసువారు వెదుకుచున్నారు. కాని అతను యింతవరకు దొరకలేదు.

నిన్న ఆసుపత్రిలో నొకరు చనిపోయిరి. వీరితో కలిపి బాణసంచా సందర్భమున చనిపోయినవారి సంఖ్య తొమ్మిది అగును.

విద్యాశాఖా డైరక్టరుగారి పర్యటనము

గుంటూరుజిల్లాలో విద్యార్థులసమ్మేళనమును గూర్చి విచారణ గావించుట

(స్వకీయవిలేఖరి)

చీరాల, డిశంబరు 27:—

మద్రాసు విద్యాశాఖా డైరక్టరు ఆర్. ఎం. స్టాతం ఎం. ఏ. సి. ఐ ఇ గారు, మద్రాసు ఉత్తరడివిజనుస్కూళ్ల ఇన్‌స్పెక్టరగు డి ఎస్. రెడ్డి ఎం. ఏ, (ఆక్సు) డెప్యూటీ డైరెక్టరు (ఎలిమెంటరీ స్కూల్సు) గుంటూరు డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ కౌన్సిల్ ప్రెసిడెంటు త్రియుత పాములపాటి వెంకటకృష్ణయ్యగార్లతో యీ వారములో యీజిల్లాలో పర్యటనము జరిపిరి. వీరు తెనాలివెళ్లి అచ్చట ఇటీవల తెనాలి హైస్కూలులో జరిగిన విద్యార్థుల సమ్మేళనము విషయములో సమగ్రము విచారణ గావించిరి. ఆ సందర్భములో డైరక్టరుగారు స్కూలు అధికార్లయొక్కయు, గ్రామస్థులయొక్కయు, విద్యార్థులయొక్కయు ప్రతినిధులతో పూర్తిగా సంభాషణలు జరిపిరి. స్కూలు హెడ్‌మాష్టరు ఉపాధ్యాయులతో గూడ ప్రసంగించిరి. ఏలిమెంటరీ విద్యా విధానమును గూర్చి డైరక్టరుగారును, డిప్యూటీ డైరక్టరుగారును పాములపాటి కృష్ణయ్యగారితో సంభాషించిరి. వారిని అందు విషయమై కొన్ని ప్రశ్నలడిగిరి. అక్కడినుండి డైరెక్టరుగారు తన పరివారముతో వేటపాలెము వెళ్లి అచ్చట నిర్మింపబడుచున్న బుచ్చమ్మ హయ్యరు ఏలిమెంటరీ స్కూలు భవనమునకు అనేకమంది ప్రేక్షకుల సమక్షములో శంకుస్థాపన మహోత్సవమును గావించిరి. అంతట డైరక్టరుగారు వాడరేవుకుపచ్చి అక్కడ మధ్యాహ్నము చేసిరి. వీరు ఇక్కడ [illegible] వరకు ఉన్నారని తెలియజేస్తున్నారు.

భారతదేశములో సైన్సుబోధ

చాలసంతృప్తికరముగా నున్నది

సర్ జేమ్సు జీగారి స్నాతకోపన్యాసము

కాశీ విశ్వవిద్యాలయము పట్టప్రదానసభ

కాశీ, డిశంబరు 28:—

కాశీ విశ్వవిద్యాలయ పట్టప్రదాన మహోత్సవమునకు 20 వేలమంది విచ్చేసియున్నారు. విశ్వవిద్యాలయ ప్రోచాన్సెలరు అగు కాశీమహారాజుగారధ్యక్షత వహించిరి.

సైన్సు కాంగ్రెసులో పాల్గొనుటకు ఇంగ్లండునుండి ఇండియాకువచ్చినవిదేశీ సైన్సునిపుణుల బృందమునకు నాయకులగు, సర్ జేమ్సు జీన్‌గారు స్నాతకోపన్యాస మొసగిరి. వారికిని వారిబృందములో ఇతరులగు సర్ ఆర్థర్ ఎడింగ్టను, డా॥ ఆస్టన్, ప్రొఫెసరు బాలీ బ్లాక్‌మెన్; ప్రొఫెసరు జంసక్రుగార్లకును సన్మానపూర్వకముగా డా॥ బిరుదము లొసగబడెను.

రాంపూరునవాబు, తిరిఘర్వాల్, డాక్టరు గంగానాథ్‌జా, లీడరుపత్రికా సంపాదకులగు డాక్టరు చింతామణి, గౌరీశంకర్ హరీశ్చంద్రజాగార్లకును డాక్టరుబిరుదము లొసగబడెను.

మైసూరు మహారాజుగారికి బిరుదము

తిరువాంకూరు సీనియర్ జూనియర్ మహారాణీలకును, మైసూరు ఉదయపూరు కొచ్చిన్ మహారాజులకును, బికనీరు మహారాణికిని బిరుదము లొసగినటు ప్రకటింపబడెను. కాని వీరు కొన్నికారణములచే హాజరు కాలేకపోయిరి. విద్యార్థులకు, విద్యార్థినులకు మొత్తము 771 మంది విద్యార్థులకు పట్టము లొసగబడెను.

సైన్సు నిపుణులకు మాళవ్యాగారి స్వాగతము

ప్రపంచ విఖ్యాతులగు సైన్సునిపుణులకు పలుకరించుచు మహాభాగ్యముతమ విశ్వవిద్యాలయమునకలిగినందుకు సంతోషము వెలిబుచ్చి, విద్యార్థులను భూతదయ అలవరుచుకొనవలసినదని విశ్వవిద్యాలయ ప్రోచాన్సెలరగు పండిత మదనమోహన మాళవ్యాగారు పలహా యిచ్చిరి.

సైన్సునిపుణుని ఉపన్యాసము

తరువాత సర్ జేమ్సుజీన్సుగారుపన్యసించుచు సైన్సు ఎన్నివిధముల ఉపయోగపడు ననువిషయమేగాక ఈ ఉపయోగములను కనుగొనుట నేటిపైన ఆధారపడియున్నదో ఆ మూలసిద్ధాంతములు గూడ విద్యార్థులు తుణ్ణముగా నేర్చుకొనవలసినదేననియు, సైన్సు మూలసిద్ధాంతబోధ ఇండియాలో చాల సంతృప్తికరముగా నున్నదనియు అభిప్రాయపడిరి. సైన్సు కనిపెట్టు సాధనములు సిద్ధాంతములు పర్యకాలమునకు పనికివచ్చును గనుక సైన్సు పరిశోధకుని కార్యముయొక్క ఫలితము శాశ్వతమైనదనిరి. తరువాత ఖగోళశాస్త్రము నేటికాలము ఎట్లు విపరీతముగా అభివృద్ధి పొందెనో ఎరిగించిరి.

50 వేల విరాళము

అనంతరము 50 వేలు కచ్చి మహారాజుగారు విశ్వవిద్యాలయమునకు విరాళముగా నిచ్చినట్లు మాళవ్యాగారు ప్రకటించిరి. (అ. ప్రె.)

ఏలూరుజిల్లాబోర్డు పరిపాలన

కాంగ్రెసు విచారణసంఘమువారి రాక

(స్వకీయవిలేఖరి)

తాడేపల్లిగూడెం, డిశంబరు 28:—

ఆంధ్రదేశమందలి కాంగ్రెసుజిల్లాబోర్డుల పరిపాలన మెట్లున్నదీ విచారించి రిపోర్టు పంపుటకు లోగడ ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘమువారిచే నియమింపబడిన విచారణసంఘమువారు నిన్నటిరోజున యిచ్చటికి విచ్చేసిరి. లోగడ రెండు మూడుసమాజముల క్రిందట యీ సంఘమువారు యేలూరులో రెండుదినము లుండి చాల ప్రముఖులను విచారించియుండిరి. ఇపుడు మరల 27, 28 తేదీలలో యిచ్చట విచారణ జరుగుచున్నది. విచారణసంఘ సభ్యులగు శ్రీయుతులు, గొట్టిపాటి బ్రహ్మయ్య, పిడికిటి రామకోటయ్య, మల్లెంపూడి పల్లంరాజుగార్లతో మొదటి యితనూరును యిపు డిచ్చటికి రాలేదు. ఒక్క పల్లంరాజుగారు మాత్రమే విచారించుచున్నారు. నిన్నను, యీరోజునకు, చాలమంది జల్లాబోర్డుసభ్యులను, యితరప్రముఖులను విచారించిరి. విచారణ అంతగను చాల రహస్యముగా నుంచబడుచున్నది. బోర్డుఅధ్యక్షులగు శ్రీయుత దండు నారాయణరాజుగారిసమక్షముననే సాక్షులు విచారింపబడుచున్నారు. నారాయణరాజుగారు సాక్షులను అడ్డుప్రశ్నల వేయుచున్నారు. మొత్తముమీద నిన్నను, యీరోజునను భీమవరం, తాడేపల్లిగూడెంతాలూకాలలోని ప్రముఖులు చాలమంది సాక్ష్యముల నొసగిరి. విచారణ యీనెలాఖరులోపున పూర్తి అగుననియు, ముందునెలలో విచారణసంఘమువారి రిపోర్టు రాష్ట్రకాంగ్రెసుకార్యసంఘమువారి కందజేయబడునని యు రూఢిగా తెలియుచున్నది.

అఖిలభారత ఆర్థికమహాసభ

నైజాముగారి సందేశము

హైదరాబాదు (నైజాం), డిశంబరు 28.—

నేటి ఉదయము నైజాము రాష్ట్రములోని హైదరాబాదునందు సమావేశమైన అఖిలభారత ఆర్థికమహాసభ మద్రాసు విశ్వవిద్యాలయములోని ఆర్థికశాస్త్ర పండితుడగు డా॥ పి. జే. థామసుగారి అధ్యక్షతను సమావేశమయ్యెను. ఈ మహాసభకు నైజాముగారు యీ క్రిందిరీతిగా నొక సందేశమును పంపిరి:—

నైజాము రాష్ట్రములోని ఉస్మానియా విశ్వవిద్యాలయము నారాష్ట్రములో విద్యనువ్యాపింపజేయుటయే గాక, భారతదేశములోని యితర ప్రాంతములలోని విద్యాపీఠములతో సంబంధపన్నిన్నేళ్లనును పొందగల్గుచున్నది. ఇది నాకంతయును సంతోషదాయకము. ఈ సంవత్సరారంభమున ఇచట అఖిలభారత భౌతికశాస్త్ర మహాసభ జరిగియుండెను. ఇప్పుడు ఆర్థికశాస్త్రవేత్తలందరును ఇచట సమావేశమైరి. ఈ మహాసభయొక్క వ్యవహారచర్చలు నైజామురాష్ట్రములోని ఆర్థికాభ్యుదయమునకు తోడ్పడగలవని నా ఆశయము. భారతదేశములో సహజసిద్ధమైన సంపదావకాశములు కలవు. అట్టి అవకాశములను సద్వినియోగము చేసి భారతదేశమును ప్రపంచములోని యితరదేశాలతోబాటు ఉచ్చదశలోనికి తీసికొనివచ్చుటకు సాధనోపాయములను ఆర్థికవేత్తలు చూపవలెను.

సర్ అక్బరు హైదరీగారి ప్రారంభోపన్యాసము

నైజాముగారి కార్యనిర్వాహకవర్గముయొక్క అధ్యక్షులగు సర్ అక్బరుహైదరీగారు ప్రారంభోపన్యాసము నొసంగుచు యిట్లు చెప్పిరి:—

భారతదేశముయొక్క విజ్ఞానాభివృద్ధికిని, ఆర్థికాభివృద్ధికిని, స్వదేశసంస్థానములు గతశతాబ్దులయందు సహకారులైయుండినరీతిగానే యిక ముందుగూడ తోడ్పడగలవు. భారతదేశములోని వివిధప్రాంతములందుగల విశిష్టసంస్కార వికాసములు భేదించియున్నను, దేశమంతయును సమవికాసమును పొందుటకు ఆవిభేదమొక యాటంకము కాజాలదు.

భారతదేశమంతయును ఒక్కటే అవిచ్ఛిన్న దేశమై యుండినప్పటికిని, ఆయారాష్ట్రములయందు ప్రత్యేకమైన స్వతంత్రవికాసాభివృద్ధి కలుగవలెను. ఈధర్మతత్వము ననుసరించియే రాష్ట్రీయపరిపాలనాస్వాతంత్ర్యవిధానము క్రొత్తగా అమలుపరచబడినది.

కాబట్టి భారతదేశములలోని వివిధప్రాంతముల భిన్నతత్వమునకును, వికాసావసరమునకును, వ్యష్టిసమష్టిభావములకును ప్రకృతమైన సమన్వయముకలుగుటవల్లనే యీదేశము పురోభివృద్ధిని గాంచగల్గును.

ఈవిషయమును నైజాముగారు గ్రహించిరి. తమ స్వతంత్రసంస్థానముయొక్క సాంఘికసంప్రదాయములను, నైజసంస్కారమును యథావిధిగా కాపాడుచు యావద్భారతప్రజేయోభివృద్ధికి తోడ్పడవలెనని సంకల్పించిరి.

పదయహృదయులందరును ముఖ్యముగా ఆలోచింపవలసినది నిరుద్యోగసమస్యయై యున్నది. మనదేశములోని సహజసంపదావకాశములన్నింటిని వినియోగపరచి వ్యాపారపరిశ్రమలను వృద్ధిచేసినయెడల, జనులందరికిని చేతినిండపనికల్పింపబడగలదు. మనదేశములోని ప్రకృతి సిద్ధమైన పాడిపంటలను వస్తుసంపదను వినియోగించుటయేగాక, అట్టివస్తుసామగ్రి యుత్పత్తికి రాబోవు తరమువారు సమర్థులగునట్లుగా చేయుటకు విద్యాశిక్షణపద్ధతులను సంస్కరింపవలెను. ప్రస్తుత జీవిత పరిస్థితులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటకు అనుకూలముగా మన విద్యావిధానము సంస్కరింపబడవలెను. విద్యాధికారులు యీపనికి పూనుకొనవలెను.

నవాబు మహదీయార్ జంగు బహదూరుగారి స్వాగతోపన్యాసము

వివిధశాస్త్రవేత్తలు యావద్భారతదేశమునందియు హైదరాబాదుకు వచ్చి సమావేశమగుచుండుటవల్ల వివిధప్రాంతములలోని విద్వాంసులతో హైదరాబాదుకు సన్నిహితసంబంధము ఏర్పడుచున్నది.

స్వదేశసంస్థానములు అనేక ఆర్థిక వ్యవహారవిషయములలో బ్రిటిషు యిండియాతో ముడిపెట్టబడియున్నది. ఆ విషయము స్వదేశ సంస్థానములకు తెలియును. స్వదేశసంస్థానము లనునవి భారతదేశమునకు అక్కరకురాని అనుబంధములుగా నున్నవని భావించిన దినములు చాలాకాలము క్రిందటనే గడచిపోయినవి. భారతదేశము పలువిధములయిన విజ్ఞాన సంప్రదాయములకు నిలయమైయున్నవి. నైజాము రాష్ట్రములో వివిధమత విజ్ఞాన సంప్రదాయములు వెలసియున్నది. భారతదేశమునందుగల భిన్నతత్వములన్నియును ఈ నైజాము రాష్ట్రమునందు కొద్ది ప్రమాణములో ప్రతిబింబించుచున్నవి. ఇట్టి భిన్నత్వమునందే ఏకత్వము వెలసియున్నది. కనుక బ్రిటిషుయిండియాకును, నైజాము రాష్ట్రమునకును సామాన్యలక్షణములయిన అంశములకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుటలో మీరు క్రొత్తమార్గములను చూపగలరని నానమ్మకము.

నైజాము రాష్ట్రములోని నిరుద్యోగసమస్యను పరిష్కరించుటకు మీరు సాధనోపాయములను చూపవలసినదిగా కోరుచున్నాను. ఈనైజాము రాష్ట్రములోని విద్యావిధానము సంస్కరించుకొనుటకు నైజాముగారు పూనుకొని [illegible]

హిందూ మహాసభా సమావేశము

క్రొత్త అధ్యక్షుని నూతన దృక్పథము

అఖండసన్మానము

అహ్మదాబాదు, డిసెంబరు 29.—

హిందూ మహాసభా సమావేశమున కధ్యక్షులుగా ఎన్నుకొనబడిన వినాయక్ దామోదర సావర్కారుగారిని పుష్పమాలాలంకృతుల గావించి నగరవీధుల వంబడి ఊరేగింపుతో 4 తెల్లని గుఱ్ఱములచే లాగబడిన రథములో ఉపవేశస్థలమునకు కొని పోయిరి. బండిలో వారితో గూడ భాయి పరమానందుగారును, సన్మార సంఘాధ్యక్షులగు కె. కె. రామారావుగారును ఉండిరి.

నూతన దృక్పథ సూచన

ఊరేగింపు సాంతమైన పిదప స్వరాజ్యసంపాదనకై హిందూ ముస్లిము లేకము కావలెనని సావర్కారుగారు చిన్న ప్రసంగము చేసిరి. హిందూ మహాసభ కాంగ్రెసుతో చేరియుండెననిరి.

శుద్ధి సమావేశము

శుద్ధి సమావేశము లేవు హిందూ మహాసభతోపాటు, మూంజీగారి అధ్యక్షతను జరుగును.

సమావేశమునకు పలుమూలల నుండి డెలిగేట్లు వచ్చుచున్నారు. (అ. ప్రె.)

రంబించిరి. విద్యావిధాన సంస్కరణము వలన సంస్థానములోని వ్యాపారపరిశ్రమలను వృద్ధి చేయవచ్చును. విద్యాధికులకు ఉద్యోగములను చూపవచ్చును. చిన్నపరిశ్రమలకును, పెద్దపరిశ్రమలకును సంస్థానములోని ప్రజలద్రవ్యము వినియోగింపబడునట్లు చేయవలసియున్నది. వ్యవసాయాభివృద్ధిని, పరిశ్రమాభివృద్ధిని ముఖ్యముగా సంస్థానద్రవ్యమును ఎక్కువగా వినియోగించుటకు నిశ్చయింపబడెను.

ఒక్కొక్క డిపార్టుమెంటుయొక్క అభివృద్ధికారకయి మూడుసంవత్సరముల కొకమారు సంస్థానప్రభుత్వమును కొంత నిర్మయించుచున్నది. ఈపద్ధతి యీసంస్థానములో జయప్రదముగా సాగుచున్నది. ఏదైన పెద్దనిర్మాణ కార్యక్రమము కొలదిసంవత్సరములలో నెరవేరవలసియున్నయెడల, యిట్టి ద్రవ్యప్రధానపద్ధతివల్ల వృథావ్యయము ఉండజాలదు. ఏ సంవత్సరమున శాసనసంవత్సరము ద్రవ్యము మంజూరుచేయుచుండేయెడల సంవత్సరాంతమున మిగిలియుండు ద్రవ్యము తిరిగి సర్కారు లెక్కలోనికి వాపసు జమ వచ్చుచున్నది. 3 సంవ॥ కొకమారు ద్రవ్యమును పెద్ద స్కీములకు మంజూరుచేయుటవల్ల 3 సంవ॥ లైన తర్వాత మిగిలియుండునది నిజమైన అనవసరద్రవ్యముగా లెక్క తేలును.

పరిణామైన లెక్క విరములే ఆర్థికవేత్తలకు ఆధారప్రమాణములు. అట్టి లెక్క వివరములను పరిశీలించుటలోగూడ ఆర్థికవేత్తలు నిష్పాక్షికముగా పరిశీలింపవలెను అట్టి ఆర్థికవేత్తలు పరిపాలకులకును రాజకీయవేత్తలకును పరిణామైనసలహా నొసంగి తోడ్పడవలెనని మా శ్రేయోర్థమై యున్నది అని హైదరీగారు చెప్పిరి.

ప్రత్తికొనుగోలుకు ఇంకను సుంకముతగ్గింపు

ఇంగ్లండు బేరము

భారత అనధికారనలహాదారుల అంగీకారము

(స్వకీయవిలేఖరి)

క్రొత్తఢిల్లీ, డిశంబరు 28:—

ఇంగ్లండుతో వర్తకపు సంప్రతింపు లేస్థితికి వచ్చినవి అని కనుగొనగా ఈక్రింది విషయములు తెలిసెను. "ఇండియా ముడిప్రత్తి, ప్రతి ఏడు ఇంత అని ఒక పరిమితికి ఒప్పుకొని ఆపరిమితి ప్రకారము ఇంగ్లండు కొనునట్లుమరకు కంగీకరింపజేయుట కిండియాప్రభుత్వము ప్రయత్నపడుచున్నది ఒటావాఒడంబడిక ఇండియా ఇంగ్లండు వర్తకపు టొడంబడిక అమలులో నున్న సమయమున ఇంగ్లండు బట్టలకు ఇండియావిధించు సుంకములకన్న ఇంకను తక్కువ సుంకములకు విధించుట కంగీకరించు నెడలనే మేమందుల కంగీకరింతుమని ఇంగ్లండు నుండి అచ్చటివారు బదులు తెలిపిరి. ప్రత్తిని ఇంగ్లండు కొనకున్న మానె, ఇంకను సుంకములు ఇంగ్లండు బట్టలపై తగ్గించుటకు వీలులేదని ఇండియా ప్రభుత్వము స్పష్టముగా ఇంగ్లండుకు తెలియజేయవలెనని ఇండియా ప్రభుత్వముయొక్క సలహాదారులు ఇండియా ప్రభుత్వమునకు నిష్కర్షగా తెలిపిరి."

ప్రత్తికొనుగోలు పరిమితి ఏర్పాటు లేకున్నదో ఉపద్రవమా?

ఇంగ్లండు ఇండియాప్రత్తిని ఫలాని పరిమితి తగ్గకుండ కొనునట్లొప్పింప చేయకపోయిన ఇండియాకు నష్టమాకల్గునా? వారేది కోరిన దాని కంగీకరించి ఇట్లొప్పించుట అవసరమా? అను విషయము విచారణీయము. ఇటీవలనే ఇండియాలోని యూరోపియను వర్తకమండలి ఇంగ్లండు యేమికోరిన దానినిచ్చి, ప్రత్తి కొనుగోలుపరిమితి ఏర్పాటు చేసుకొనుటే మంచిదని సలహా యిచ్చెనను టలె తెలిసినప్పంగతియే, "అమెరికాలో ప్రత్తిధరతగ్గెను, చౌకగా ఎగుమతి చేయును, ఇండియా ప్రత్తికన్న చౌకగా అమ్మెను గనుక ఇండియా ప్రత్తి ఎగుమతులు పడిపోవును. ఇండియా ప్రత్తిని కొనుచున్న జపానుగూడ చైనాలో కొంత భాగమును వశపరుచుకొనెనుగాన చౌకగా చైనా ప్రత్తినే కొనుచుగాని ఇండియా ప్రత్తిని ఇకముందు కొనదు కావున ఈరెండు విధముల ఇండియాయొక్క ప్రత్తి ఎగుమతులు పడిపోవునని యు ఇండియానుండి ఎగుమతులలో ముఖ్యమైనది ప్రత్తి. ప్రత్తి ఎగుమతులు పడిపోవుచో ప్రత్తిపండించుచు రైతులు అమ్మకములేక అధోగతిపాలగుదురు గనుక ఒక పరిమితికి తక్కువ లేకుండ ఇంగ్లండు ఇండియాప్రత్తి కొనునట్లు చేయుట చాల శ్రేయస్కరము అనియు యూరోపియను వర్తకమండలి తెల్పిన కారణము.

జపానుతో చేసుకొనియున్న ఒడంబడికప్రకారము 1940 వరకు మనప్రత్తిని ఒప్పుకున్న బేలుల పరిమితివరకు కొనవలసియుండును. కావున చైనాప్రత్తిని కొని ఇండియాప్రత్తి కొనుగోలును 1940 లోపుగ తగ్గించునపుడభయము నిరాధారము. ఇక అమెరికాప్రత్తి ధరతగ్గుదల గురించిన హామీయు, అమెరికాప్రత్తిపడిపోవుట ఎంతకాలము నిలిచియుండునో ఎవరు చెప్పగలరు. కొద్దికాలములోపుగా ధరలు హెచ్చవచ్చును. కొన్నియేళ్లపాటు ఇంగ్లండుతో వర్తకపుటొడంబడిక చేసుకొనునపుడు ఇత్యాది తాత్కాలిక మార్పులను ఎక్కువగా లెక్కలోనికి గైకొనుట అనవసరము. ఒకవేళ ఇంగ్లండు కొనుటకంగీకరించినను ఎంత కొనగల్గును. ఏటేటలకుల బేలులకన్న ఎక్కువకా కొనలేదు. ఇంగ్లండు ప్రత్తి మిల్లులు ఇప్పుడున్న హీనదశలో అంతకన్న ఎక్కువ అవసరములేదు. ఏట ఇండియా ఎగుమతి చేయు మొత్తము ప్రత్తి 10 లక్షలు. కాబట్టి ఇంగ్లండు కొనదలచినను సగమాత్రమే కొనగల్గును. ఈ మాత్రమునకయి ఇంగ్లండుబట్టలపై సుంకములను ఇప్పటికన్న తగ్గించుట అవివేకము, ఇండియాకు చాలనష్టము కలిగించు బేరము,

అనధికార సలహాదారులను పాటించి ఇంగ్లండు తెలిపిన బేరమును ఇండియాప్రభుత్వము వద్దని నిరాకరించుట దానిధర్మము.

రైతులసభలు సత్యమూర్తిప్రాతికూల్యము

ప్రొఫెసర్ రంగా ఖండనము

హసాన్ పేట, డిసెంబరు 26:—

అఖిలభారత రయితుసభాధ్యక్షుడగు ప్రొఫెసర్ రంగాగారు ఎమ్. ఎల్. ఏ., ఈక్రిందిప్రకటనము గావించియున్నారు —

రయితు సభ యెడల సత్యమూర్తిగారి ప్రాతికూల్యమునకు యెంతమాత్రము ఆశ్చర్యము కలుగజేయుట లేదు. రయితు ఉద్యమము స్వతంత్రముగా వృద్ధిపొందుట ఆయన కెన్నడును యిష్టము లేదు రయితులు తమఆర్థిక రాజకీయ ముక్తికిగాను కాంగ్రెసుపై నాధారపడవలెనని ఆయన అభిప్రాయము. ఆయన ప్రతికూలముగా నున్నను రయితు సభయందలి మేము ప్రయత్నించి తత్సభకు బలముచేకూర్చుచుంటిమి. ఇప్పుడు ఆసభ చాల బలీయమగు సంస్థగానున్నది. దాని నెవ్వరు నడుపజాలరు. దానినెవరొక్కనువారుజస్టిస్ పార్టీ వలెను, బ్రిటిష్‌సామ్రాజ్యతత్వమువలెను, పరాభూతులు కాక తప్పదు. కనుక కాంగ్రెసు వారిలో నేర్పడును. రయితు ఉద్యమముతో జోక్యము కలిగించుకొనకుందురు గాక. కాంగ్రెసు బలపరచుటకు మేము మాయోపినంతయు చేయుము.

(యు. ప్రె.)

చైనాప్రత్తిని కొని ఇండియాప్రత్తి కొనుగోలును 1940 లోపుగ తగ్గించునపుడభయము నిరాధారము. ఇక అమెరికాప్రత్తి ధరతగ్గుదల గురించిన హామీయు, అమెరికాప్రత్తిపడిపోవుట ఎంతకాలము నిలిచియుండునో ఎవరు చెప్పగలరు. కొద్దికాలములోపుగా ధరలు హెచ్చవచ్చును. కొన్నియేళ్లపాటు ఇంగ్లండుతో వర్తకపుటొడంబడిక చేసుకొనునపుడు ఇత్యాది తాత్కాలిక మార్పులను ఎక్కువగా లెక్కలోనికి గైకొనుట అనవసరము. ఒకవేళ ఇంగ్లండుకొనుటకంగీకరించినను ఎంత కొనగల్గును. ఏటేటలకుల బేలులకన్న ఎక్కువకా కొనలేదు. ఇంగ్లండు ప్రత్తి మిల్లులు ఇప్పుడున్న హీనదశలో అంతకన్న ఎక్కువ అవసరములేదు. ఏట ఇండియా ఎగుమతి చేయు మొత్తము ప్రత్తి 10 లక్షలు. కాబట్టి ఇంగ్లండు కొనదలచినను సగమాత్రమే కొనగల్గును. ఈ మాత్రమునకయి ఇంగ్లండుబట్టలపై సుంకములను ఇప్పటికన్న తగ్గించుట అవివేకము, ఇండియాకు చాలనష్టము కలిగించు బేరము,

అనధికార సలహాదారులను పాటించి ఇంగ్లండు తెలిపిన బేరమును ఇండియాప్రభుత్వము వద్దని నిరాకరించుట దానిధర్మము.

ఆంధ్రదినపత్రిక

	ఆంధ్రదినపత్రిక పారుగూరికి			చెన్నపట్నమునకు		
సంవత్సరమునకు	24	0	0	20	0	0
ఆరుమాసములకు	12	0	0	10	0	0
మూడుమాసములకు	6	4	0	5	4	0
మాసమునకు	2	2	0	1	12	0

వారపత్రిక

సంవత్సరమునకు తక్కువ చందాకు చందాదారు	4	0	0
ఉత్తరపు చందా			

బహుధాన్య సంవత్సరాది సంచిక

మహాశయా!

బహుధాన్య సంవత్సరాది సంచికకు విన్నపమిదివరకే చేరియుండును. కాని వర్తమాన రాజకీయార్థికసాంఘికపారిశ్రామికపరిస్థితుల నవలోకించునపుడు సంచిక ప్రచురణము క్రొత్తమార్గము నవలంబించుట ప్రయోజనకరముగ నున్నది.

ఆంధ్రత్వ మతిప్రాచీనము. హిందూస్థానమునందలి, ఇతరప్రాంతములందలి పరిస్థితుల వలె, ఆంధ్రదేశ ప్రజాస్థితులు ప్రతిఘటనములకు పాలైనను, ఆంధ్రత్వము చైతన్యప్రదమై విలసిల్లుచున్నది. ప్రజాహృదయమునందు గాఢమైనప్రబోధ ముదయించినది. ఈప్రబోధమును సార్థకముచేయుట ప్రజానాయకులకు ధర్మము.

చెన్నరాష్ట్రమునందు స్వరాజ్యప్రభుత్వము ఏర్పడినది. ప్రజలయందు విద్యా,విజ్ఞానములు, సౌభాగ్యము మొదలగు వానిని వ్యాపింపజేయుటకు ప్రయత్నములు జరుగుచున్నవి. ఈ మహోదయ సమయమునందు ఆంధ్రులు వారి ప్రాచీన వర్తమానస్థితిగతులను కనుగొని భావి భాగ్యోదయమునకు పనిబూనుట పరమావసరము, పరమధర్మము. అందువలన బహుధాన్యసంవత్సరాది సంచికకు ఈక్రిందివిషయములలో తమకు పరిచితమైన విషయమునుగురించి వ్యాసమును వ్రాసి జనవరి 5-వ తేదిలోపల పంప ప్రార్థితులు. వ్యవధి తక్కువ, ప్రయత్నము సాహసికము. కావున త్వరలో శ్రమచేసి వ్యాసములను పంప ప్రార్థితులు. వీలైనయెడల సచిత్ర వ్యాసములు పంప ప్రార్థితులు.

1. ఆంధ్రచరిత్రములోని ముఖ్యఘట్టములు: (ఎ) అమరావతి, నాగార్జున స్తూపముల నాటి ఆంధ్రులు, (బి) శ్రీకృష్ణదేవరాయలనాటి ఆంధ్రులు. 2. ఆంధ్రదేశ పరిశ్రమలు: (ఎ) వ్యవసాయ పరిశ్రమ, (బి) నేతపరిశ్రమ, (సి) గృహపరిశ్రమలు, (డి) వర్తకవాణిజ్యములు. 3. ఆంధ్రకళ: (ఎ) చిత్రకళ, (బి) శిల్పము, (సి) గానము. (డి) ప్రాచీన నాట్యకళ. 4. ఆంధ్ర సాహిత్యాభ్యుదయమునందలి ముఖ్యఘట్టములు. 5. ఆంధ్రుల మతసాంఘికవ్యవస్థలు. గ్రామకట్టుబాట్లు, కులకట్టుబాట్లు. 6. ఆంధ్రోద్యమము. 7. సత్యాగ్రహము, గాంధి. 8. ఆంధ్రరాష్ట్రనిర్మాణావశ్యకత. 9. బ్రిటిషుపరిపాలనమున ఆంధ్రదేశము. 10. ఆధునికాంధ్రజాతి నిర్మాతలు. 11. ప్రత్యేకాంధ్రసంస్థలు. 12. ఫెడరేషను-ఆంధ్రరాష్ట్రము. 13. ఫెడరలు ఫైనాన్సు. 14. ఫెడరలు, యూనిటరీప్రభుత్వములు; భారతదేశమునకు తగినదేది? 15. దేశాంతరములందలి ఆంధ్రులు.

కా. నాగేశ్వరరావు

ఆర్థిక, వ్యాపారవిషయములు

చెన్నపురి ధరలు

మదరాసు, డిసంబరు 30:—

మారకము

బి. సి. రేటు తంతి	రూ 18|1/16 డి
బి. సి. రేటు దర్శనము	18 1/16 డి
బ్యాంకు తంతిమారకము	18 3/32 డి
అమ్మకము (లండనుకు)	18 3/32 డి
బ్యాంకు దర్శనము, కొనుగోలు	18 3/16 డి
బ్యాంకు (కొనుగోలు) 3 నెలల వాయిదా	రూ. 18-1/4 డి
,, 6 నెలల వాయిదా	రూ. 18-9/32 డి
ఫ్రాన్సు బ్యాంకుల (అమ్మకము) దర్శనము	1040 ఫ్రాంకులు రు డి 100
జర్మనీ బ్యాంకుల (అమ్మకము) దర్శనము	91 మార్కులు రు 100 కు
అమెరికా డాలర్సు బ్యాంకులు (అమ్మకము దర్శనం	రు 268 లును 100 డాలరు లకు
అమెరికా డాలర్సు బ్యాంకు (కొనుగోలు) దర్శనము	రు 261 లును 100 డాలరులు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (అమ్మకము) దర్శనము	రు 157-0-0 లు 100 డాలరులకు
సింగపూరు డాలర్సు బ్యాంకులు (కొనుగోలు) దర్శనము	రు 152 లు 100 డాలరులకు
హాంగ్‌కాంగ్ (అమ్మకము)	84½
షాంగాయ్ ,,	83
జపాను బ్యాంకులు (అమ్మకము) దర్శనము లేక తంతి	రు 100 యన్ 77¾
జావా బ్యాంకు (అమ్మకము) దర్శనము లేక తంతి	65 రు 100 లకు
జావా బ్యాంకు (కొనుగోలు) తంతి జావాకు	ప్యారిస్ లండన్ క్రాస్ 1.47.16 ఫ్రాంకులు
	పౌను స్టర్లింగులకు
లండన్-న్యూయార్కు	లండన్ 4.99.85
	పౌను స్టర్లింగులకు

వడ్డీ రేటు

రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా వడ్డీరేటు	3%
బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండు వడ్డీరేటు	2%
న్యూయార్కు ఫెడరల్ రిజర్వు బ్యాంకు రేటు	1½% (నుండి
బ్యాంక్ ఆఫ్ ఫ్రాన్సు రేటు	4% (30-12-1937) నుండి

గవర్నమెంటు పత్రములు

2½% 1942/52 పత్రములు	100-4-0 నుండి
3% మదరాసు ఋణము 1941	108-7-0
3% ఇండియా గవర్నమెంటు 1951-54 పత్రములు	రు 102-7-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు తూటికొరిన్ కాని తిమ	రు 98-4-0 నుండి
3½% ఇండియా గవర్నమెంటు 1947-50 ఋణములు	రు 106-4-0 నుండి
4% ఋణము 1948	108-6-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1960-70 ఋణములు	రు 118-13-0 నుండి
4½% ఇండియా గవర్నమెంటు 1955-60 ఋణ పత్రములు	రు 119-6-0 నుండి
4% ఇండియా గవర్నమెంటు 1939-44 ఋణములు	రు 105-0-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1940-45 ఋణములు	రు 108-0-0 నుండి
5% ఇండియా గవర్నమెంటు 1945-55 ఋణములు	రు 120-8-0 నుండి
5½% ఇండియా గవర్నమెంటు 1938-40 బాండ్లు	రు 102-10-0 నుండి
13% గవర్నమెంటు ఆఫ్ మైసూరు 1956-61	101-2-0 నుండి
3½% మైసూరు స్టేటు ఋణములు 1951-59	రు 107-0-0 నుండి
4% మైసూరు స్టేటు 1958-68 ఋణములు	రు 112-8-0 నుండి
5% మైసూరు సంస్థానపు 1955 ఋణపత్రములు	రు 124-2-0 నుండి
5½% మైసూరు ప్రభుత్వ 1938 ఋణము	రు 102-13-0 నుండి
6½% మైసూరు ప్రభుత్వ 1940 ఋణము	రు 109-14-0 నుండి
7½% మైసూరు ప్రభుత్వ 1941-51 ఋణపత్రము	114-12-0 నుండి
5% కొచ్చిను గవర్నమెంటు 1948-58 ఋణము	110-14-0 నుండి
3½% తిరువాంకూరు ఋణము 1956-61	నుండి 102-1-0
3½% కొచ్చిను గవర్నమెంటు, 1956	103-6-0 నుండి
3% మద్రాసు గవర్నమెంటు 1952 ఋణము	99-6-0

లండను స్టాక్ మార్కెట్టు

(రూ. స్వ. శివిత్)

లండను, డిశంబరు 29:—

నిన్నటిదినము లండను స్టాకు ఎక్స్ఛేంజి మార్కెటునందు వ్యాపారము మందముగనుండెను. అమెరికాలో ధరలు తగ్గినవను వార్తలను పట్టి ప్రత్తి, రబ్బరు లోహముల ధరలు తగ్గినవి. ఫ్రాన్సులో సమ్మెలపట్ల ప్రాంతపు మారకపు రేటు తగ్గినది. వాల్ స్ట్రీటువ్యాపారము నిన్నటి కన్న నేడు స్థిరముగనుండెను.

బంగారు వెండి ధరలు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిసెంబరు 29:—

వెండి 100 తులములకు తయారు	47-11-0
మొదటి వాయిదా (డ్యూటితో)	47 12-0
రెండవ వాయిదా ,,	47-13-0
టంకాల బంగారు తయారు రు 1-కి	84-6-9
మొదటి వాయిదా (డ్యూటీతో)	84-7-0
రెండవ వాయిదా	84-7-3

ఎప్పటికప్పుడు హాజరు వడ్డీ ¾%

(తూటరు) లండను, డిశంబరు 29.—

	కడవటి ధర	నేటిధర
వెండిహాజరు	18-3/16	18-7/16
వాయిదా	18-1/8	18-3/8
కొన్నబార్ బంగారు హా.	6-19-7	6-19-6½

వేరుసెనగలు

చెన్నపురి, డిసంబరు 30:—

బొంబాయిండల్ మెడిక్ పప్పు ఫ్రెంచి	27-4-0
వేరుసెనగమూసె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) ఎక్స్‌పెల్లర్ ప్రొడ్డుటూరు	రేడి 56-0-0
ఎక్స్‌పెల్లర్ రెడి 30 దినముల వాయిద	నవంబరు రు. 60, డిసంబరు 59, జనవరి రు.
టిండిలీ ఆయిల్ (వరంగల్) టిన్	6-1-0
పెంకాయమూసె కాండి కొచ్చిరకము 500 పౌనులు గలది పెల్	69-0 0
కుప్పులమూసె (89½ పౌనులు తూకము గల డబ్బా) వరంగల్ రకము ప్లాటులేదు	
అనాదము (బిల్ డిలివరి) ఎక్స్‌పెల్లరు ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది	73-0-0

(తూటరు) లండన్, డిశంబరు 29:—

	కడవటి	నేటిధర
కొరమాండల్ తీరపు వేరుసెనగ టన్ను 1-కి		
,,	11-12-6 జనవరి	11-10-0
	విక్రేతలు	విక్రేతలు
,,	11-12-6 ఫిబ్రవరి	11-10-0
	చెల్లించినవి-విక్రేతలు	చెల్లించినవి-విక్రేతలు

చక్కెర ధరలు

చెన్నపురి, డిసంబరు 30:—

చక్కెర (3 హండ్రెడ్ వైట్ జస్టా 1-కి)	
వ్యవసాయ కృష్టల్ పంచదార	20-8-0 21-8-9
జావా రెడి	26-0-0
ప్యారిస్ కయిట్ షుగర్ జస్టా	20-8-0
పంబారాం ఇండియన్ షుగర్	21-8-0

విదేశ ధరలు

(తూటర్ ప్రత్యేక సర్వీస్)

లండను స్టాకుమారకము

లండను, డిశంబరు 29:—

	కడవటి ధర	నేటిధర
కూపాయాయ్ ఋణములు 3½% హా	72½	72½
కాన్వర్షన్ లోను 4½%	74¼	74⅛
కన్వర్షన్ లోను 4½% 1961	102/-	102/-
యుద్ధపత్రములు 5½ 1952 హా	101⅝	101½
ఫండింగులోన్ 4% 1960/90	112⅜	112⅜
విక్టరీ బాండ్లు 4% హా	111⅛	111/-
చార్టర్డు బ్యాంకి ఐ. ఎ. అండ్ సి.	12⅛	12⅛
తంబ్రరక్ బ్యాంకు హా	6-3/8	6-3/8
హాంగ్‌కాంగ్ షాంగ్‌హాయ్ బ్యాంకు హా	87½	88/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా హా	40⅛	40½

లండను మారకము

లండను, డిశంబరు 29.—

తంతివార్త	కడవటిధర	నేటిధర
లండను - న్యూయార్కు	4 99 70	4.99.9[illegible]
లండను-బ్యూనోస్ఐరిసు	147 15	147 29
,, బెర్లిను	12.40½	12 40-3/4
,, మాడ్రిడ్	76.00	76.00
,, మాంట్రియల్	5.00-3/8	5.00-5/8
,, అమ్స్టర్‌డమ్	8.98-3/8	8.98-7/16
,, బ్రస్సెల్సు	29.45	29.46½
,, మిలాన్	95.00	95.02
,, జరకార్తా	21 62-1/4	21.61¾
,, కోపెన్‌హాగెను	1/6-1/8	1/6-1/8
,, షాంగాయి (కా)	1/2-1/8	1/2-1/8
,, షాంగాయి (అ)	½-9/32	½-9/32

ఇండియా దూది

లివర్‌పూల్, డిశంబరు 29.—

	నిన్నటిధర	నేటిధర
బ్రోచ్ శ్రేష్ఠము (మంచిరకం)	3.87	3.82
,, అతిశ్రేష్ఠము ,,	4 02	3.97
,, మేలురకము ,,	4.17	4.12
ఫ్రమ్ శ్రేష్ఠము (నెం. 1 హం రకి)	4 02	3.97
,, అతిశ్రేష్ఠము	4.17	4 12
,, మేలురకము	4 32	4 27
బెంగాలు శ్రేష్ఠము	3.51	3.46
,, అతిశ్రేష్ఠము	3.61	3.56
,, మేలురకము	3.76	3.71
సింధు అతిశ్రేష్ఠము		
,, అతిమేలు		

లివర్‌పూల్ దూది

లివర్‌పూల్, డిశంబరు 29:—

	నిన్నటిధర	నేటిధర
డిసెంబరు ,,	4.67	4 61
జనవరి 1937	4.68	4 62
ఫిబ్రవరి ,,	4.70	4 64
మార్చి	4.73	4.66
ఏప్రిలు ,,	4.76	4.69
మే	4.79	4.72
జూన్ ,,	4 81	4.74
జూలై 1937	4.83	4.76
ఆగస్టు ,,	4.85	4.78
సెప్టెంబరు ,,	4.87	4 80
అక్టోబరు ,,	4.89	4 82
నవంబరు ,,	4.90	4.83
డిసెంబరు ,,	4.92	4.85
జనవరి ,,	4.95	4.87
మార్చి ,,	4.98	4.90
మే ,,	4.99	4 92
మధ్యరకము హాజరు	4.83	4.77

మూసింపునమయమున ధర నిలుకడగా నుండెను.

ఈజిప్టు దూది

లివర్‌పూల్, డిశంబరు 29:—

గాట్లెల్లారిడిక్	నిన్నటిధర	నేటిధర
ఎఫ్ జి. ఎఫ్. హాజరు	8.15	8.11
(అప్పర్)		
జనవరి ,,	5.88	5.82
మార్చి ,,	5.85	5 79
మే ,,	5 89	5.82
జూలై ,,	5.93	5 86
సెప్టెంబరు ,,	5.98	5.86
అక్టోబరు ,,	5.97	5 90
నవంబరు	5 97	5.90
ఎఫ్. జి. ఎఫ్. స్పాట్	6.24	6.15
(గీజ)		
జనవరి ,,	6.84	6.77
మార్చి ,,	6.79	6 72
మే ,,	6.84	6.77
జూలై ,,	6 87	6.80
సెప్టెంబరు ,,	6.87	6.80
అక్టోబరు ,,	6.92	6.85
నవంబరు ,,	6.88	6.81
ఎఫ్. జి. ఎఫ్.	7.32	7.28

మార్కెటు నిలుకడగా నుండెను.

న్యూయార్కు దూది

న్యూయార్కు, డిశంబరు 29:—

	కడవటిధర	నేటిధర
జనవరి	8.20	8.12
మార్చి	8.30	8.19
మే	8.35	8 25
మధ్యరకము హాజరు	8.40	8.29

అవిసెనూనె

లండన్, డిశంబరు 29:—

	కడవటిధర	నేటిధర
పొట్టుతీసినది లండన్-హండ్రెడ్ పౌనులు		
,, 27/9 జనవరి	27/7½	
	విక్రేతలు	విక్రేతలు
,, 28/- మే-ఆగస్టు	27/10½	
	విక్రేతలు	విక్రేతలు

మార్కెటు నిలుకడగా నున్నది

లండను ధాన్యాదులు

(తూటరు) లండను, డిశంబరు 29:—

శనివారం, టోకెలూ టన్ను హా	కడపటి 14-5-0	నేటిధర 14-3 9
	విక్రేతలు	విక్రేతలు
ఆమోదపత్రములు బొంబాయి టన్ను	14-2-6 డిసం-జనవరి	14-2 6
	విక్రేతలు	విక్రేతలు
బొంబాయి ప్రత్తిగింజలు శేరంతేడ		
ఈజిప్టు పల్లని	5-13-9 డిసంబరు	5-11 3
	విక్రేతలు	చెల్లించినవి
,, పాకిస్థానీ		

మద్రాసు ధాన్యపు మార్కెటు

30-12-1937

నూకలు			
సుగంధి మంచిరకము			8-11-0
మొదటి రకము			8-7-0
రెండవ రకము			8-6-0
నెస్సిన్ మంచిరకము			8-10-0
మొదటి రకము			8-9-0
రెండవ రకము			8-4-0
బజారు రకము వాణ్యమైనది			7-15-0
రెండవ రకము			7-6-0
మూడవ రకము			6-12-0
మంచిబియ్యం			
ఫిల్లి భోగాలు	166	పౌనులు	8-4-0
తెనాలి	164		7-14-0
రంగూను పచ్చిబియ్యం	214		8-12 0
అక్యాబు యెరుపు వర్ణం			7 6-0
పుట్టుబియ్యం			
తెలుపు	140	9-4-0	10-8-0
నలుపు	140	10-6-0	11-14-0
ఉప్పుడు బియ్యం			
బూడిదెరంగు	160		6-14-0
సీతాస నెం 1 రు			8-8-0
సీతాస నెం 2 రు			8-4-0
నగర పాతవి			7-10-0
నగర క్రొత్తవి			7-7-0
పెసలు			
వారనల్	176		10-12-0
బీన్సు			
రంగూన్ తెలుపు	195		8-15-0
ఎర్రవి	195		7-8-0
బఠాణీలు			
నల్లవి			10-0-0
ఆరా			9-12-0
మినుములు			
రాజ్‌నంద్‌గాన్	220	పౌ	11-14-0
రంగూన్	218		11-10-0
బెజవాడ	240		12-0 0
సెనగలు-పప్పు			
సెనగలు కరాచీ	205		8-12-0
పంజాబ్	207		8-9-0
పప్పు బొగండ	198		9-2-0
ఉలవలు			
తిరుపత్తూరు	52	పల్లు	5-2-0

బొంబయి షేర్ మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, డిశంబరు 29 —

మారకము

తంతివార్తా (కరెంటు)	పి 1-6-7/64
	పి 1-6-7/64
డిమాండు బ్యాంకి బిల్లు	పి 1-6-7/32
న్యూయార్కు టి టి.	26 5/8
పవరము ఒకటికి	22-6-9

శ్రీ కృష్ణా రాజేంద్రమిలు నూలుధరలు

మదరాసు, డిసంబరు 30:—

నెం 12½ రు 10 రకములు	పౌ 1 కి	మ. 4 0-0
20 10 రకములు	,,	4-10-0
30 10 రకములు	,,	5 10 0
40 10 రకములు	,,	6 10-0

మదరాసు బంగారు వెండి ధరలు

చెన్నపురి, డిసంబరు 30.—

పవరను 1-కి (టోకుధర)	22-7 6
పవరను 1-కి (చిల్లరధర)	22 8-0
మింటుబార్ గోల్డు తులము 1-కి (రెడి)	34 5 0
,, (బొంబాయి డిలివరి)	34-6 3
గోల్డుమూసా తులము 1-కి	33-15 0
మసిగుండి తులము 100-కి రెడి	48-12 0
వెండి (మొదటి వాయిదా) బొంబాయి డిలివరి	47 5.3
[illegible] 1-కి	0-8 0

ఆంధ్రగ్రంథమాలలోని పుస్తకములు

శతకమంజరి	1	8
బసవపురాణము	2	8
చెల్లామ కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము	0	4
తీర్థవిజయనగరము	1	0
ధిష్ణుడు 1 0 ధమ్మపదము	0	10
ఆత్మకథ (మొదటి భాగము)	0	12
,, (రెండవ భాగము)	1	0
ఆంధ్రవాఙ్మయమందిర	1	0
ఆంధ్రభారత కవితా విమర్శనము	2	0

ఆంధ్రగ్రంథమాల,
7, తంబాశెట్టివీధి, మద్రాసు.

సరిహద్దురాష్ట్రములో నెహ్రూగారి పర్యటనము

జనవరి 9, తారీఖున ప్రారంభమగును

పెషావరు, డిశంబరు 29:—

రాబోవు జనవరి 9 తారీఖునగాని, ఆపాయల గాని కాంగ్రెస్ మహాసభాధ్యక్షుడగు పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు సరిహద్దురాష్ట్రములో సంచారముచేతురని రాష్ట్రీయ కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి తెలుపుచున్నారు. పండితుడు రాష్ట్రములో వారమురోజులుండును. కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి అన్ని జిల్లా కాంగ్రెస్ సంఘములును తగిన ఆహ్వాన మొసంగునురని రాష్ట్రీయ కాంగ్రెస్ కార్యదర్శి యా సించుచున్నాడ. (అ. ప్రె)

రాజపుత్రుల కెక్కువ ఉద్యోగములు

వర్ణాశ్రమధర్మము మార్చరాదట

క్షత్రియమహాసభలో అధ్యక్షోపన్యాసము

భవాని, డిశంబరు 28:—

క్షత్రియమహాసభలో పాటియాలామహారాజు గారి అధ్యక్షోపన్యాసమును వారి కుమారులు చదివిరి. దేశములో రాజపుత్రులకు సంస్థానాధిపతులను, బ్రిటిషిండియా రాష్ట్ర కేంద్రప్రభుత్వములను, ఎక్కువ ఉద్యోగములు లభింపవలెననియు, దేశములో రాజపుత్రులందరీక్షత్రియమహాసభలో చేరి ఐకమత్యముతో పనిచేయవలెననియు, రాజపుత్రసంఘములో గల సాంఘిక ఆర్థిక రాజకీయాది సర్వలోపములను సవరింపవలెననియు, శ్రద్ధతోగాక కలముతో తమ హక్కులను సాధించుకొను నేర్పు, పత్రికలలో ఆందోళన చేయు విధమును అలవరచు కొనవలెననియు, రాజపుత్రులు విద్య నేర్చుటకు పుష్కలావకాశములు కలుగచేయవలెననియు, ఆ ఉపన్యాసములో కలదు.

వర్ణాశ్రమధర్మములు మార్చరాదు

వర్ణాశ్రమ ధర్మములు మార్చరాదు అనియు, నవనాగరికతలోగల విశిష్టాంశములను మాత్రము గ్రహించవచ్చునని యు ఆ ఉపన్యాసములో మహారాజాగారు స్పష్టము చేసిరి.

(అ. ప్రె. స్వే.)



రైల్వే రాకపోకలు

మద్రాసు సెంట్రలుస్టేషను

బండ్లపేరు	రాకలు దేరుకేళ	పోకలు వేళ
కలకత్తా మెయిలు రా.	8 30	ఉ. 8 1
గ్రాండ్‌ట్రంకుఎక్స్‌ప్రెస్ ఉ.	7 45	సా. 5 30
పూరీ పాసింజరు రా.	8 40	ఉ. 10 30
కావలి పాసింజరు మ	12 4	మ. 2 35
బొంబాయిమెయిలు రా.	9 0	ఉ. 5 55
బొంబాయి ఎక్స్‌ప్రెస్ మ	8 40	సా. 5 0
కాచిగూడ పాసింజరు ఉ	9 30	సా. 5 40
రేణిగుంట పాసింజరు *	—	ఉ. 9 40
రేణిగుంట పాసింజరు	—	రా. 9 15
బెంగళూరు మెయిలు రా	9 30	ఉ. 5 10
బెంగళూరు ఎక్స్‌ప్రెస్ మ	1 0	మ. 2 10
బెంగళూరు పాసింజరు ఉ.	6 30	రా. 7 40
బెంగళూరు పాసింజరు రా.	9 40	ఉ. 5 30
కోలార్పేట పాసింజరు మ.	1 5	మ. 1 50
అర్కోణం పాసింజరు సా.	5 30	—
అర్కోణం పాసింజరు సా.	6 30	—
కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ రా.	7 25	ఉ. 8 30
మలబార్ ఎక్స్‌ప్రెస్ రా.	8 20	ఉ. 7 35
నీలగిరి ఎక్స్‌ప్రెస్ రా.	9 11	ఉ. 6 2

* కాట్పాడినుండి సేరుగా వచ్చు బొగ్గు పెట్టెలు, అర్కోణమునుండి యీ బండితో కలుపబడును.

యస్. ఐ. ఆర్. (ఎగ్మూరుస్టేషను)

ఇండోసిలోను ఎక్స్‌ప్రె రా.	9 0	ఉ. 6 35
పెరంబూరు పాసింజరు ఉ	7 25	రా. 7 5
కడపాకం పాసింజరు సా.	3 35	ఉ. 11 5
తిరువేంద్రం ఫాస్టు పాసింజరు రా.	9 30	ఉ. 6 5
తిరుచునాపల్లి పాసింజరు రా.	10 20	ఉ. 5 10
తిరువేంద్రం ఎక్స్‌ప్రెస్ రా.	8 5	ఉ. 7 15
ధనుష్కోటి ఫాస్టు పాసింజరు ఉ.	11 35	మ. 2 45

[illegible]

రాట్నపు మహోత్సవము

గొప్ప వింత

ఆదవాని, డిసెంబరు 27:—

బళ్లారి ఆంధ్రజిల్లా కాంగ్రెసు కమిటీ అధ్యక్షులను యమ్. భీమసేనరావుగారి రిట్లు వ్రాయుచున్నారు:—

బళ్లారి మండలము అలూరుతాలూకాయందలి హెబ్బటము అను నొక గ్రామము కలదు. ఆ గ్రామమున లక్ష్మమ్మ, పవారమ్మ అను పేరుతో నొక శక్తిసడి కలదు. గర్భగుడిలో ముంగలిభాగమున కొయ్యతో జేయబడిన యొకవిగ్రహమును, వెనుక భాగమున నొక గుడ్డలమూట యున్నవి. ఈ మూటయే మూలవిగ్రహముగ బూజింపబడుచున్నది. దానిలో నేముండెనో నింతవఱ కెవ్వరికి దెలియనుండెను. దీనివిషయమై పూర్వగాథ యొకటి జనులవాడుకలో నున్నది. ఆదేమన్న నాయూరి మందర నొకవాసు కలదు. సుమారు 200 ఏండ్ల క్రిందట దానిప్రక్కన నొక కాపు తనచేనిని కాచుచుండగా నొక ముసలమ్మ ఒక గుడ్డల మూటను నెత్తిని బెట్టుకొని ఈతని చెంతకు వచ్చి కూర్చుండెనట. మార్గాయాసము తీర్చుకొనుటకు గూర్చుండె ననుకొని కాపువా డంతయామెను పరకును గొనలేదు. చూపింకొకవైపు త్రిప్పనంతనే యావృద్ధాంగన మాయమయ్యెనట. గుడ్డల మూటమాత్ర మిచ్చటనే యుండినది. ఈ జరిగిన చిత్రమునకు కాపు మిగుల నాశ్చర్యపడి యా గుడ్డల మూటను దాపటకు భయపడెను. కొంతవఱకు యోచించి తనకది దెవుడత్తమనుకొని మూటను విప్పక భయభక్తులతో దానిని నింటికి గొంపోయి యొక్క పరిశుద్ధస్థలమునందు బదిలపఱచెను.

నాటిరాత్రి నీకాపాక కలగెను. ఆకలయం దొకదేవత కనబడి యామూటను నొకచోట ప్రతిష్ఠించవలయుననియు ఏటేట నవధాన్యములతో బూజింపవలెననియు ప్రజలు సుఖముగా నుందురనియు దారిద్ర్య మెప్పటికి రాదనియు చెప్పెనట. మఱునాడాతడాయూరి పెద్దలను రావించి జరిగిన వృత్తాంతమంతయు దెలిపెను. వారు భక్తితో నామూటను ప్రతిష్ఠించి దానికొక యాలయమును గట్టిరి. ఏటేట కడు-సంబరముతో నా మూటను నవధాన్యములతో బూజించుచుండిరి.

రానురాను మాంసమద్యములం దభిరుచి కలవారు ఆదేవతకు బశువుల బలినీయసాగిరి. ఆర్థికదుస్థితి యెక్కువగు కొలది యాయుత్సవము రెండేండ్ల కొకసారి జరుపబడుచుండి యిప్పుడు నాలుగేండ్లకొక్కసారి జరుపబడుచున్నది. ఈ సంవత్సరమీ భాగములకు గలవు వచ్చినది. బీదల కాపాడుటకై పన్నాకరువారు కలవుపనులను సాగించుచున్నారు దొంగతనములు దినదినము ప్రవృద్ధమగుచున్నవి. ఒకదొంగ దేవతారూపమున నున్న నీ మూటను గనుగొనెను దీనియందు ద్రవ్యముండునని వా డూహించెను కాబోలు. నాటిరాత్రి వాడామూటిని దొంగిలించుకొని పోయి విప్పెను కాబోలు, అందలి డబ్బులేదు. కేవలము చిరిగి గుడ్డలను బూజలో దేవికి సమర్పింపబడిన ధాన్యములతో గట్టబడిన చిన్నచిన్న మూటలును గుడ్డల మధ్య నొకటేనెడు పెడల్పుతో మద్దుగులికెడి నొక చిన్నరాటమును ఏకువను, కదురునకు దెల్లటి దారమును నొక చిన్న ఆసుమాను, నొక ఆసు త్రోవియును గనబడినవి. డబ్బులేదని తెలిసి వాడూరిముందటగల చేనులో పారవైచెను.

ఉదయమున సర్పకులు గుడ్డలమూట దేవాలయమందు లేపుండుట కబ్బురపడి గ్రామాధికారికిని, యితర పెద్దమనుష్యులకు దెలిపిరి. కష్టకాలమున కిది సూచన కాబోలు ననుకొని మూటకై వెదకించిరి. వారుగడ్డపై యది పడియుండుటను చూచిరి. కలవుపనులను చేయించుచు కుటాయూరనే యున్న వార్ని ఆఫీసరు త్రియుత కాలరెడ్డి గారును, యితరులును అచ్చటికివచ్చి సుమారు రెండువందల ఏండ్లనుండి రాటమని తెలియకుండదే పు డని పూజించుచుండుటను జూచి పరమాశ్చర్యపడిరి.

8 రోజులక్రిందట నొకశుభముహూర్తమున నామూటను దేవాలయమునందు ప్రతిష్ఠించి బ్రాహ్మణసంతర్పణములు గావించిరి.

పూర్వము రాటమును ఎంతయు భక్తిశ్రద్ధలతో జనులు పూజించుచుండిరనుట కిది యొక ప్రబల సాక్షి. ఇట్టిరాటమే దేశదారిద్ర్యము తొలగింపనని మహాత్మాగాంధిగారు నేడు జనులను ప్రబోధించుచుండు తత్వము ప్రాతదిగాని క్రొత్తది గాదు-అని తెలియుచున్నది.

ఆంధ్ర హిందీప్రచారసంఘ నియమావళి

ఉపసంఘము

ఏలూరు, డిసెంబరు 29:—

త్రియుత డాక్టరు హా. వ జోగయ్యశర్మ గారి క్రిందివిషయములు వ్రాయుచున్నారు:—"ఏలూరులో జరిగిన ఆంధ్రరాష్ట్ర హిందీప్రచారసంఘ సభలో, ఆదంఘ నియమావళి సరిగ లేదని అభిప్రాయపడి, మార్పులనాలోచించి జనవరి 31 తేదీ లోపుగా రిపోర్టు పంపవలసినదని త్రియుతులు తుమ్మలపల్లి వీరభద్రరావు, ఓరుగంటి వెంకటేశ్వరశర్మ, వారణాసి పద్మనాభం, కొండా వెంకటప్పయ్యగార్లు గల కమిటీ నొకదానిని ఏర్పాటుజేసి, నన్ను సమావేశకర్తగ నియమించిరి. సదరు కమిటీ సమావేశము ఈ నెల 30, 31 తేదీలలో జరుగనున్నది గావ ఏతన్నియమావళిలో మార్పుగావలసిన సూచనల నెంటనే నాకు వ్రాయవలసినదిగా హిందీప్రచారకులనూ, అభిమానులనూ గోరుచున్నాను.

ఆంధ్ర హరిజన తిరువాన్కూరుయాత్ర

ఉద్దేశ్యములు యాత్రావివరములు

మద్రాసు, డిశంబరు 30:—

ఆంధ్రరాష్ట్ర హరిజన సేవా సంఘము తిరువాన్కూరులో ఆంధ్రహరిజన యాత్రను ఏర్పాటుచేసి యున్నారు. ఈ యాత్ర రేపు 31 తేదీని ప్రారంభమగును. ఆంధ్ర హరిజనులు తిరువాన్కూరు నందును, యీ సందర్భమున దక్షిణ దేశమందును పర్యటనముచేయు అవకాశము యీ యాత్రవలన కలుగజేయబడుచున్నది.

యాత్ర ఉద్దేశ్యములు

తిరువాన్కూరులో హరిజనులకు దేవాలయ ప్రవేశాధికార మొసగు చూ తిరువాన్కూరు మహారాజు గావించిన ప్రకటన అనంతరము ఆ సంస్థానమున అస్పృశ్యతా నివారణ ఘట్టప్రజల వైఖరి ఎటుల నున్నదో యను విషయము ఆంధ్రదేశ హరిజననాయకులు స్వయముగా గమనించి తెలిసికొనుటకు యీ యాత్ర ముఖ్యముగా ఉద్దేశింపబడినది. తిరువాన్కూరులోని హరిజనుల స్థితిని పిరలు గమనించి యితర స్థలములలోనుండువారిజనుల స్థితితో పోల్చుటకు యీ యాత్రవలన అవకాశము కలుగుచున్నది. ఆంధ్రహరిజన నాయకులు యీ యాత్రఅనుభవములవలన అస్పృశ్యతా నివారణము నిర్మూలింపబడుటకు దేశమున యితరస్థలములందు కూడా హరిజనులకు దేవాలయప్రవేశాధికారము సంపూర్ణవలసిన ఆవశ్యకతను యెరుగగలరు. ఈ సంస్కరణమును కొందరు సవర్ణులు ప్రచారములు గమనించినచో దేవాలయప్రవేశమునకు అనుకూలముగా మరింత బాగుగా వారలు ప్రచారము చేయు వీలుండవచ్చును ఉద్దేశముతో కొందరు సవర్ణులుకూడా యీ యాత్రి చేయుదురు.

ఈ పర్యటనము ముగిసినమీదట యీయాత్రలో పాల్గొన్నవారు ఆంధ్రదేశమున పలుస్థలములందు సంచారమొనర్చి ప్రజలకు తమఅనుభవములను దెలిపి హరిజనులకు దేవాలయ ప్రవేశాధికార మొసగబడుటకు అస్పృశ్యత నిర్మూలింపబడుటకును ప్రచారమొనర్తురు.

ఆంధ్ర హరిజన తిరువాన్కూరుయాత్రి యీ క్రింది కార్యక్రమము ననుసరించి జరుగును.

రేపు 31 తేదీ రాత్రి 8 5 గం యాత్రాబృందము తిరువనంతపురము ఎక్స్‌ప్రెస్సులో చెన్నపురినుండి బయలుదేరెదరు. జనవరి 1 వ తేదీ మధ్యాహ్నము 12-30 గం రామేశ్వరం చేరెదరు. 2 వ తేదీ మధ్యా. 1-30 గంటకు రామేశ్వరం నుండి బయలుదేరుట. 3 వ తేదీ ఉద తిరువల్వేలి చేరుట. ఆరోజు మధ్యా-11 గం॥ తిరువల్వేలి నుండి బయలుదేరుట. సాయం 6 గం॥ నాగర్కోయిల చేరుట జనవరి 4 నాగర్కోయిల దేవాలయమును కృష్ణన్‌కోయిల దేవాలయమును దర్శించుట. రాత్రి 8,10 గం కన్యాకుమారికి వెళ్లుట. జనవరి 5 ఉదయము కన్యాకుమారి దేవాలయమును దర్శించుట. సాయంత్రం గం॥ నూచీంద్రమునకు వెళ్లుట. దేవాలయ దర్శనము, బహిరంగ సభ. జనవరి 6 నుచీంద్రమునుండి 7 ఉద గం॥ బయలుదేరుట. ఉద 10-30 గం॥ తిరువనంతపురము చేరుట. శ్రీ పద్మనాభస్వామి దేవాలయమును సందర్శించుట 7-వ తేదీని శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవాలయము, మరి యితర దేవాలయములకువెళ్లి దర్శించుట, బహిరంగసభ. 8-వ తేదీ ఉద 6 గం॥ తిరువనంతపురమునుండి బయలుదేరి ఉద 8 గం॥ వారకాల చేరుట. దేవాలయము, శివగిరిమఠమును దర్శించుట, బహిరంగసభ. సాయం 4 గం. వారికాలనుండి బయలుదేరుట. సాయం 5-30 గం॥ క్విలాన్ చేరుట. అక్కడ బహిరంగసభ. జనవరి 9 ఉదయమున క్విలానులో దేవాలయమును చూచి అక్కడనుండి ఉద 9 గం. బయలుదేరి మధ్యా 11 గం॥ హరిపాద చేరుట. దేవాలయమునుచూచి అక్కడనుండి ఉద 9 గం. బయలుదేరి మధ్యా 11 గం॥ హరిపాద చేరుట. బహిరంగసభ, దేవాలయదర్శనము.

తరువాతి యీ యాత్రికులు తిరువాన్కూరు సంస్థానమున ఆంబాలపుమ, ఆలప్పె, వైకం, ఎత్తుమనూరు, కుమారపల్లారు, కొట్టాయం, చెంగంచేరి, చెంగనూరు, అరణముల మున్నగు స్థలములకు వల్లి దేవాలయములను దర్శించుదురు. మార్గమున మధుర, శ్రీరంగములకు వెళ్లి జనవరి 15వ తేదీ ఉదయమున చెన్నపురికి వచ్చెదరు. ఆపైని తిరుపతి, కాళహస్తికూడా వెళ్లెదరు. ఈ పైస్థలములం దక్కడక్కడ వీరు బహిరంగ సభలు, భజనలు, భగవద్గీత ఉపన్యాసములు, హరికథలు జరిపెదరు.

యాత్రికుల పేర్లు

(1) గౌ॥ వి. రామదాసు పంతులు, (2) శ్రీ మాగంటి బాబునీడు, (3) శ్రీ బయ్యా సూర్యనారాయణమూర్తి, (4) శ్రీ చెరుకువాడ నరసింహం, (5) శ్రీ గోవిందదాసు యం. యల్. ఏ., (6) శ్రీ యస్. నాగప్ప యం. యల్. ఏ., (7) శ్రీ కమతిం మణ్ణుగం యం. యల్. ఏ., (8) శ్రీ వేమూరి శూర్మయ్య యం. యల్. ఏ., (9) శ్రీ పాకేటిగోపులు యం. యల్. ఏ., (10) శ్రీ గోకా తిమ్మయ్య నాయుడు, (11) శ్రీ రాయుడింగంగయ్య, (12) అల్లాపలమదాస్, (13) శ్రీ యస్. జగన్నాథం, (14) శ్రీ బంకుపల్లి మల్లయ్యశాస్త్రి, (15) శ్రీ పి. చంద్రశేఖరరావు, (16) శ్రీ జి. వంకటరామస్వామి, (17) శ్రీ బాలా, రంగస్వామి, (18) శ్రీ యస్. రామస్వామి చౌదరి, (19) శ్రీ ఎర్నేని సుబ్రహ్మణ్యంగారు.

ఆంధ్రదేశమున హరిజనసేవ

అస్పృశ్యతను నిర్మూలించి హరిజనులను ఉద్ధరించుటకు మహాత్మాగాంధీ ప్రయత్నమును ప్రారంభించెను. ఆంధ్రదేశమున గౌ॥ కందుకూరి వీరేశలింగంపంతులు, సర్. ఆర్. వెంకటరత్నం పండిత చిలకమర్తి లక్ష్మీనరసింహంగార్లు నిమ్నజాత్యుద్ధరణమునకై చాలాపాటుపడిరి. తరువాత శ్రీ గూడూరు రామచంద్రరావు, వి. కృష్ణమూర్తి, యస్. హనుమంతరావు, టి ప్రకాశరాయుడు, నరసింహశర్మగార్లు మరిఅనేకులు యీ కార్యమునకై చాలాపాటుపడిరి. ఈ సంఘ సంస్కరణ కార్యము ఆంధ్రదేశమున శ్రీ వీరేశలింగంపంతులుగారి కాలమునుండి సాగుచున్నది. కాని మహాత్ముడు యీకార్యమునకు పూనినప్పటినుండి ఉద్యమము తీవ్రముగాసాగుచున్నది. 1932 సంవత్సరము ఆంధ్రదేశమున హరిజన సేవా సంఘము నెలకొల్పబడెను. ఇందులకు శ్రీ కే. నాగేశ్వరరావుపంతులుగారు మొదట అధ్యక్షులుగా ఎన్నుకోబడిరి. శ్రీ యం. బాపినీడు, కీ॥ శే॥ దేవేంద్రుడు, శ్రీ వి. కూర్మయ్యగార్లు కార్యదర్శులుగా ఎన్నుకోబడిరి. అప్పటినుండి యీ సంఘమువారు హరిజనోద్ధరణ కార్యము అస్పృశ్యత నిర్మూలన కార్యమును తీవ్రముగ సాగించుచున్నారు. రాష్ట్రమునంతటను జిల్లా కమిటీలు, యితర చిన్న కమిటీ యీఉద్యమము పనిచేయుచున్నవి

అయిదేండ్లుగ జరిగినపని

మహాత్ముడు నిరశనవ్రతము గావించి నందు లకు ఫలితముగ ఆంధ్రదేశమున పలుచోట్ల సుమారు 20 దేవాలయములు హరిజనులకు తెరువబడెను. కాని అప్పటి ఉత్సాహము చల్లబడగానే ఆదేవాలయములు హరిజనులకు ప్రవేశము నిరాకరించి తిరిగి పవిత్రము గావింపబడెను గురువయ్యా రుదేవాలయమునందు హరిజనులకు ప్రవేశమొసగవలెనని జానురిస్ గారిని యీసంఘమువారుకోరిరి. హరిజన బాలురకు భగవద్గీత ప్రతులను పంచిపెట్టిరి. మహాత్మాగాంధిగారి హరిజన పర్యటనానంతరము ఆంధ్రదేశమున హరిజనులకుగానురాత్రి, పగటి పాఠశాలలు అనేకములు స్థాపింపబడెను. రెండవ సంవత్సరమున 41 రాత్రి పాఠశాలలు, 11 పగటి పాఠశాలలు స్థాపింపబడెను. కాన యీ పాఠశాలలు పరిగా ఒకుగకపోవుటవలననూ వాటిని నిర్వహించుటకు కావలసినధనము దొరకకపోవుటవలననూ పాఠశాలలను నిర్వహించు కార్యక్రమము మానివేయబడెను. ప్రస్తుతము యీ సంఘము మూడు పాఠశాలలను ఒక పాక్షిక పాఠశాలను మాత్రమే నిర్వహించుచున్నారు. నాలుగు యేండ్లనుండి యీ సంఘము 20 హరిజన వసతిగృహములు నిర్వహించుచున్నారు. వాటిలో 800 మందికి ఉచితముగ భోజనము ఒసగుటగాక, చదువుటకు అవసరములు పుస్తకములు యివ్వబడుచున్నది. హరిజనులలో విద్యావ్యాప్తికిగాను సంఘము చాలా పాటుపడెను. అనేకస్థలములందు హరిజన చేరీలలో వారలకు నీటివసతిని కల్పించుటకుగాను 80 బావులు త్రవ్వబడెను. ఈసంఘము గత 5 యేండ్లలో హరిజనులస్థితిగతులను అభివృద్ధి పరుచు కార్యమునకే 140000 రూ వ్యయపరచియున్నారు.

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘము

జిల్లా తాలూకా కాంగ్రెసుసంఘ ఎన్నికలు

నూతననియమావళి

మచిలీపట్నము, డిసంబరు 29:—

హిందూపురమున జరిగిన ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంఘసమావేశములో అంగీకరించబడిన కాన్‌స్టిట్యూషన్ ననుసరించి నూతనముగా జిల్లా తాలూకా కాంగ్రెసు సంఘములను యేర్పాటు చేయుటకు ఎన్నికలపద్ధతి వివరించిన ప్రకారము జరుపవలసియున్నది.

ఇందుతో ఆయాతాలూకాలనుంచి యెన్నుకొనవలసిన జిల్లా తాలూకా కాంగ్రెసు సభ్యుల సంఖ్యను సంపుచున్నాము. యీ సంఖ్యననుసరించి ఆయాతాలూకాలలో చేరిన కాంగ్రెసు సభ్యులను కోటాగావిభజించి నియోజకవర్గములను యేర్పాటుచేయవలయును. యీప్రకారము విభజించునప్పుడు ఒకతాలూకాకు మరియొకతాలూకాకు కోటాలో భేదమున్నను పాటింపనవసరము లేదు.

ఆయాతాలూకాలలోగల పట్టణములకుకూడా యిదేపద్ధతిని కోటా నిర్ణయముచేసి నియోజకవర్గములను యేర్పాటుచేయవలయును.

జిల్లా కాంగ్రెసుసంఘమునకు నిలుచువారు (అభ్యర్థులు) నామినేషను దరఖాస్తులతో బాటు ప్రవేశరుసుము రూ 1-0-0 లకరూపాయయున్న, తాలూకాకాంగ్రెసు సంఘమునకు నిలుచువారు తమనామినేషనుతో ప్రవేశరుసుము 0-8-0 ఎనిమిది అణాలున్న చెల్లించవలెను. ప్రాదికోషియల సంఘసభ్యులు నివాసమునుబట్టి జిల్లా తాలూకా లేక పట్టణసంఘములకు అధికారరీత్యా సభ్యులగుదురు. జిల్లా సంఘసభ్యులు అధికారరీత్యా తాలూకా లేక పట్టణసంఘములకు అధికారరీత్యా సభ్యులగుదురు.

యెన్నికల కార్యక్రమము నిర్ణయించుచు తేదీలు యీక్రింద తెలియపరిచితిమి.

10-1-38 తాలూకాలవారిగా నియోజకవర్గముల ప్రకటన.

19-1-38 సవరణలకు ఆక్షేపణలకై అవకాశం

28-1-38 నామినేషనులు, జిల్లాతాలూకాలకు

29-1-38 స్క్రూటిని

8-2-38 మ॥ 10-2-38 యెన్నికలు

11-2-38 లగాయతు ఓటు లెక్కపెట్టుట

గొ॥ బ్రహ్మయ్య,
జనరలు కార్యదర్శి.

న్యాయస్థానవార్తలు

తాడికొండ కేసు

ముద్దాయిల జామీను విడుదల

మదరాసు హైకోర్టు

(న్యాయమూర్తి మూకెట్టు దొరగారియెదుట)

మదరాసు, డిశంబరు 29:—

గుంటూరుజిల్లా తాడికొండ గ్రామస్థులు పదాల కోటాయి భార్య అక్కమ్మ, పదరు గ్రామకాపురస్థులు చింతసేని అప్పయ్య వగైరాలు తమ గుడిశెలు తగులపెట్టివారనియు, తన పెనిమిటిని గుడిశలో మంటలో పడవేసినారనియు, తమ పందులు గుడిశలుకూడా తగులపెట్టినారనియు, తనను, తనవాండ్లను కర్రలతో కొట్టినారనియు, మొదలయిన సంగతులతో రిపోర్టు తాడికొండ స్టేషను పోలీసువారికి రిపోర్టు చేసినది. అందుపైన తాడికొండ పోలీసువారు చింతసేని అప్పయ్య యింకా 19 మందిమీద కూనీసేరము, దొమ్మి, బలమైనఘాతము వగైరాలక్రింద మంగళగిరి సబ్ మేజస్ట్రీటు కోర్టుగో చార్జిషీటు దాఖలుచేసినారు.

మేజస్ట్రీటువారు కేసువిచారించి గుంటూరు సెషన్సుకోర్టుకు కమిటు చేసిరి.

గుంటూరు సెషన్సుకోర్టువారు వుభయవాదుల తరపున పాక్షి వాసములను విచారించి కూనీసేరము రుజువుకాలేదని. యిం. పి. కో, 304 (2) యింకాకొన్ని శిక్షలక్రింద, చిట్టిసేని అప్పయ్య వెల్లంకి వెంకటరత్నం, యర్రనాని రామకృష్ణయ్య, యిశికితారామయ్య, చిట్టిసేనివరపు అల్లూరిసుబ్బయ్యగార్లకు 5 సం॥ కఠినశిక్షయు నున్నూ యింకా వేరువేరు శిక్షలక్రింద 1, 2 సంవత్సరములున్నూ, అలపాటి పెదవీరయ్య, పిడికిటి హనుమయ్య, యీ నాగభూషణం, యీ వీరయ్య, యీ వెంకటరామయ్య, మున్నంగి ఘంటయ్య గార్లకు 2 సం॥ కఠినశిక్షయున్నూ విధించినారు. ముద్దాయిలు 10, 13 లగాయితూ 20 వరకు విడుదలచేసిరి.

ఫిర్యాదితరపు వాదన తన పంగులు ముద్దాయిల పొలములు పాడుచేసినవని ముద్దాయిలు కార్యక్రమం వహించి పైపనులు చేసినారనియూ, ముద్దాయిలు తాము నేరము చేయలేదనియూ, గ్రామములో పార్టీలు యున్నందున తనమీద యీ కేసు రాబడినదనియూ మొదలైన సంగతులతో వాదించిరి.

సదరు తీర్పుమీద హైకోర్టుకు అపీలు చేయగా న్యాయమూర్తి మూకెట్టు దొరగారు అపీలు అడ్మిటుచేసి అపీలు ఘనులు అయ్యేవరకు ముద్దాయిలు జమీనుమీద విడుదలచేయుటకు ఆజ్ఞాపించిరి.

ముద్దాయిలతరపున ఎల్. హెచ్. బ్యాసుగారున్నూ, బ్యారిష్టరు యస్. వేపాగారున్నూ గవర్నమెంటు ప్లీడరు ప్రాసిక్యూటరు తరపున, వెంకటరాఘవాచారిగారున్నూ వాదించిరి.

వ్యాయామక్రీడలు

అంతరరాష్ట్రీయ క్రికెటు

పందెములు

మైసూరు మద్రాసు జట్ల పోటీ

బెంగ్లూరు, డిశంబరు 29:—

మైసూరు జట్టుకును మద్రాసు జట్టుకును జరుగుచున్న అంతర రాష్ట్రీయ క్రికెటు పోటీకి మైసూరు జట్టు 1 వ ఇన్నింగులో 180 పరుగులను రెండవ ఇన్నింగులో 101 పరుగులను చేసిరి. మద్రాసు జట్టు 1వ ఇన్నింగులో 106 పరుగులు మాత్రమే గావించిరి. రెండవ ఇన్నింగులో మాత్రం మద్రాసు జట్టు బాగుగ ఆడవ సాయంకాలము ఆటముగియుకాలమునకు 4 గురు అవుటయి 68 పరుగులు మాత్రమే చేసియుండిరి. రాబ్బింగు 17 పరుగులతోను, గోపాలన్ 16 పరుగులతోను అవుటు కాకుండిరి. (అ. ప్రె)

* * *

టెనిసన్ జట్టు బీహారు జట్టును ఓడించుట

జంషెడ్పూరు డిశంబరు 29:—

టెనిసన్ ప్రభువు క్రికెటు జట్టుకును బీహారు జట్టుకును యిక్కడ జరిగిన ఒకరోజు పోటీలో టెనిసన్ జట్టు బీహారు జట్టును ఓడించెను. టెనిసన్ జట్టు 6 గురికి 211 పరుగులు చేసెను. బీహారు జట్టు 1వ ఇన్నింగులో 84 పరుగులు మాత్రమే చేయుటచే ఓడిపోయెను. (అ. ప్రె)

* * *

పంజాబు హాకీ సెమిఫైనలు

లాహోరు, డిశంబరు 29:—

పంజాబు హాకీ పందెముల మొదటి సెమిఫైనలు పోటీ నేడు సాయంకాలము గవర్నమెంటు కాలేజి క్లబ్బుకును ఢిల్లీ హాకీ సంఘపు జట్టుకును జరిగెను. ఉభయపక్షములు గోలు చేయుజాలక పోయినందున పోటీ సమమయ్యెను. (అ. ప్రె)

వాతావరణ సిథ్థి

1937 సం॥ డిసంబరునెల 30-వ తేది గురువారము ఉదయము 8 గంటలకు

పట్టణములు	అత్యధికోష్ణత	అత్యల్పోష్ణత	గత 24 గంటలలో వర్షము	నవంబరు 1-వ తేదీనుండి వర్షసంకలితము	మామూలు కన్న ఎక్కువ, తక్కువ వర్షము
గోపాలపురం	76	54	0	0	—4.7
విశాఖపట్టణము	81	62	0	0	—4.5
గాజులపాడు	79	61	0	0.2	—6.1
మచిలీపట్టణము	81	65	0	1.1	—5.5
గుంటూరు	89	66	0	0 1	—1.3
కళ్లారి	88	65	0	0	—2.8
కడప	86	67	0	4.8	+0.4
నెల్లూరు	85	67	0	18.3	+4.1
కావలి	81	67	0	31.7	,, 9 7
చిత్తూరు	84	63	0	18 1	,, 8 9
తిరుపతి	88	64	0	8 7	—1.0
కోయంబత్తూరు	86	67	0	7.3	+2.4
నాగపట్టణము	82	74	0	27 4	—1.4
తిరుచునాపల్లి	86	67	0	7 7	—0.3
మధుర	86	70	0	7.5	+0 9
పాంబన్	83	75	0	16.8	—2 8
కొలంబోటా	0	0	0	8 2	2.8
తిరువేంద్రపురం	89	72	0	6.7	+2.3
కొచ్చిన్	86	73	0	7.1	—1 1
పాలకొల్లు	86	72	0	0 5	—3 1
కుర్నూలు	78	56	0	3.1	—0 9
మద్రాసు	82	66	0	31.9	0.9
తిరుపతి	81	59	0	2.3	—1 1
కడప	65	47	0	12 4	— 0
కొడైకెనాల్	57	45	0	10 7	—1 8
కాలికట్టు	89	72	0	4.2	—2 2
కొలంబో	88	65	0	18.4	+0 9
కొంకాయి	80	64	0	0	—0 5
కలకత్తా	76	53	0	0.2	—0.6
రాజమండ్రి	74	41	0	0.1	—0 5
పిల్లి	70	4[illegible]	0	0.1	—0.4
కరాచీ	77	55	0	0 7	—0.6
బొంబాయి	68	40	0	0.1	—0.3
పూణా	73	38	0	0.2	—0.8
సిమ్లా	86	61	0	2 6	—0 3
నాగపూరు	85	56	0	0	—1 2
పెషావర్	64	39	0	0	—0 8
లాహోరు	72	66	0.1	8.3	+5.2
ఢిల్లీ	47	38	0	2 0	—0 5
అలహాబాదు	[illegible]	[illegible]	0	0.6	— 0
ఆగ్రా	41	34	0	0.5	—1 7

పూనా, డిశంబరు 30:—

ఉత్తరదేశమున సింధు॥ బెలుచిస్థానము, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రములు, కాశ్మీరము, పంజాబుకొండలలో కొంత వాన పడెను. శీతోష్ణస్థితి సాధారణముకంటె ఎక్కువగా నుండెను. సింధు, బెలుచిస్థానము, రాజపుటానా, పంజాబు, పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రములందు కొంత వాన పడెను. (అ. ప్రె)

సింధులో భూలాభాయ్‌గారి పర్యటనము

కాంగ్రెసులో చేరవలెనని యునైటెడు పార్టీ నాయకునకు ఆహ్వానము

కరాచీ, డిశంబరు 28:—

షికారుపూరు, జకోబాబాదు, రోహిరీ, సుక్కూరులలో పర్యటనము ముగించి నేడు భూలాభాయ్‌దేశాయిగారు డా॥ వైత్రామ్‌మున్నగు కాంగ్రెసు నాయకులతో లర్కానా చెర్లుచున్నారు. సింధు యునైటెడ్ పార్టీ నాయకుడగు ఖాన్ బహద్దూరు అల్లాబక్షుగారు భూలాభాయిగారితో జకోబాబాదు వచ్చి యచ్చట భూలాభాయిగారి గౌరవార్థమై విందుచేసిరి. యునైటెడుపార్టీ నాయకుడు కాంగ్రెసులోచేరి సరిహద్దుజిల్లాలోను యితరత్రనుగల అసంతృప్తికరమగుస్థితిని అంతము చేయవలెనని భూలాభాయిగారు ఉపన్యాసములో కోరిరి. తన్ను చాకాణభకు ఆహ్వానించిన కాంగ్రెసు వారివైఖరి సర్దుచేసికొనుటకు అవకాశమిచ్చినందులకు అల్లాబక్షుగారు కాంగ్రెసు వారి పక్షిన అభినందించిరి భూలాభాయిగారు తనతో మాట్లాడినందులకుగూడ కృతజ్ఞతదెలిపెను. ఫ్రాంటియర్ రెగ్యులేషనును రద్దుచేయించుటకును, సర్దార్ జీర్ణాపద్ధతిని మార్చుటకును తాను ప్రయత్నింతునని ఆయన చెప్పెను. (అ. ప్రె. స్పె.)

గిండి గుఱ్ఱపుపందెములు

29-వ తేది పోటీలఫలితములు

మద్రాసు, డిసంబరు 30 —

నిన్నటిదినము గిండిలో గుర్రపు పందెములు జరిగినవి. పందెముల ఫలితము దీనిక్రింద ప్రకటింపబడినది,

క్రాఫర్డు ప్లేట్ - 6 ఫర్లాంగులు

జేమ్సుమూరు	(మూర్సు) 1
టెన్నిసన్	(ధాన్సను) 2
నసీబ్ అల్ జమాన్	(అర్సి) 3

కాలము: 1 నిమిషము 238/5 సెకండులు.

డివిడెండులు: విన్ రూ84, ప్లేసులురూ16, రూ 32, రూ18.

వింటర్‌ప్లేట్ - 5 ఫర్లాంగులు

ఎస్సిస్టర్	(మూర్సు) 1
ప్రెస్సరు	(జెజాంటు) 2

కాలము: 1నిమిషము 3 సెకండులు.

డివిడెండులు: విన్ రూ46, ప్లేసులురూ16, రూ14.

ఉరుద్వారుప్లేట్ - 7 ఫర్లాంగులు

గ్రీన్ పిలియూరు(	రాబర్టస్) 1
జరాడ	(జచ్చరు) 2
మాజికుమూన్	(హెచ్. మకేజ్) 3

కాలము: 1నిమిషము 54 సెకండులు.

డివిడెండులు: విన్ రూ64, ప్లేసులురూ18, రూ16, రూ14.

వుడుసైడుప్లేట్ - 6 ఫర్లాంగులు

పెట్రామార్టి	(రాబర్టస్) 1
సైచో	(హెచ్. బ్లాక్) 2

కాలము: 1 నిమిషము, 28 సెకండులు.

డివిడెండులు: విన్ రూ 30, ప్లేసులు రూ 18, రూ 26.

శివగంగకప్ - 6 ఫర్లాంగులు

కాటలాన్	(బారి) 1
స్ట్రీట్	(రాబర్టస్) 2
బ్రూబస్	((హాక్ హాం) 3

కాలము: 1 నిమిషము, 29 సెకండులు.

డివిడెండులు: విన్ రూ 86, ప్లేసులు రూ 24, రూ 18, రూ 52.

గ్రంథములు.

డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి గ్రంథములు

చిన్నవాటకములు (గంట గంటన్నరకాలములో పాఠశాలలలోను, కళాశాలలలోను ప్రదర్శింప యోగ్యమైనవి. పిడ్కోలుసభలు, అభినందనసభలు, ఇతర ఉత్సవసమయములలో ప్రదర్శింపవచ్చును.)

	రు.అ.పై
1. అంబ లేక మొండిశిఖండి (స్కూలు ఫైనలు విద్యార్థులు చదువదగినదిగా సిఫారసు చేయబడినది)	0 8-0
2. ఆత్మత్యాగ (ఈ భారతవీరునిశీలము చక్కగా పోషింపబడినది)	0-6-0
3. అచ్చి లేక కాపువలపు (చక్కని సాంఘిక నాటకం)	0-6-0
4. ఆశోకుని ధర్మశాసనములు (పాలీ మూలము, సంస్కృతాంధ్రానువాదములు)	2-0-0
5. సంస్కృతలోకోక్తులు	1-0-0
6. ఉమార్ ఖయ్యామ్: రుబాయత్ (మట్టదులు)	0-8-0
7 ఉపనిషత్తులు (ఈశ, కేన, కఠ, ఐతరేయ) తెలుగుపద్యములు	0-6-0
8. University Exercises in Translation	0-12-0

కలయువారు ఆత్రేయాశ్రమము, గుంటూరు అని వ్రాయవలెను.

కాంగ్రెసువాదులపై నేరారోపణలు

ప్రతివాదము అవసరమా

మైసూరు కాంగ్రెసుసంఘము, వారి నిర్ణయము

బెంగుళూరు, డిసెంబరు 29:—

దౌర్జన్యమును ప్రేరేపించినేరము, దుర్మార్గతకు చెందినేరము తప్పతదితర నేరములను ఆరోపించినప్పుడు కాంగ్రెసువాదులు ప్రతివాదమునకు అవకాశ మొసంగవద్దని మైసూరు కాంగ్రెసు సంఘమువారు నిర్ణయించిరి.

రెండవ కాంగ్రెసు కన్‌వెన్‌షన్ చిటల్‌డ్రుగ్‌లో జనవరి 14, 15 తేదులందు జరుపవలెనని మైసంఘమువారు నిశ్చయించిరి. (అ. ప్రె.)

పర్లాకిమిడికప్ - 10 ఫర్లాంగులు

డార్బిన్	(మాల్సు) 1
టార్పెడో	(అర్సి) 2
నికెల్	(వాట్సను) 3

కాలము: 2 నిమిషములు 24-3/5 సెకండులు.

డివిడెండులు: విన్ రూ 40, ప్లేసులు 16, రూ 18, రూ 24.

డన్‌కాస్టరుప్లేట్

సాంగ్ ఆఫ్ సిక్సుపెన్సు	(జెజాంటి) 1
రెడ్ డాన్	(మూర్సు) 2
చెరిమేరియా	(రాబర్టస్) 3

కాలము: 1 నిమిషము, 28-4/5 సెకండులు.

డివిడెండులు: విన్ రూ 86, ప్లేసులు రూ 16, రూ 20, రూ 36.

10 రూపాయలు డబిలు ఈవెంటు రూ 160
2 ,, ,, ,, 58
2 ,, ట్రెబిల్ ఈవెంటు రూ 448

మరల 1938 సం. జనవరి 1-వ తేది శనివారము నాడు గుర్రపుపందెములు జరుగును. ఆనాడు గవర్నర్సుకప్‌కు పోటీ జరుగును.

హెచ్. ఐ. హెచ్. ది నైజామ్స్ స్టేట్ రైల్వే

1938 జనవరి 12 వ తేదిన భద్రాచలమునందు

ముక్కోటి యేకాదశి ఉత్సవము

తగ్గింపు రిటరన్ టిక్కెట్లు

1938 జనవరి 6 వ తేది నుండి 12 వ తేది వరకు, రెండుదినములు చేరి ఈ రైలుమార్గమునందు పోవు అన్ని రైళ్లలోను ప్రయాణముచేయు మూడవతరగతి ప్రయాణీకులకు రానుపోను ప్రయాణమునకు 1½ చార్జీ చొప్పున ఈ దిగువరీతిగా తగ్గింపు రిటరన్ టిక్కెట్లు ఒసగబడును.

త్రూ బుక్కింగు:—యం. యస్. యం. రైల్వేలో కొన్ని స్టేషనులనుండి బెజవాడమీదుగ భద్రాచలం రోడ్డునకు.

లోకల్ బుక్కింగు:—ఈ రైల్వేమీద 50 మైళ్లుకంటె యెక్కువదూరముగానున్న యేస్టేషన్‌నుండి యైనను భద్రాచలం రోడ్డువరకు.

51 మైళ్లకు 3 వ తరగతి తగ్గింపు చార్జీరు 1-7-0. యెట్టి పరిస్థితులలో నైనను ఈటిక్కెట్లకు ముందరా యివ్వబడదు.

ఈ రిటరన్ టిక్కెట్లు తాలూకు తిరుగు ప్రయాణము 1938 జనవరి 15 వ తేది అర్ధరాత్రిలోపుగ ముగింపబడవలయును.

ఉత్సవమునకు పోదలచిన ప్రయాణీకుల సౌకర్యార్థము బెజవాడ, డోర్నకల్ స్టేషనులనుండి భద్రాచలం వరకు పోవు రైళ్లకు అదనముగా మూడవతరగతి బండ్లు తగిలించబడును.

ప్లిమత్ కారుల —
— మితవ్యయము

23 హార్సుపవరు 6 సిలిండర్ల ఇంజెను కలిగిన ప్లిమత్ వంటి కారు, దానికంటె 25% వరకు యెక్కువ కెపాసిటీ కలిగిన యితర కారులకంటె పెట్రోలు మైలేజి యెక్కువగా నొసగునని ఋజువుపడగలదు. భారతదేశమునందు మనకారులకు యెక్కువపవరు అవసరములేదు—మనకు కారులో సౌఖ్యము, తావు, సామానుకొరకు చోటు, మితవ్యయము, కావలసియున్నవి. యివి అన్నియు ప్లిమత్ కారునందు గలవు.

సదరన్ మోటార్సు
(అడిసన్ అండు కో, లిమిటెడ్.,)
మౌంటురోడ్, మద్రాసు.



ప్లిమత్ డిలూక్స్ టూరింగ్ సెడాన్.



హిందీ ప్రచారకుల సమావేశ ప్రారంభోత్సవమును ఈ నెల 28 తేదిన రంగస్వామిఅయ్యంగారు మెమోరియల్ హాలులో గౌ॥ గోపాలరెడ్డిగారు జరిపిరి. శ్రీమతి అంబుజమ్మాళ్ గారు సభకు అధ్యక్షత వహించిరి. (I. P. P. S.)



రెవరెండు లియోపీటర్ కియర్ కెల్సుగారు "ఐలెండుగ్రౌండ్సు" (మదరాసు) లో ఈనెల 29 వ తేది జరిగిన యూకరిస్టిక్ కాంగ్రెసు మహాసభలో ఉపన్యసించుచున్నారు. (I. P. P. S.)

చెన్నరాష్ట్ర బ్రాహ్మణుల సమావేశము నేటి ఉదయము హిందూ హైస్కూలులో (తిరువల్లిక్కేణి, మద్రాసు) డాక్టరు యస్. సుబ్రహ్మణ్యయ్యరుగారి అధ్యక్షతను జరిగెను. జి. డి. జోషి (పూనా)గారు సభాప్రారంభోత్సవము జరిపిరి.

రెవరెండు లియోపీటరు కియర్ కెల్సుగారికి మదరాసుమునిసిపలు కార్పొరేషన్ వారు నిన్న సన్మానపత్రమును సమర్పించిరి.



అఖిలభారత ఆరోగ్యశాఖమంత్రుల సమావేశము గౌ॥ డాక్టరు టి. యస్. యస్. రాజన్ గారి అధ్యక్షతను నేటి ఉదయము మదరాసు సెక్రటేరియట్ లో జరిగెను.

జంషెడుపురములో ఆంధ్రుల వనసంతర్పణ
శ్రీ చింతలపాటి సూర్యనారాయణరావుగారు పందెములలో గెలిచినవారికి బహుమానములను పంచిపెట్టిరి.

కీ॥ శే॥ మాగంటి గోపాలరావుగారు
నడివాడి అచ్చుపనివారల సంఘాధ్యక్షులు
ఈ నెల 24 తేదీన కాలధర్మ మొందిరి. (స్వ.చి.)



సర్దారు వల్లభాయిపటేలుగారు నిన్నసాయంకాలము మదరాసుచేరిరి. సెంట్రల్ స్టేషన్‌లో అధికార అనధికార ప్రముఖులు వీరికి ఘనమగుస్వాగత మొసంగిరి.

అస్సాం ప్రాంతిక స్వపరిపాలనాశాఖమంత్రి గౌ॥ రెవరెండు జె. జె. యం. నికలస్‌రాయిగారు ఈనెల 28 వ తేది ఉదయము మదరాసు చేరిరి. (సెంట్రల్ స్టేషన్‌లో) వీరికి ఘనమగుస్వాగత మొసంగిరి.



నేషనల్ యుకారిస్టిక్ (క్రైస్తవసంఘము) కాంగ్రెసు అధ్యక్షులగు రెవరెండు లియో పీటర్ కియర్ కెల్సుగారు ఈ నెల 28 తేది సాయంకాలము మదరాసు చేరి మదరాసు ఆర్చిబిషప్ తదితర ప్రముఖులు సెంట్రల్ స్టేషన్‌దగ్గర వీరికి ఘనమగు స్వాగత మొసంగిరి. (P. P. B.)

& Published by K. Nageswara Rao, At Andhra Patrika Press, 6 & 7 Thambu Chetty Street, Madras. Editor:—K. NAGESWARA RAO